జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం, 10 ఏప్రిల్ 2025 | సంపుటి: 18 | సంచిక: 33 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , చైత్రమాసము , ఉత్తరాయణము ,వసంత ఋతువు , సూర్యోదయం : 06:08 AM , సూర్యాస్తమయం : 06:32 PM. దిన ఆనందాది యోగము : గద యోగము , ఫలితము: కార్య నాశనము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## సీనియర్ ఐఎఎస్ రోనాల్డ్ రోస్‌కు ఊరట

**తెలంగాణలో కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు**

హైదరాబాద్,ఏప్రిల్9(ప్రజాజ్యోతి): సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ రోనాల్డ్ రోస్‌కు క్యాట్‌లో ఊరట లభించింది. రోనాల్డ్ రోస్ తెలంగాణలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం రోనాల్డ్ రోస్.. ఏపీ ప్రభుత్వంలో ఆర్థికశాఖ కార్యదర్శిగా కొనసాగుతున్నారు.

మిగతా1 2లో..

## బిసి గురుకుల విద్యార్థులకు సెయిలంగ్ శిక్షణ

**సోసైటీ కార్యదర్శి బడుగు సైదులు వెల్లడి**

హైదరాబాద్,ఏప్రిల్9(ప్రజాజ్యోతి): విద్యార్థుల్లో చదువుతో పాటు వారి ఆసక్తిని గమనించి అనుగుణంగా అనేక అంశాలపై శిక్షణ ఇచ్చేందుకు బీసీ గురుకుల విద్యాసంస్థ అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది. ఇందులో భాగంగా బీసీ గురుకుల విద్యార్థులకు సెయిలింగ్ క్రీడ ద్వారా శాస్త్రీయ

మిగతా 2లో..




- ద్రవ్యపరపతి కమిటీ నిర్ణయాలు వెల్లడి
- తగ్గనున్న గృహ, వాహన రుణాల వడ్డీల భారం
- బంగారం రుణాలపై ఆర్‌బీఐ ఆంక్షలు!
- గృహవినియోగదారులకు శుభవార్త
- మరింత తగ్గనున్న ఈఎంఐ భారం
- ఆర్‌బీఐ నిర్ణయంపై రియల్టర్ల ఆనందం

# కీలక వడ్డీరేట్లను సవరించిన ఆర్‌బీఐ

## రెపోరేటు 0.25 శాతం తగ్గింపు

ముంబై,ఏప్రిల్9(ప్రజాజ్యోతి): విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ మళ్లీ సవరించింది. వరుసగా రెండోసారి రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడించారు. దీంతో రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి దిగొచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనూ కీలక వడ్డీరేట్లను కేంద్ర బ్యాంకు 25 బేసిస్ పాయింట్లు- తగ్గించిన సంగతి తెలిసిందే. ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. రెపో రేటుపై 25 బేసిస్ పాయింట్లు- తగ్గించినట్లు- ఆయన వెల్లడించారు. దీంతో గృహరుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశాలు ఉన్నాయి. రెపోరేటును 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గించినట్లు ఆర్బీఐ గవర్నర్ తెలిపారు. రెపో రేటు- తగ్గించడం వల్ల .. బ్యాంకులపై రుణభారం తగ్గనున్నది. దీని వల్ల బ్యాంకులు కూడా కస్టమర్లకు తక్కువ రేటుకే వడ్డీ ఇచ్చే అవకాశాలు ఉంటాయి. ఫలితంగా రుణాలపై ఈఎంఐలు తగ్గే ఛాన్సు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. రెపో రేటను 6 శాతానికి తగ్గించాలని ద్రవ్య పరపతి విధాన కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు- ఆర్బీఐ గవర్నర్ మల్హోత్రా తెలిపారు.

మిగతా 2లో..

# విభజన సమస్యలపై కేంద్రం దృష్టి

## ఆయా శాఖలకు కేంద్ర హోంశాఖ ఆదేశాలు



న్యూఢిల్లీ,ఏప్రిల్9(ప్రజాజ్యోతి): విభజన సమస్యలకు మెల్లగా పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. ఎపిలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో ఆయా సమస్యలపై కేంద్రం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా అనేక అంశాలపై చర్చలు సాగుతున్నాయి. ఈ క్రమంలో ఏపీ పునర్విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఏపీ, తెలంగాణకు సంబంధించిన పలు అంశాలపై ఆయా శాఖలకు కేంద్రహోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఫిబ్రవరి 3న కేంద్రహోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ 15 శాఖల అధికారులతో సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. కేంద్ర రోడ్లు-ఉపరితల రవాణా, ఉక్కు, బొగ్గు గనులు, వ్యవసాయ, పెట్రోలియం, రైల్వే తదితర శాఖల ఉన్నతాధికారులతో సమీక్షించారు.

మిగతా 2లో..

## భారతదేశంలో జైన మతానిది విడదీయలేని బంధం

**ఉగ్రవాదం లాంటి సవాళ్లకు జైనమత విలువలే సమాధానం**

**మహావీర్ జయంత్యుత్సవంలో ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ,ఏప్రిల్9(ప్రజాజ్యోతి): భారత దేశానికి గుర్తింపు తీసుకురావడంలో.. జైన మతం వెలకట్టలేని పాత్రను పోషించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచానికి సవాళ్లుగా మారిన ఉగ్రవాదం, యుద్ధం, పర్యావరణ పరిరక్షణ లాంటి సమస్యలకు.. జైన మత విలువలు సమాధానం ఇవ్వగలవన్నారు.

మిగతా 2లో..





## పెట్రోల ధరలతో కేంద్రం ఆర్థిక దోపిడీ

- సెస్సు వసూళ్లతో సొంత రాజకీయ ప్రచారాలు
- సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న మోడీ
- పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి
- కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరికి కేటీఆర్ లేఖ
- వృద్ధిరేటులో అట్టడుగున తెలంగాణ
- కాంగ్రెస్ నిర్వాకంపై మండిపడ్డ కేటీఆర్



హైదరాబాద్,ఏప్రిల్9(ప్రజాజ్యోతి): పెట్రోల్ రేట్లను సెస్సుల రూపంలో పెంచుతూ మోదీ ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక దోపిడికి పాల్పడుతూ రాష్ట్రాల హక్కులను కబలిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. వసూలైన సెస్సులతో మౌలిక సదుపాయాలను కల్పించకుండా తమ సొంత రాజకీయ అజెండా ప్రచారాల కోసం వినియోగిస్తున్నారని మండిపడ్డారు. పన్నుల్లో రావాల్సిన న్యాయమైన వాటాను రాష్ట్రాలకు ఇవ్వకుండా దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలకు మోడీ ప్రభుత్వం పాల్పడు తుందని విమర్శించారు. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతికి గణనీయంగా సహకరిస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రాలు నిధుల కొరతతో అల్లాడుతుంటే అక్రమంగా వసూలు చేస్తున్న సెస్సులతో సమకూరుతున్న ఆదాయంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తుందన్నారు. ఆకాశాన్నంటుతున్న పెట్రో ధరలపై కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి బహిరంగ లేఖ రాసిన కేటీఆర్, ఇంధన ధరల్లో ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన దేశాల్లో ఒకటిగా మనదేశం నిలిచిందని విమర్శించారు. భూటాన్, పాకిస్తాన్, ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన శ్రీలంకలో కూడా పెట్రో, డిజిల్, ఎల్‌పీజీ ధరలు భారత్‌లో కంటే

మిగతా 2లో..

# దేశానికి ఆదర్శంగా తెలంగాణ కులగణన

## కులగణన తేలితేనే ఆయావర్గాలకు న్యాయం

- వారి వాటా వారికి దక్కడంలో అవకాశం
- అలాంటి ప్రయత్నాలను అడ్డుకుంటున్న బీజేపీ
- రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్
- అహ్మదాబాద్ కాంగ్రెస్ సదస్సులో రాహుల్
- ఏదో ఒకరోజు మోడీ దేశాన్ని అమ్మేస్తారు
- ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేట్ పరం అవుతున్నాయి
- ఎన్నికల సంస్థలు కూడా మోడీ గుప్పిట చిక్కుకున్నాయి
- బ్యాలెట్ పోరే దేశానికి శ్రీరామరక్ష
- అహ్మదాబాద్ కాంగ్రెస్ సభలో మల్లికార్జున ఖర్గే

అహ్మదాబాద్,ఏప్రిల్9(ప్రజాజ్యోతి): కులగణన ద్వారా తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దేశమంతా కలుగణన జరగాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ అన్నారు. ఆయా వర్గాలకు వారి హక్కులు లభించాలంటే ఎవరు ఎంతమంది ఉన్నారన్న లెక్క తేలాల్సి ఉందన్నారు. ఏం సంస్థలలో దళితులు, ఆదివాసీలు, ఇతర వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదన్నారు. ఆదానీ, అంబానీ కంపెనీల ఉద్యోగుల జాబితా తీస్తే కూడా ఇది తెలుస్తుందన్నారు. ఇకపోతే రాజ్యాంగమే కాంగ్రెస్ ఆత్మ అని, దానిని పరిరక్షించుకునేందుకు మనమంతా కలసి పోరాడాలని అన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ మత స్వేచ్ఛ మీద దాడి చేస్తున్నాయని రాహుల్ గాంధీ అన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన 84వ కాంగ్రెస్ సమావేశంలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. మోడీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రాజ్యాంగం, మన ఐడియాలజీ అని, దానిని మనమే

## మోడీతో దేశానికి తీవ్రనష్టం

- ఆయనను తప్పిస్తేనే దేశానికి మోక్షం
- రాహుల్ ఆదేశాలతో కులగణన చేపట్టాం
- తెలంగాణ విముక్తికి పటేల్ కారణం
- తెలంగాణ ఇచ్చిన సోనియా ధన్యురాలు
- అహ్మదాబాద్ కాంగ్రెస్ సభలో రేవంత్ వ్యాఖ్యలు

అహ్మదాబాద్,ఏప్రిల్9(ప్రజాజ్యోతి): ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విభజించాలని చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. మోడీని తప్పిస్తే తప్ప దేశానికి విముక్తి లేదని అన్నారు. గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ గాడ్సే సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని రేవంత్ విమర్శించారు. దేశ యువత ఏకం కావాల్సిన సమయమొచ్చిందన్నారు. యువతకు గాంధీ బాటలో నడుస్తూ.. మోదీ, గాడ్సేలను ఓడించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అంటే ప్రధాని మోదీకి భయం..మోదీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాడనే లోక్‌సభలో రాహుల్ గాంధీకి మైక్ ఇవ్వలేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వంలో మోదీకి, అమిత్ షాకు ఉద్యోగాలు వచ్చాయి తప్ప.. నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం కూడా రాలేదని

మిగతా 2లో..

## సవాళ్లకు అనుగుణంగా పోలీస్ శాఖ సన్నద్ధం

**సైబర్ ఫ్రాడ్ నేరాలపై ప్రత్యేక దృష్టి**
**పరిశ్రమల్లో మహిళా ఉద్యోగుల రక్షణకోసం షీ టీీ!**
**డీజీపీ జితేందర్ వెల్లడి**

హైదరాబాద్,ఏప్రిల్9(ప్రజాజ్యోతి): వాణిజ్య రంగంలో మారుతున్న సవాళ్లకు తగిన విధంగా స్పందించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ ముందడుగు వేస్తోందని డీజీపీ జితేందర్ తెలిపారు. ముఖ్యంగా సైబర్ ఫ్రాడ్ నేరాలను

మిగతా 12లో..

## మూడ్రోజుల పాటు ఈదురుగాలులతో వర్షాలు

**వాతావరణ విభాగం ప్రకటన**

హైదరాబాద్,ఏప్రిల్9(ప్రజాజ్యోతి): భారత వాతావరణ విభాగం తాజాగా వాతావరణ పరిస్థితులపై కీలక అప్‌డేట్‌ను విడుదల చేసింది. ఏప్రిల్ 9 నుంచి 12వ తేదీ వరకు దక్షిణ దేశంలోని పలు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. గంటకు 40-50 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని, పలు ప్రాంతాల్లో పిడుగుపాటు- సంభవించే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ వర్ష సూచనల ప్రభావం కోస్తాంధ్ర,

మిగతా 2లో..

## కడియం శ్రీహరి రాజకీయ కృతఘ్నుడు

**కేసీఆర్ భిక్షతోనే ఎదిగిన కడియం**

**ఎదురుదాడికి దిగిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య**

జనగామ,ఏప్రిల్9(ప్రజాజ్యోతి): స్టేషన్ ఘన్‌పూర్ రాజకీయం మరింత రసవత్తరంగా మారింది. బుధవారం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య తీవ్ర విమర్శలు గుప్పించారు. రాజకీయ వేదికపై ఈ స్థాయి వ్యక్తిగత వ్యాఖ్యలు కావడం హాట్ టాపిక్‌గా మారింది. తాటికొండ రాజయ్య చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. ఆయన మాట్లాడుతూ, చనిపోయిన పాము కొస తోకకు ప్రాణం ఉన్నట్టు కడియం రాజకీయం ఉండేది అంటూ ఘాటుగా స్పందించారు. కడియం శ్రీహరికి రాజకీయ జన్మ ఇవ్వడంలో ముందుగా కేసీఆర్ పాత్ర ఉందని, రెండోసారి పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతోనే ఆయనకు ఎమ్మెల్యే టికెట్ లభించిందని రాజయ్య పేర్కొన్నారు. అలాగే, స్టేషన్ ఘన్‌పూర్ అభివృద్ధిలో పల్లా రాజేశ్వర్ రెడ్డి పాత్రను ప్రస్తావిస్తూ, వేడినీళ్లకు చన్నీళ్ల లాగా రాజేశ్వర్ రెడ్డి వ్యవహరించారు. అభివృద్ధి విషయాల్లో ఆయన పాత్ర గణనీయమైందని అన్నారు. కేసీఆర్ మాటల్లో ఎప్పుడూ కడియం పేరు రాలేదని, అయినప్పటికీ ఆయన తన స్థాయిని మరిచి ప్రెస్ మీట్‌లో

మిగతా 2లో..

# కన్గల్‌లో బర్డ్ ఫ్లూ

- పౌల్ట్రీ ఫాం వద్ద వైద్య శిబిరం
- చర్యలు చేపట్టిన జిల్లా యంత్రాంగం



తొగుట ఏప్రిల్09 (ప్రజా జ్యోతి ) : తొగుట మండలం కన్గల్ గ్రామంలో గల మైనా లేయర్ కోళ్ల ఫామ్ లోని కోళ్లకు %ఎ5చీ%1 ఏవియన్ ఇన్ఫ్లుంజా వైరస్ (బర్డ్ ఫ్లూ) నిర్ధారణ కావడంతో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ సంభంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి వ్యాధి విస్తరణ జరుగకుండా తీసుకోవలసిన చర్యలపై చర్చించి తగు ఆదేశాలు జారిచేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని కోళ్ల ఫారంలో మొదటిసారి బర్డ్ ఫ్లూ నిర్ధారణ అయిందని బర్డ్ ఫ్లూ ప్రభావం ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా, మనుషులకు సోకకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బర్డ్ ఫ్లూ సోకిన కోళ్ల ఫామ్ లోని కోళ్లు అన్నింటినీ శాస్త్రీయ పద్ధతిలో భూమిలో పూడ్చివేయాలని అన్నారు. కోళ్ల ఫామ్ లో పనిచేసే వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. కిలోమీటర్ లోపు కోళ్లను గాని కోడిగుడ్లు గాని అమ్మకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. బర్డ్ ఫ్లూ సోకిన కోళ్ల ఫామ్ పరిసర ప్రాంతాలలో వాహనాలు రాకపోకలు జరగకుండా పోలీస్ శాఖ చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ నెంబర్ 8500404016 ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవాలన్నారు. 74 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు ఉడకబెట్టిన కోళ్ల మాంసాన్ని కానీ గుడ్లను కానీ

మిగతా 2లో..

# సంపాదకీయం

## వడ్డీలు, పన్నుల్లో హేతుబద్ధత ఉండాలి !

ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధానం కారణంగా కొంత వెసులబాటు కలుగుతోంది. అయితే ఇది మరింతగా ప్రజలరు ఆదుకునేలా ఉండాలి. వడ్డీరేట్లు ప్రజలకు, వ్యాపారులకు, ఉద్యోగులకు అనువుగా ఉండాలి. వారు భరించేవిగా ఉండాలి. పన్నులు కూడా హేతుబద్ధంగా ఉండాలి. విపరీతంగా పన్నులు, వడ్డీలు వసూలు చేస్తే ప్రజలు భరించలేరని గుర్తించాలి. స్వయం ఉపాధి పొందే వారికి,చవువుకునే వారికి ఉపయుక్తంగా ఉండాలి. డబ్బు వినిమయం, వస్తు కొనుగోళ్లకు అవినాభావ సంబంధం ఉంది. డబ్బు మార్కెట్లో చలామణి అవుతూనే వస్తూత్పత్తి అన్నది ప్రజలకు చేరాలి. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగేలా పరపతి విధానం ఉండాలి. అది ఇల్లు కావు, ఇతర పదార్థాలు కావచ్చు. అలాగే పెట్రో ధరలు, గ్యాస్ ధరలు కూడా ప్రజల కొనుగోలు శక్తికి మించి ఉండరాదు. ఇవి వస్తువుల ధరలు కూడా నియంత్రిస్తుంటాయి. వీటి ధరల ఆధారంగానే మార్కెట్లో వస్తువుల ధరలు పెరుగుతాయి. ఇవి బ్యాలెన్స్ చేయడం అన్నది ప్రభుత్వం నడిపిస్తున్న వారికి అవసరం. అదేపనిగా ఉచిత పథకాల కారణంగా సమాజంలో పనిచేసే వారు తగ్గిపోతున్నారు. తినికూర్చునే వారు పెరుగు తున్నారు. దీంతో వస్తూత్పత్తి కూడా తగ్గుతుంది. ఇది కూడా గమనించాల్సి ఉంది. ఇకపోతే ధర పెరిగినంత మాత్రాన పెట్రోలు, డీజెల్, గ్యాస్ వినియోగాన్ని తగ్గించ లేము. కనుక వాటికోసం మనం వెచ్చించే మొత్తం పెరిగింది. ఐతే కార్మికుల, ఉద్యోగుల వేతనాలు మొత్తం మాత్రం పెరగడంలేదు. దీంతో మనం ఇతర వస్తువుల వినియోగాన్ని తగ్గించివేస్తున్నాం. ఇతర సరుకుల వినియోగం ఎప్పుడైతే తగ్గిందో, ఆ మేరకు ఆయా రంగాలలో మాంద్యం ఏర్పడుతుంది. దీనిని నివారించడానికి ప్రభుత్వం పూనుకోవాలి. కాని అలా జరగడం లేదు. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగి నప్పుడల్లా వాటిమీద వసూలు చేసే పన్నుల మొత్తం కూడా పెరుగుతోంది. ప్రస్తుత సంక్షోభాన్ని నివారించాలంటే ప్రజల కొనుగోలుశక్తిని పెంచే మార్గాలు అన్వేషించాలి. ఉపాధికల్పన మార్గాలను అన్వేషించాలి. కనీసం పెట్రో ఉత్పత్తుల మీద పన్నులను పెంచడం తగ్గిస్తే ప్రజల కొనుగోలుశక్తి పెరుగుతుంది. అప్పుడే ఆర్థికంగా నిలదొక్కుకోగలరు. అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పెట్రో ధరల పెరుగుదల వలన అదనపు ఆదాయం సమకూరుతోంది. ఆవిధంగా వచ్చిన అదనపు ఆదాయాన్ని ఉపాధి కల్పన వంటి రంగాలకు ఖర్చు చేయడం బదులు, కార్పొరేట్లకు మరిన్ని రాయితీల్విడానికో, వారి బకాయిలను మాఫీ చేయడానికో వినియోగిస్తోంది. అలాగే మరిన్ని ఉచిత పథకాలకు వెచ్చిస్తున్నారు. వాస్తవానికి మన దేశంలో పెట్రోలు ధరలో 45.5 శాతం, డీజిల్ ధరలో 39.8 శాతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులకే పోతుంది. పన్ను రూపంలో వసూలు చేసేదానిలో కేంద్రం రాష్ట్రాలతో భాగం పంచుకోవాలి. అందుచేత మోడీ ప్రభుత్వం నేరుగా పన్ను రూపంలో కాకుండా స్పెషల్ డ్యూటీ, రోడ్ సెస్, ఇన్‌ఫ్రాస్టక్చర్ సెస్ వంటి పేర్లతో వసూలు చేస్తోంది. తరచూ ఆర్థిక మాంద్యం ఏర్పడడం వల్ల సరుకుల వినిమయం తగ్గిపోతుంది. అదే విధంగా ద్రవ్యోల్బణం పెరుగుతూ వుంటుంది. మన రూపాయి విలువ పడిపోయినా, సరుకుల ధరలు పెరిగినా అది ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం 8 శాతం దాటింది. వీటికి తోడు మన దేశ వార్షిక జిడిపి వృద్ధి రేటు ముందు అంచనా వేసినట్టుగా ఉండడం లేదని తాజా అంచనాలు వెల్లడిస్తున్నాయి. ట్రంప్ విధానాలు, పాలస్తీనా,ఉక్రెయిన్ యుద్ధం ఆర్థిక వ్యవస్థమీద ప్రభావం చూపనున్నాయని అంటున్నారు. వృద్ధిరేటు తక్కువగా ఉండడం, ద్రవ్యోల్బణం అధికంగా ఉండడం, నిరుద్యోగం తీవ్రంగా ఉండడం నేటి ఆర్థి దుస్థితికి తాజా ఉదాహరణాలు. ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగాయి. ఐతే మార్కెట్లమీద గుత్తాధిపత్యం కలిగివున్న బడా కార్పొరేట్లు ఆ పెరిగిన ధరలను వినియోగదారుల మీదకు నెట్టివేస్తున్నారు. ఇకపోతే పెట్రో ఉత్పత్తుల ధరలు పెరగడం వలన దాని ప్రభావం రవాణా రంగం మీద పడుతుంది. దాని కారణంగా ఇతర సరుకుల ధరలు కూడా పెరుగుతాయి. ఇవన్నీ కలిసి ద్రవ్యోల్బణం పెరుగుతుంది. దీని పర్యవసానంగా శ్రామిక ప్రజల కొనుగోలుశక్తి తగ్గిపోతుంది. దానివలన సరుకుల వినియోగం తగ్గిపోతుంది. మార్కెట్ లోని సరుకులు చెల్లుబాటు కావు. అందువలన ఆర్థిక మాంద్యం ఏర్పడుతుంది. ఇకపోతే మనదగ్గర పంటలు బాగానే పండుతున్నాయి. మిర్చి, పప్పు ధాన్యాలు విపరీతంగా పండుతున్నాయి. వరి లెక్కకు మించి పండిస్తున్నారు. అయితే ఈ ధరలు ప్రజలకు చేరడం లేదు. తాజాగా ఆక్వా రైతులు ట్రంప్ దెబ్బకు విలవిల్లాడుతున్నారు. చికెన్, మటన్ ధరలు విపరీతంగా పెరుగుతున్నా ఆక్వా సామాన్యులకు అందుబాటు లోకి లేదు. దానిని ప్రజల చెంతకు తీసుకుని వెళ్లాల్సి ఉంది. ప్రజలకు మనదేశంలో లభిస్తున్న ఆహార ఉత్పత్తులు సరసమైన ధరలకు చేరాలి. ప్రధానంగా రొయ్యలను ఇంటింటికీ చేరుకునేలా చేయాలి. 140 కోట్ల జనాభా ఉన్న మనదేశంలో మాంసాహారులు కూడా ఎక్కువే. అమెరికా సుంకాలకు భయపడి కూర్చోకుండా ఆక్వాను ప్రజలకు అందించేలా ప్రణాళికలు చేయాలి. ఇకపోతే ట్రంపం సుంకాలను విమర్శిస్తున్న మనం ..మనవద్ద మోడీ సుంకాలను పట్టించుకోవడం లేదు. దేశం ఆర్థికంగా నిలదొక్కుకుని ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలంటే జిఎస్టీ వడ్డింపులు భారీగా తగ్గాలి. ఉచిత పథకాలను నిర్దాక్షిణ్యంగా పక్కన పెట్టాలి. తాయిలాలను పక్కన పెట్టాలి. కిలో రూపాయికే బియ్యం పథకానికి పాతరేయాలి. వడ్డీరేట్లు మరింతగా తగ్గాలి. విద్యార్థులు తీసుకునే విద్యారుణాలపై వడ్డీ నామమాత్రంగా ఉండేలా చూడాలి. ఇలా ఆలోచన చేసినప్పుడే, ప్రజల్లో కొనుగోలు శక్తి పెరుగుతుంది. సంపాదించింది తిండికి కూడా సరిపోకపోతే దాని ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై పడుతుందని పాలకులు, వారికి సలహాలు ఇస్తున్న మేధావులు గుర్తించాలి.

## కన్గల్‌లో బర్డ్ ఫ్లూ

మొదటిపేజీ తరువాయి..

ఉడికిస్తే వైరస్ బతకదని అన్నారు. మనదేశంలో 120 డిగ్రీల సెంటిగ్రేడ్ కు పైన ఉడికించిన ఆహారాన్ని తీసుకోవడం సహజంగా జరుగుతుంది కాబట్టి ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా 70 డిగ్రీ సెంటిగ్రేడ్ కు పైగా ఉడికించి తినవచ్చని ఉడికించిన కోళ్ల మాంసం గాని కోడిగుడ్లను గాని తిని వాడడం వలన ఎలాంటి అపాయం జరగదని అన్నారు. ఈ సమావేశంలో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ అశోక్ కుమార్, జిల్లా వైద్యరోగ్యశాఖాధికారి డాక్టర్ పల్వాన్ కుమార్, సిఐ మల్లేష్ గౌడ్, డిపిఆర్‌ఓ రవికుమార్, డివిజనల్ పంచాయతీ అధికారి మల్లికార్జున్, రెవెన్యూ, ట్రాన్స్పోర్ట్, అటవీ, పశుసంవర్ధక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విభజన సమస్యలపై కేంద్రం దృష్టి

మొదటిపేజీ తరువాయి..

ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల ప్రతిపాదనలతో పాటు- విభజన చట్టం ప్రకారం ఉన్న పెండింగ్ అంశాలపై చర్చించారు. ఆ సమావేశానికి సంబంధించిన మినిట్స్‌ను ఇటీవల ఏపీ, తెలంగాణ సీఎస్‌లకు కేంద్రహోంశాఖ పంపించింది. ఈ సమీక్ష సమావేశంలో అమరావతి-హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకి కేంద్రం పచ్చజెండా ఊపింది. డీపీఆర్ రూపకల్పనకు చర్యలు ప్రారంభించాలని కేంద్ర రోడ్లు, ఉపరితల రవాణాశాఖను హోంశాఖ ఆదేశించింది. తెలంగాణలో రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తర భాగానికి అనుమతుల పక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఏపీలో మరో రిఫైనరీ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరిన నేపథ్యంలో ఆ మేరకు పెట్రోలియం శాఖకు హోంశాఖ సూచనలు చేసింది. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ పనులు ముమ్మరంగా కొనసాగించాలని.. రెండేళ్లలో అక్కడి నుంచి కార్యకలాపాలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని రైల్వేశాఖను ఆదేశించింది.



విశాఖ, అమరావతి, కర్నూలు, హైదరాబాద్ కారిడార్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయని.. దానిపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని సూచించింది. గతంలో ఏపీలోని వెనుకబడిన ప్రాంతాలకు ఇవ్వాల్సిన నిధులు పెండింగ్‌లో ఉన్నందున విడుదలకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది. తెలంగాణకు ఆ నిధుల విషయంపై నీతిఆయోగ్‌తో చర్చించాలని అధికారులకు హోంశాఖ సూచించింది.

## మోడీతో దేశానికి తీవ్రనష్టం

మొదటిపేజీ తరువాయి..

రేవంత్ రెడ్డి విమర్శించారు. నెహ్రూ నేతృత్వంలో పటేల్ నిజాం నుంచి తెలంగాణకు విముక్తి కలిగించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియాగాంధీ.. దేశాన్ని విభజించడమే మోదీ లక్ష్యం అందుకే తెలంగాణలో బీజేపీని, మోదీని అడుగు పెట్టనివ్వం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ గాంధీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తుంది.దేశ యువత ఏకమై మోదీకి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన -టైం వచ్చిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. దేశంలో కుల గణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే అని గర్వంగా తెలిపారు. రాష్ట్రంలోని కుల గణనను తాము విజయవంతంగా పూర్తి చేశామని, అదే తరహాలో దేశవ్యాప్తంగా కూడా జనాభా గణనతో పాటు కుల గణన జరగాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం 21 వేల కోట్ల వ్యవసాయ రుణాలను మాఫీ చేశామని వెల్లడించారు. రైతులపై భారం తగ్గించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ నిర్ణయం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీపాలనలో దేశానికి అభివృద్ధి కన్నా మోసం ఎక్కువగా జరిగిందని ఆరోపించారు. రాహుల్ గాంధీతో కలిసి గాంధీ పరివారమంతా పనిచేయాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం, సమానత్వం, నైతికత కోసం పోరాడే నాయకుడిగా రాహుల్ గాంధీని ఆదరించాలని కోరారు. కాగా మోడీ పరివారాన్ని గాడ్సే పరివారంగా అభివర్ణించి తీవ్ర విమర్శలు చేశారు. బ్రిటిష్ వాళ్లు ఎలా దేశ సంపదను లూటీ చేశారో, అదే బాటలో బీజేపీ నాయకులు కూడా నడుస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజల ఆస్తులు ప్రైవేటు కార్పొరేట్‌లకు అప్పగిస్తున్నారని విమర్శించారు. వచ్చే రోజుల్లో దేశం మీద విపరీతంగా పెరుగుతున్న బీజేపీ చెరను తొలగించాలన్న బాధ్యత ప్రతి కార్యకర్త తీసుకోవాలని రేవంత్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీజేపీ అడుగుపెట్టనివ్వకపోవడం తమ గెలుపు సూచిక అని పేర్కొన్నారు.

## కీలక వడ్డీరేట్లను సవరించిన ఆర్‌బీఐ

మొదటిపేజీ తరువాయి..

తగ్గింపు నిర్ణయానికి మానిటరీ పాలసీ కమిటీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు ఆర్‌బీఐ గవర్నర్ వెల్లడించారు. ఈ సందర్భంగా స్థిర విధానం నుంచి సర్దుబాటు వైఖరికి మరాలని కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. వడ్డీరేటు తగ్గింపుతో గృహ, వాహన, ఇతర రుణాల వడ్డీరేట్లు తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక అనిశ్చితులు పెట్టుబడులు, వినిమయంపై ప్రతికూల ప్రభావం చూపించ నున్నాయి. ఫలితంగా వృద్ధి రేటు నెమ్మదించొచ్చని కూడా గవర్నర్ అభిప్రాయపడ్డారు. అధిక సుంకాలతో ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడనుంది. తయారీ రంగం పునరుద్ధరిస్తున్న సంకేతాలు కన్పిస్తున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు-6.5శాతంగా నమోదయ్యే అవకాశాలున్నాయి. తొలి త్రైమాసికంలో 6.5శాతం, రెండో త్రైమాసికంలో 6.7శాతం జీడీపీ నమోదవ్వొచ్చని అంచనా. మూడు, నాలుగు త్రైమాసికాల్లో వృద్ధిరేటు వరుసగా 6.6శాతం, 6.3శాతం ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. ఆహార పదార్థాల ధరలు తగ్గుముఖం పడుతుండటంతో 2025-26 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 4శాతానికి దిగి రావొచ్చని అంచనా. త్రైమాసికాల వారీగా 3.6శాతం, 3.9శాతం, 3.8శాతం, 4.4శాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి. ఏప్రిల్ 4వ తేదీ నాటికి విదేశీ నిల్వలు 676 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వీటితో రాబోయే 11 నెలల వరకు దిగుమతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఇకపోతే బంగారం తాకట్టు పెట్టి తీసుకునే రుణాలకు సంబంధించి నిబంధనలు కఠినతరం కానున్నాయి. దీనికి సంబంధించి మార్గదర్శకాలు జారీ చేస్తామని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. దీంతో ముత్తూట్ ఫైనాన్స్, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ వంటి రుణ జారీ సంస్థల షేర్లు భారీగా క్షీణించాయి. బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవడం ఇటీవల విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో వీటిని అడ్డుకొనేందుకు ఆర్‌బీఐ చర్యలకు సిద్ధమవుతోందని కొన్నిరోజుల క్రితమే వార్తలు వచ్చాయి. దీనిపై ఆర్‌బీఐ తాజాగా స్పందించింది. వివిధ రకాల నియంత్రణ సంస్థలు అనుసరిస్తున్న మార్గదర్శకాలను సమన్వయం చేయడంతో పాటు, సాధ్యమైనంత వరకు రిస్క్ తగ్గించేందుకు త్వరలో సమగ్ర నిబంధనలతో మార్గదర్శకాలు జారీ చేస్తామని పేర్కొంది. ఎంపీసీ సమావేశ వివరాల వెల్లడి సందర్భంగా ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఈ వ్యాఖ్యలు చేశారు. ఆర్‌బీఐ ప్రకటనతో ముత్తూట్ ఫైనాన్స్ షేర్లు ఇంట్రాడేలో 10 శాతం మేర పతనం అయ్యాయి. బీఎస్ఈలో ఆ కంపెనీ షేర్లు రూ.2063కు చేరాయి. ఐఐఎఫ్ఎల్ షేర్లు సైతం 8 శాతం మేర క్షీణించాయి. మణప్పురం షేర్లు 3 శాతం, చోళమండలం షేర్లు 4.7 శాతం మేర పడ్డాయి. ముత్తూట్ ఫైనాన్స్ జారీ చేసే రుణాల్లో 98 శాతం వరకు బంగారం తాకట్టుగా పెట్టుకుని ఇచ్చేవే అధికం కావడంతో ఆ కంపెనీ షేర్లు ఎక్కువగా ప్రభావితం అయ్యాయి. మణప్పురం 50 శాతం, ఐఐఎఫ్ఎల్ 21 శాతం చొప్పున మొత్తం రుణాల్లో వాటాను కలిగిఉన్నాయి. రుణాల జారీ విషయంలో ఆర్థిక సంస్థలేవీ ఒకేతరహా విధానాలు పాటించడం లేదని ఆర్‌బీఐ గుర్తించింది. బంగారం తాకట్టు రుణాల జారీ నుంచి ఆ నగదు వినియోగం, వేలం వరకు ఇలా ప్రతి దానికీ విధివిధానాలను ఖరారు చేసే అవకాశం ఉంది. రెపోరేటు తగ్గడంతో గృహరుణ వినియోగదారులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోమారు శుభవార్త చెప్పింది. దీంతో వడ్డీలు తగ్గుతాయని అంచనా వేస్తున్నారు.

## పెట్రోల ధరలతో కేంద్రం ఆర్థిక దోపిడీ

మొదటిపేజీ తరువాయి..

చౌకగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఎల్పీజీ సిలిండర్ ధర రూ. 1,100 దాటడం పేద, మధ్యతరగతి ఆడపడుచులకు భరించలేని భారంగా మారిందన్నారు కేటీ-ఆర్. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన ఒక క్రూరమైన జోక్‌గా మారిందన్నారు. ఒకప్పుడు ఉజ్వల యోజన కింద సిలిండర్లు తీసుకున్న మహిళలు, పెరిగిన గ్యాస్ ధరలతో మళ్లీ కట్టెలపైనే వంట చేస్తున్నారని చెప్పారు. గతంలో అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు 100 డాలర్లు దాటినప్పుడు కూడా ఇప్పటితో పోలిస్తే దేశంలో ఇంధన ధరలు తక్కువగా ఉన్నాయని, ఇప్పుడు క్రూడ్ ధరలు తగ్గినప్పటికీ ప్రజలపై భారం పెంచడం దేనికి సంకేతమని కేటీఆర్ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులతో పాటు బిజెపి నేతలు అంతా గతంలో పెట్రో ధరలు తగ్గించమని ఆందోళన కార్యక్రమాలు చేసిన విషయాన్ని కేటీఆర్ తన లేఖలో ప్రస్తావించారు. కేంద్రం పెంచుతున్న పెట్రోల్ గ్యాస్ ధరల వలన పేద ప్రజల జేబులు ఖాళీ అవుతుండగా ఆయిల్ కంపెనీలకు వేలకోట్ల రూపాయలు చేరుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ధరలు స్థిరంగా ఉంచి, ఓట్లు-పండగ అయిపోగానే పెంచడం ప్రజల్ని వంచించడమే అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మినిమం గవర్నమెంట్, మాక్సిమం గవర్నన్స్ అన్న కేంద్ర ప్రభుత్వ నినాదం 'మాక్సిమం టాక్సేషన్, మినిమం రిలీఫ్'గా మారిందని విమర్శించారు. మోడీ చెప్పిన 'అచ్ఛే దిన్' అంటే ఈఎంఐలు కట్టలేక, ఇంధన బిల్లుల భారం భరించలేక మిడిల్ క్లాస్ సతమతమవడం, సిలిండర్ తెచ్చుకోవాలా? సరుకులు కొనుక్కోవాలా? అన్న మీమాంసలో పేదలు ఉండిపోవడం, రాష్ట్రాలు తమ స్వయంప్రతిపత్తిని కోల్పోవడమేనా అని కేటీఆర్ ప్రశ్నించారు. దేశంలోని కోట్లాది ప్రజల తరపున రాసిన ఈ లేఖలో, ప్రజల తరపున కొన్ని డిమాండ్లను కేంద్రమంత్రి ముందు కేటీఆర్ ఉంచారు. ఇంధన ధరల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని, కేంద్ర ఎక్సైజ్ సుంకాలను గణనీయంగా తగ్గించి, రాష్ట్రాలకు ఇవ్వని సెస్‌లను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ క్రూడ్ ధరలకు అనుగుణంగా పారదర్శక ధరల విధానం అమలు చేయాలన్నారు. ఇంధన పన్నులు, సెస్ వినియోగం, ఆదాయ వాటా వివరాలతో కూడిన శ్వేతపత్రం విడుదల చేయాలని, ఆర్థిక కేంద్రీకరణ విధానాలను విడనాడి, నిజమైన సహకార ఫెడరలిజాన్ని పునరుద్ధరించాలని సూచించారు. దేశ ప్రజలు పెట్టు-కున్న నమ్మకాన్ని నిలబెట్టు-కోవాల్సిన సమయం కేంద్రప్రభుత్వానికి వచ్చిందన్నారు కేటీ-ఆర్.

ఆకట్టుకునే నినాదాల వెనుక దాక్కోవడం మాని, అసలైన పని చేయాలని కేటీ-ఆర్ ఉచించారు. జీఎస్డీపీ, తలసరి వృద్ధి రేటులో తెలంగాణ అట్టడుగున నిలవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ వేసిన ఆర్థిక పునాదులను కాంగ్రెస్ సర్కార్ ధ్వంసం చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. జీఎస్టీ వృద్ధిరేటు గుండు సున్నాగా నమోదు కావడంతో ఆయన ధ్వజమెత్తారు. సన్నాసి ఢిల్లీ పార్టీలను నమ్మితే.. తెలంగాణ బతుకు సున్నా అని మరోసారి రుజువుచేసిన సందర్భమిది అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలివి లేని దద్దమ్మను గద్దెనెక్కిస్తారు.. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని ఆగం చేస్తారు.. కోట్లాది మంది జీవితాలతో చెలగాటమాడతారు అని కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. ఆర్థిక వృద్ధిలో అగ్రభాగాన ఉన్న రాష్ట్రాన్ని పాతాళానికి పడేసిన ఈ పాపం క్షమించరానిది. టూరిస్టు పార్టీలను నమ్మితే జరిగే విధ్వంసమిది.. విజన్ లేనోళ్ల చేతిలో రాష్ట్రాన్ని పెడితే జరిగే వినాశనమిది. నాటి పదేళ్ల దార్శనిక పాలనకు.. నేటి దగుల్బాజీ విధానాలకు మధ్య తేడాను నాలుగు కోట్ల సమాజం నిశితంగా గమనిస్తోంది. ఇక జీవితంలో ఈ ఢిల్లీ పార్టీలను తెలంగాణ నమ్మదు.. మళ్లీ ఎప్పటికీ మోసపోదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## దేశానికి ఆదర్శంగా తెలంగాణ కులగణన

మొదటిపేజీ తరువాయి..

కాపాడుకోవాలన్నారు. కాంగ్రెస్ ఐడియాలజీ రాజ్యాంగమని.. అందుకే బీజేపీ ధ్వంసం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలు మన రాజ్యాంగాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఇది తన బాధ్యత అన్నారు. బీజేపీ తమ వ్యవస్థ మీద దాడి చేస్తుందని రాహుల్ గాంధీ అన్నారు. తెలంగాణాలో కులగణ అంశంపై స్పందించారు. కులగణనపై మంచి స్పందన వచ్చిందన్నారు. మైనార్టీలు, ఆదివాసులు, గిరిజనుల కోసం కాంగ్రెస్ పని చేస్తుందన్నారు. జాతీయ జన గణన చేసే వరకు పోరాటం చేస్తామన్నారు. తెలంగాణలో కుల గణనపై రేవంత్ రెడ్డి నాకు వివరించారు. తెలంగాణలో ఓసీలు, బీసీలు మైనార్టీలు ఎంత అనేది తేలింది. తెలంగాణ లో విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నాం. దేశానికే ఆదర్శంగా నిలిచాం. రాష్ట్రంలో ఓబీసీలు, దళితులు, ఆదివాసులకు సరైన ప్రాతినిధ్యం లేదని స్పష్టమైంది. బీసీల రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బిల్లు కేంద్రానికి పంపారు. రేవంత్‌రెడ్డి పంపిన బిల్లుపై కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. తెలంగాణలో కులగణనను విజయవంతంగా నిర్వహించారు. కులగణన ఆధారంగా రిజర్వేషన్లు పంచేందుకు ప్రయత్నం చేస్తున్నాం. కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంతో తెలుస్తుంది. కులగణన విషయంలో తెలంగాణ దేశానికి మార్గం చూపింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి అంశాన్ని తొలగిస్తాం. తెలంగాణలో 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలే ఉన్నారు. తెలంగాణ సంపదలో మాత్రం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తగిన భాగస్వామ్యం లేదు. వారి జనాభాకు అనుగుణంగా సంపదలోనూ తగిన వాటా అవసరం' అని రాహుల్ గాంధీ అన్నారు. దేశ జనాభాలోని 90 శాతం మంది జనాభాకు సరైన ప్రాతినిధ్యం లేదు. 90 శాతం మంది జనాభా అవకాశాలను లాగేసుకున్నారు. మీరందరూ లేకుండానే భారత్ జోడో యాత్ర రాహుల్ గాంధీ చేయగలడా? అని ప్రశ్నించారు. మహాత్మ గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్, అంబేద్కర్, గురునానక్, కబీర్ ఆలోచనల రూపం భారత రాజ్యాంగం అని రాహుల్ గాంధీ అన్నారు. భారత రాజ్యాంగం 75 ఏళ్ల నాటి పుస్తకంగా భావించరాదని.. వేలాది సంవత్సరాలుగా భారత దేశ ప్రజల ఆలోచన విధానమే భారత రాజ్యాంగం అని స్పష్టం చేశారు. రాజస్థాన్ లో సీఎల్పీ నేత దళితుడని.. గుడిలోకి వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారన్నారు. ఆయన గుడికి వెళ్లిన పాపానికి గుడిని శుభ్రం చేశారని అన్నారు. ఇది బిజెపి ఆలోచనా విధానామని, కానీ తమ కార్యకర్తలు దళితులు, ఆదివాసులు అందరికీ గౌరవం ఇస్తారని చెప్పారు. దేశ సమస్యలు తీర్చాలంటే.. దేశాన్ని ఎక్స్‌రే తీయాలని కాంగ్రెస్ అగ్రనేత అన్నారు. దళితులు, ఆదివాసీల సమస్యలపై దృష్టిపెట్టాలన్నారు. దళితులు, ఆదివాసీలకు న్యాయం జరుగుతోందా అనే ప్రశ్న తలెత్తుతోందన్నారు. వారి సమస్యలను పరిష్కరించేం దుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదని రాహుల్ విమర్శించారు. చనిపోయాక నా గురించి ప్రజలు ఏం ఆలోచిస్తారనేది అనవసరం. నేను అనుకున్న పనులు పూర్తి చేశాక ప్రజలు మరిచిపోయినా నాకు అభ్యంతరం లేదు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోదీ ఒక్కొక్కటిగా విక్రయిస్తున్నారు. ఇద్దరు వ్యాపారవేత్తలకే వాటిని అప్పగిస్తున్నారు. ఎయిర్‌పోర్టులు, గనులు, సిమెంట్, స్టీల్ సహా కీలక పరిశ్రమలన్నీ ఓ పారిశ్రామికవేత్తకే కట్టబెడుతున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో భాజపా అక్రమాల ద్వారా గెలిచింది. అక్కడ ఓటరు జాబితా కోరితే ఇంతవరకు ఇవ్వలేదన్నారు. ఆర్ఎస్ఎస్, భాజపా రోజూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూనే ఉన్నాయి. దేశంలో కులగణన చేపట్టాలని ప్రధాని మోదీని కోరాం. దీనికి ప్రధాని సహా ఆర్ఎస్ఎస్ తిరస్కరించింది. లౌకిక భావనకు ఆర్ఎస్ఎస్ వ్యతిరేకం అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఇకపోతే మోడీకి అత్యంత సన్నిహితుడైన ట్రంప్ టారిఫ్‌లతో ఆర్థిక ఉత్పాతం దూసుకు వస్తోందని హెచ్చరించారు. బంగ్లా తాత్కాలిక సారథితో సమావేశంలోనూ మోడీ నోరు మెదపలేదని అన్నారు. ఎప్పుడూ తనగురించి గొప్ప చెప్పుకునే మోడీ తన దారేందో చెప్పరని, కానీ ఇందిరా ఓ సమయంలో తనది భారత్ దారని గర్వంగా చెప్పారని గుర్తు చేశారు. ఈ వేదికపై సోనియా, అంబికా సోనీ, ఖర్గే, కెసి వేణుగోపాలు, సిఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు. ప్రధాని మోడీ ఏదో ఒకరోజు దేశాన్ని అమ్మేస్తారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. ఈ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. 'దేశ ఆర్థిక వ్యవస్థలో గుత్తాధితప్యం నెలకొల్పబడుతోంది. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్నారు. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ దెబ్బతింది. వారు బలహీన వర్గాల వారికి ఉద్యోగాలు ఇవ్వడం లేదు. వారు ప్రభుత్వరంగాన్ని ఒక్కొక్కటిగా అమ్మేస్తూ.. తమ స్నేహితులకు సహాయం చేస్తున్నారు. ఇదే కొనసాగితే.. మోడీ ఏదో ఒకరోజు ఈ దేశాన్ని అమ్మేస్తారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నిర్మించిన ప్రభుత్వ రంగ కర్మాగారాలను నాశనం చేస్తున్నారు. మీరు, నేను దేశం కోసం ఏం చేస్తున్నాం? భవిష్యత్ తరాలకు మనం ఏమి ఇవ్వాలనుకుంటున్నాము? కాంగ్రెస్‌ను దుర్భాలాషలాడడం తప్ప మోడీ దగ్గర వేరే సమాధానాలు లేవు అని ఆయన అన్నారు. నేడు ఎన్నికల సంస్థలు కూడా వారి నియంత్రణలోకే వెళ్లాయి. ప్రభుత్వం ప్రతిదానిలో జోక్యం చేసుకుంటూ తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. ఎన్నికల్లో మోసాలు జరుగుతున్నాయి. ఎలక్ట్రానిక్ టెక్నాలజీ అభివృద్ధి చెందడంతో.. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలు ఇవిఎంలను వదిలి బ్యాలెట్‌పేపర్స్ వైపు మళ్లాయి. ప్రపంచంలో ఇవిఎంలు ఎక్కడా అందుబాటులో లేవు. దేశంలో 140 కోట్ల మంది ప్రజాస్వామ్యాన్ని నమ్ముతారు. ఇప్పుడో లేక తరువాతో.. ఈ దేశ యువత మనకు ఇవిఎంలు వద్దు.. బ్యాలెట్ పేపర్లు కావాలని నినదిస్తారు అని ఖర్గే అన్నారు.భారత్‌పై అమెరికా 26 శాతం పన్నులను విధించింది. ఈ విషయంపై పార్లమెంటు చర్చించనీయలేదు. ఈ విషయంపై మేము చర్చించాలని పట్టుబట్టాము. కానీ వారు చర్చకు అనుమతించలేదు. ముఖ్యమైన ప్రజా సమస్యలను చర్చించడానికి బదులుగా.. ప్రభుత్వం పార్లమెంటు-లో మత విభజన గురించి చర్చించింది. దీనికోసం తెల్లవారుజామున 3-4 గంటల వరకు చర్చలు నిర్వహించింది. మణిపూర్ వంటి అంశాలపై ఉదయం 4.40 గంటలకు ప్రారంభమైంది. ఆరోజు మణిపూర్ అంశంపై మేము తరువాతరోజు మాట్లాడతామని అమిత్‌షాకు చెప్పాము. దీంతో ఈ విషయంపై మమ్మల్ని చర్చకే అనుమతించలేదు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఆ నేతలు ఇలాంటివి చేస్తున్నారు అని ఖర్గే విమర్శించారు. ఈ ప్రభుత్వానికి యువతకు ఉద్యోగాలు ఇచ్చే ఉద్దేశం లేదు. దేశంలో అన్నింటా ప్రభుత్వ ఆధిపత్యమే కొనసాగుతున్నదని, కేంద్ర ఎన్నికల సంఘం కూడా ప్రభుత్వ నియంత్రణలోనే ఉన్నదని, అందుకే ఎన్నికల్లో అవకతవకలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

## బిసి గురుకుల విద్యార్థులకు సెయిలంగ్ శిక్షణ

మొదటిపేజీ తరువాయి..

శిక్షణతో పాటు నీటిలో నైపుణ్యం, సహనం, చురుకుదనం వంటి లక్షణాలను పెంపొందించే లక్ష్యంతో యాచ్ క్లబ్ ఆద్వర్యంలో హుస్సేన్ సాగర్ లో శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణలో అసాధారణ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు బేసిక్ ఫౌండేషన్ కోర్సుకు అర్హత సాధిస్తారు. బేసిక్ కోర్సులో అర్హత పొందిన వారికి మెరుగైన శిక్షణ ఇవ్వడంతో పాటు- వారు జాతీయ, అంతర్జాతీయ సెయిలింగ్ పోటీ-ల్లో పాల్గొన్నే నైపుణ్యం వస్తుంది. 2026 లో జరిగే ఆసియన్ గేమ్స్ , 2028 జరిగే ఒలింపిక్స్ లో పాల్గొనే అవకాశం ఉంటుందని మహాత్మా జ్యోతిబా పూలే బిసీ గురుకుల విద్యాసంస్థల సోసైటీ కార్యదర్శి బడుగు సైదులు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బిసీ గురుకుల పాఠశాలలో చదువుతున్న 14 ఏండ్ల లోపు వయసు గల విద్యార్థులలో ఆసక్తి గలవారిని ఈ శిక్షణకు ఎంపిక చేశామని, బాలురు 32, బాలికలు 19మంది శిక్షణకు హాజరు అవుతున్నారని ఆయన తెలిపారు. ఈనెల 7వ తేదీ నుంచి 11 తేదీ వరకు ఐదు రోజుల పాటు ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తారని, బేసిక్ శిక్షణ పూర్తి చేసిన వారిలో బెస్ట్ అనిపించిన వారికి నెక్స్ లెవల్ ట్రైనింగ్ ఉంటుదని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన శిక్షణ అందిస్తామని ఆయన వివరించారు.

## సీనియర్ ఐఎఎస్ రోనాల్డ్ రోస్‌కు ఊరట

మొదటిపేజీ తరువాయి..

ఇక తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యే ముందు రోనాల్డ్ రోస్.. విద్యుత్ శాఖ కార్యదర్శిగా కొనసాగారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం.. కేటాయించిన రాష్ట్రాల్లోరిపోర్ట్ చేయాలని ఐఏఎస్ అధికారులను గతేడాది అక్టోబర్‌లో డీవోపీటీ-ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ ఉత్తర్వులపై క్యాట్, హైకోర్టును ఆశ్రయించినా ఆయా ఐఏఎస్‌లకు ఊరట దక్కలేదు. దీంతో తెలంగాణ నుంచి ఏపీకి వెళ్లాల్సిన వాణిప్రసాద్, వాకాటి కరుణ, రొనాల్డ్ రోస్, ఆమ్రపాలి తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యారు. వెంటనే ఏపీలో రిపోర్ట్ చేశారు. మొత్తానికి ఏడు నెలల తర్వాత క్యాట్‌లో రోనాల్డ్ రోస్‌కు ఊరట దక్కింది. తెలంగాణలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది.

## మూడ్రోజుల పాటు ఈదురుగాలులతో వర్షాలు

మొదటిపేజీ తరువాయి..

యానాం, తెలంగాణ, కేరళ, మాహే, కర్ణాటక రాష్ట్రాల్లో కనిపించనున్నట్లు- ఐఎండీ పేర్కొంది. సముద్ర తీర ప్రాంతాల్లో ఈదురుగాలులు, పిడుగుపాట్ల ప్రభావం ఉండే అవకాశముందని తెలిపింది. ఇక గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల్లో వడగాలులు కొనసాగుతాయని ఐఎండీ అంచనా వేసింది. ఏప్రిల్ 9, 10 తేదీల్లో అసోం, మేఘాలయలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా, ఏప్రిల్ 10న అరుణాచల్ ప్రదేశ్‌లో కూడా భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. ఈ రోజు నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో తేలికపాటి వర్షాలు పడొచ్చని వాతావరణ శాఖ తెలిపింది. అదే విధంగా, వాయవ్య భారతదేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఏప్రిల్ 10న వర్ష సూచనలు ఉన్నాయి. నైరుతి, ఆగ్నేయ దిశల్లో ఏర్పడిన అల్పపీడనం రాబోయే 24 గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీదుగా వాయవ్యం, ఉత్తర దిశల వైపుగా కదిలే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. వర్షాలు, ఈదురుగాలులు, పిడుగుపాట్ల సమయంలో ప్రజలు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని, అవసరమైన వేళల్లో మాత్రమే ప్రయాణాలు చేయాలని వాతావరణ శాఖ సూచించింది. అలాగే వ్యవసాయదారులు తమ పంటలను సంరక్షించేలా ముందు జాగ్రత్తలు తీసుకోవాలంటూ సూచించింది.

## కడియం శ్రీహరి రాజకీయ కృతఘ్నుడు

మొదటిపేజీ తరువాయి..

సంబంధం లేని విషయాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇక కడియం శ్రీహరి పాలన గురించి మాట్లాడుతూ, ఇప్పుడిది ప్రజాస్వామ్యం కాదు, అక్రమ అరెస్టులతో ఒక వర్గానికి అనుకూలంగా పాలన సాగుతోంది. ప్రజల స్వేచ్ఛలు హరించబడుతున్నాయని ఆరోపించారు. అంతేకాకుండా... రాజకీయ జన్మనిచ్చిన స్టేషన్ ఘన్‌పూర్ ప్రజలకు జీవితాంతం గులామ్‌గిరి చేయాల్సిన బాధ్యత నీ మీద ఉంది అంటూ రాజయ్య హెచ్చరించారు. ఆయన కడియంపై ఆస్తుల విషయమై కూడా ఆరోపణలు చేశారు. దేవనూరు పరిసర ప్రాంతాల్లో బినామీ పేర్లతో భూములు ఉన్నాయా? కుటుంబంతో కలిసి పాలేరు ప్రాంతంలో వ్యవసాయం చేస్తున్నావా?' అంటూ ప్రశ్నలు సంధించారు. మొత్తం 23 మంది రైతులకు చెందిన 43 ఎకరాల 38 గుంటల భూమిని బినామీ పేర్లతో స్వాధీనం చేసుకున్నారని పేర్కొంటూ, ఇది వాస్తవం కాదా? అంటూ రాజయ్య నిలదీశారు. నీవు పతనమవుతున్న వ్యక్తివి అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

## భారతదేశంలో జైన మతానిది విడదీయలేని బంధం

మొదటిపేజీ తరువాయి..



నవకర మహామంత్ర దివస్ సందర్భంగా ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రాచీన మతానికి చెందిన సంప్రదాయాన్ని, వారసత్వాన్ని, ప్రబోధనలను రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టు-బడి ఉందని మోదీ తెలిపారు. పార్లమెంట్ బిల్డింగ్ లో జైన తీర్థంకరుల విగ్రహాలు ఉన్నట్లు- చెప్పారు. జైన మతంలో ఉన్న అనేకాంతవాదం గురించి ఆయన ప్రస్తావించారు. నిజం అనేది అనేక రూపాల్లో వ్యక్తం అవుతుందన్నారు. జైన మతంలో ఒకరిపై ఒకరు ఆధారపడుతారన్న వాస్తవాన్ని గుర్తింపు ఉందని, అందుకే వాళ్లు స్వల్ప స్థాయిలో కూడా హింసను ఆమోదించరన్నారు. శాంతి, సామర్యం, పర్యావరణ పరిరక్షణలో ఇదే కీలకం అన్నారు. భారతీయ ఆధ్యాత్మిక వైభవానికి జైన సాహిత్యం వెన్నుముకగా నిలుస్తుందన్నారు.

## ఊరికి వెళ్దాం బస్తీకి పోదాం" జయప్రదం చేయండి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి



**బెల్లంపల్లి, ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి) :** ఊరికి వెళ్దాం బస్తీకి పోదాం కార్యక్రమాలను జయప్రదం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి అన్నారు. బిజెపి ఆవిర్భావ వారోత్సవాల్లో భాగంగా తాండూరు మండలంలో బిజెపి ముఖ్య నేతలు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామానికి బిజెపి గురించి, నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ తెలియ చేయాలని అన్నారు. ఈ నెల 10, 11,12 తేదీల్లో బిజెపి కార్యకర్తలు గ్రామ స్థాయిలో కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, మండల అధ్యక్షులు భరత్ కుమార్, సీనియర్ నాయకులు తుకారాం, మహీధర గౌడ్, సురేష్, మల్లేష్, పుట్ట కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ లబ్ధిదారురాలు ఇంట్లో భోజనం చేసిన బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ





**బెల్లంపల్లి, ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం పేదల కడుపు నింపాలనే ఉద్దేశంతో తీసుకువచ్చిన సన్న బియ్యం పథకం ఎంతో చేయూత ఇస్తుందని ఆర్ డి ఓ హరికృష్ణ అన్నారు తాండూర్ మండలం నర్సాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని అబ్బాపూర్ లో సన్నబియ్యం లబ్ధిదారురాలు మడవి అంబుబాయి ఇంట్లో బెల్లంపల్లి ఆర్ డి ఓ హరికృష్ణ తాండూర్ మండల తాహాసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి ఎంపీడీవో శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి తో కలిసి ఆర్డిఓ బుధవారం భోజనం చేశారు ఈ సందర్భంగా వారి కుటుంబ వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు సన్న బియ్యం పథకంపై వారి అభిప్రాయాన్ని తెలుసుకున్నారు సన్న బియ్యం పథకంలో పేదలు ఎంతో సంతోషంగా ఉన్నారని ఇప్పటికే మండలం లోని అన్ని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ పూర్తి కావచ్చిందన్నారు సూరం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని సన్న బియ్యం పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాదారం ఎస్ఐ సౌజన్య గ్రామ పెద్దలు టేగం గంగు తలాండి తిరుపతి కుర్సింగ భగవంతురావు కన్నయ్య మడవి పర్వతరావు భీమ్ భాయ్ రాజు భాయ్ రుకుం భాయ్ నాయకులు కాపర్తి సుభాష్ సూరం దామోదర్ రెడ్డి, పేరం శ్రీనివాస్, పుట్ట శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## హయత్ నగర్‌లో గంటల వ్యవధిలో భార్యాభర్తలు ఆత్మహత్య

- ఫ్యాన్‌కు ఉరి వేసుకుని భార్య, బిల్డింగ్‌పై నుంచి దూకి భర్త ఆత్మహత్య
- హయత్ నగర్‌లో కలకలం సృష్టించిన ఆత్మహత్యల మిస్టరీ





**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి) :** గంటల వ్యవధిలో భార్యాభర్తలు ఇద్దరూ ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ సంఘటన హయత్ నగర్ లో తీవ్ర కలకలం సృష్టించింది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం సంపంగి శిరీష,నగేష్ వీరు ఇరువురు భార్య భర్తలు. హయత్ నగర్ డివిజన్ పరిధిలోని ముదిరాజ్ కాలనీలో నివసిస్తున్నారు. కాగా సంపంగి నగేష్ జిహెచ్ఎంసిలో కార్మికుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం 11:30 గంటల సమయంలో సంపంగి శిరీష సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకుని మృతి చెందింది. దీంతో హయత్ నగర్ పోలీసులు సంపంగి నగేష్(25) ను అదుపులోకి తీసుకొని విచారించారు. అనంతరం నగేష్ బంధువు సిద్దయ్య సొంత పూచికత్తుపై నగేష్ ను ఇంటికి తీసుకువెళ్లారు. ఈ క్రమంలో బుధవారం తెల్లవారుజామున హయత్ నగర్ లోని రిలయన్స్ డిజిటల్ షాపింగ్ బిల్డింగ్ వద్దకు వచ్చిన నగేష్ బిల్డింగ్ పైకి ఎక్కి కిందకు దూకినట్లుగా సీసీటీవీలో ఆ దృశ్యాలు రికార్డు అయ్యాయి. రిలయన్స్ డిజిటల్ షాపింగ్ మాల్స్ ఎదుట రక్తపు మడుగులో పడి ఉన్న నగేష్ మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు సీసీ ఫుటేజ్ ల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. తల కాళ్లు చేతులకు తీవ్ర గాయాలు కావడంతో ఘటన స్థలంలోనే మృతి చెందినట్లుగా పోలీసులు నిర్ధారించారు. భార్య మృతితో మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడా? భార్య ఆత్మహత్యతో తనకు ఏమైనా ఇబ్బందులు ఎదురవుతాయని భావించాడా? లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అనేది దర్యాప్తులో తేలుతుందని, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపారు.

## మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి, ఏప్రిల్ 9, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే గారి 199వ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటన లో తెలిపారు. తేదీ 11-04-2025, శుక్రవారం నాడు సంగారెడ్డి పట్టణంలోని ఆర్ & బి కార్యాలయం ప్రక్కన ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన జయంతిని ఘనంగా జరిపేలా ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ వివరించారు.

మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అరించిన పిదప శాంతి నగర్ /కల్వకుంట రోడ్డులో ఏర్పాటు చేయనున్న సభలో సామాజిక న్యాయం, సమానత్వం పట్ల ప్రజల్లో అవగాహన పెంచేలా ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు, యువత, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని, జయంతిని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఏకరూప దుస్తులు అందించాలి : జిల్లా కలెక్టర్





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు జూన్ మాసం మొదటి వారంలోగా పాఠశాలలకు కేటాయించిన మేరకు నాణ్యమైన ఏకరూప దుస్తులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, విద్యాశాఖ సమన్వయకర్త చౌదరి లతో కలిసి మండల విద్యాధికారులు, ఎ.పి.ఎం.లు, జిల్లా సమాఖ్య, మెప్మా సభ్యులతో ఏకరూప దుస్తుల తయారీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధి దిశగా అనేక చర్యలు చేపడుతుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, వంటశాల, భోజనశాల, ప్రహరీగోడ ఇతర మౌళిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తుల తయారీ ప్రక్రియను వేగవంతం చేయాలని, మే నెల 20వ తేదీ లోగా దుస్తులు సిద్ధం చేసే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులకు సంబంధించి దుస్తుల తయారీ కొరకు కొలతలు ఇప్పటికే తీసుకోవడం జరిగిందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీ కొరకు మహిళా స్వయం సహాయక సంఘాలకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. గత సంవత్సరం మాదిరిగా వచ్చే విద్యా సంవత్సరంలో సైతం విద్యార్థులకు ఏకరూప దుస్తులను తయారు చేసేందుకు అవకాశం ఇవ్వడం జరుగుతుందని, కొన్ని ప్రాంతాలలో కుట్టు మిషన్లను కూడా అందించడం జరిగిందని, ఈ మేరకు సంఘాల సభ్యులు దుస్తుల తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని తెలిపారు. ఒక జత దుస్తులకు 75 రూపాయలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మందమర్రి పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద పెట్రోల్ బంక్ ఏర్పాటు కొరకు అవకాశం కల్పించడం జరిగిందని, ఏజెన్సీ ప్రాంతం అయినందున ఆసక్తి గల షెడ్యూల్డ్ తెగలకు చెందిన స్వయం సహాయక సంఘాల సభ్యులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి పనులు పూర్తి అయి ఎం.బి. రికార్డులు సమర్పించిన వాటికి బిల్లులు చెల్లించడం జరిగిందని, ఇంకా మిగిలి ఉన్న ప్రాంతాలలో పనులను త్వరగా పూర్తి చేసి రికార్డులు సమర్పించాలని తెలిపారు. అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులకు హైదరాబాద్‌లో అందించిన శిక్షణకు సంబంధించిన ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనహిత అన్నపూర్ణ 329వ సారి అన్నదాన కార్యక్రమం

### గోలివాడ శంకరయ్య దశ దినకర్మ సందర్భంగా అన్నదానం







**బెల్లంపల్లి, ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి) :** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం బుధవారం రోజున 329వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13వ తేదీ 2021న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నా మని 329వ సారి దాత ముంబై వాస్తవ్యులు జనహిత సభ్యులు గోలివాడ నరేష్ తండ్రి కీ.శే.గోలివాడ శంకరయ్య దశ దిన కర్మ సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు యాచకు లకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదా నం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్, గౌరవ సలహాదారులు కందుల రాజన్న, సింగతి తిరుమల్ కార్యవర్గ సభ్యులు నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ సిలిండర్ పెట్రోల్ డీజిల్ నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలి

### భారత కమ్యూనిస్టు పార్టీ సమితి



**బెల్లంపల్లి, ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా: బెల్లంపల్లి పట్టణంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి పద్ధతుల పైన మరియు పెరిగిన అధిక ధరల పైన భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు మిట్టపల్లి వెంకట్ స్వామి మాట్లాడుతూ పెంచినటువంటి గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించాలని పెట్రోల్ డీజిల్ పై రెండు రూపాయలు పెంచడం వల్ల 30 వేల కోట్లు, వంట గ్యాస్ పై 50 రూపాయలు పెంచడం వల్ల 20వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారం మోపుతుందని ఈ ధరలను నియంత్రించాలని కార్పొరేట్ శక్తులను పెంచి పోషించే ఈ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని వారు తెలిపినారు, రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూర్ణిమ మాట్లాడుతూ పేదలు నిరుపేదలుగా మారుతున్నారు వ్యాపారవేత్తలు బడా వ్యాపారవేత్తలుగా మారుతున్నారని వంట గ్యాస్ సిలిండర్ ధరలు పెంచడం వల్ల మళ్ళీ కట్టెలపోయే దిక్కు అయ్యే విధంగా కేంద్ర ప్రభుత్వ చర్యలు ఉన్నాయని ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేసినారు, పట్టణ కార్యదర్శి ఆడపు రాజమౌళి మాట్లాడుతూ నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని వారన్నారు ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, పట్టణ సహాయ కార్యదర్శి కొంకుల రాజేష్, బికెఎంయు జిల్లా కార్యదర్శి గుండా చంద్ర మాణిక్యం, మహిళా సమాఖ్య సీనియర్ నాయకురాలు గుండా సరోజ, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి కొండు బానేష్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు బొల్లం సోనీ, నాయకులు రత్నం రాజం, బొల్లం తిలక్ అంబేద్కర్, ఉప్పులేటి శంకర్, గోలేటి రాయలింగు, బండారి శంకర్, కెమెరా దుర్గయ్య, రాధాకృష్ణ, కుందేళ్ళ శంకర్, అందుగుల రాజేందర్, అంబాల ప్రభుదాస్, తిప్పారపు శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యలను అరికట్టలేమా..?

- పారాణి ఆరకముందే నవ వధువు మృతి... • బెట్టింగ్‌లతో ఒకరు...
- పరీక్షలో ఫెయిల్ అయ్యామని మరొకరు... • పంట నష్టం తట్టుకోలేక ఇంకొకరు...

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి):** పారాణి ఆరకముందే నవ వధువు మృతి నిన్న మొన్నటి వార్త. లోన్ యాప్స్ తో ఉద్యోగి మృతి నాలుగు రోజుల కిందటి వార్త. బెట్టింగ్ యాప్ లతో ఉన్నదంతా పోగొట్టుకొని యువకుడి బలి మరొక వార్త. పంట నష్టం తట్టుకోలేక దిగులు చెంది రైతు ఆత్మహత్య ఇంకొక వార్త. అప్పుల బాధతో ఒకరు, పరీక్షలో ఫెయిల్ అయ్యామని మరొకరు, వేధింపులు తట్టుకోలేక ఇంకొకరు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక ఆత్మహత్యలను నిత్యం చూస్తూనే ఉన్నాం. ఆత్మహత్యలను అరికట్టలేమా? ఈ ఆత్మహత్యలను అరికట్టేదెలా అంటే అరికట్టవచ్చు కొన్ని ఆలోచనలతో. దేవుడు ప్రసాదించిన జీవితాలలో గొప్ప జీవితమే మానవ జీవితం అని, ఎంతో పుణ్యం చేసుకుంటేనే దేవుడు మనకు ఈ జన్మ ఇస్తాడు అని మనం కథలలో కానీ పురాణాలలో కానీ లేదా మరేదైనా విధానంలో కానీ విని ఉంటాం, చదివే ఉంటాం. మరి ఇంత గొప్ప జన్మను మధ్యలో ఆపివేసే హక్కు నీకు ఎక్కడిది? ఎంతో పుణ్యం చేసుకుంటే దక్కే ఈ జీవితాన్ని అర్ధాంతరంగా ఆపివేయడానికి నీకు మనసు ఎలా వస్తుంది. సమస్యలు లేని జీవితమే లేదనేది జగమెరిగిన సత్యం. సమస్య ఒక్కొక్కరికి ఒక్కొక్క విధంగా వస్తుంది. ఒకరిది ఆరోగ్య సమస్య అయితే, మరొకరిది ఆర్థిక సమస్య, ఇంకొకరిది ఇంకొక సమస్య. మరి ఇలాంటి చిన్న చిన్న సమస్యలకే తనువు చాలిస్తే ఎలా? ప్రపంచంలో పరిష్కార మార్గమే లేని సమస్య అంటూ లేనేలేదు. సమస్య ఒకటైతే పరిష్కార మార్గాలు ఎన్నో... మరి ఆ సమస్యకు పరిష్కార మార్గం వెతకాల్సింది పోయి ప్రాణం తీసుకుంటున్నారు ఎందుకు. ఏదైనా సమస్య ఎదురైతే అత్యంత సన్నిహితులతో చర్చిస్తే అనేక పరిష్కార మార్గాలు దొరుకుతాయి. వారితో చర్చించడానికి ఏదైనా మొహమాటం ఎదురొస్తే నీ అరచేతిలో ఉన్న మొబైల్ తో ప్రపంచమే నీ ముందుంటుంది. నీకు వచ్చిన సమస్యకు పరిష్కార మార్గాలు వెతుకు ఒకటికి నాలుగు సార్లు అనేక మార్గాలు కనిపిస్తాయి నీ సమస్య పరిష్కారానికి. మనస్సును చంపుకొని చనిపోవాలనే కఠిన



నిర్ణయం తీసుకునే ధైర్యం వున్న నీకు సమస్యకు పరిష్కార మార్గం వెతకడం పెద్ద విషయమే కాదు. నిన్ను కన్న వారి గురించి నువ్వు కన్న వారి గురించి ఒకటికి పదిసార్లు ఆలోచించండి అంతేకానీ దేవుడిచ్చిన గొప్ప జీవితాన్ని అర్ధాంతరంగా ముగించకండి.

## రాజీవ్ యువ వికాస్ గడువు నాలుగు రోజులే..

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం రాజీవ్ యువ వికాస్ పథకం. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగితను తగ్గించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఈ పథకానికి నిరుద్యోగుల నుండి భారీ స్పందన కనిపిస్తుంది. ఈ పథకానికి ఇప్పటికే 9 లక్షల మందికి పైగా నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని మరో నాలుగు రోజులు గడువు ఉన్నందున 15 లక్షల పై చిలుకు దరఖాస్తులు అందుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు.




రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగితను తగ్గించి స్వయం ఉపాధి వైపు తీసుకెళ్లడానికి అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ అభ్యర్థులకు ప్రభుత్వం రాయితీతో కూడిన ఆర్థిక సహాయాన్ని అందించడానికి ఈ పథకాన్ని రూపొందించింది. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి మిగిలింది నాలుగు రోజులే . అరత, ఆసక్తి ఉన్న నిరుద్యోగ అభ్యర్థులు దగ్గరలో ఉన్న మీసేవ కేంద్రానికి వెళ్లి దరఖాస్తు చేసుకోగలరని ప్రజా ప్రతినిధులు, అధికారులు సూచిస్తున్నారు.

## జవాబుపత్రాల మూల్యాంకనం పారదర్శకంగా చేపట్టాలి : జిల్లా కలెక్టర్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి) :** 10వ తరగతి పరీక్షల సంబంధిత జవాబు పత్రాల మూల్యాంకనం పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల కార్మల్ కాన్వెంట్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 10వ తరగతి పరీక్షా కేంద్రాల మూల్యాంకన కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి మూల్యాంకనం ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పారదర్శకంగా వ్యవహరించాలని, ఎలాంటి పక్షపాతం చూపకూడదని తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో 10వ తరగతి పునాది వంటిదని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి ఆర్.డి.ఓ. శ్రీనివాస్ రావుతో కలిసి 163జి జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన బాధితుల వివరాలను పరిశీలించారు. మంచిర్యాల-వరంగల్-ఖమ్మం- విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అరులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే వివేక్

- రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత







**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 09( ప్రజాజ్యోతి) :** రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి బుధవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ అమర వాది గ్రామంలో ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడిపై ఉందని అన్నారు. మహాత్మా గాంధీ 1924లో ఏఐసీసీ కాంగ్రెస్కు అధ్యక్షత వహించి బెల్గాం సమావేశానికి నేటికి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి గుర్తు చేసుకున్నారు. ప్రతి ఒక్కరూ బాపు అడుగుజాడల్లో నడుస్తూ రాజ్యాంగ ఔనత్యాన్ని ఆవశ్యకతను తెలుసుకోవాలని సూచించారు. డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం యొక్క విలువలను ప్రజలందరికీ తెలియజేయడానికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను నికల హామీలను నెరవేర్చడంలో రాజ్యాం గంలో భాగమైన అని వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ జంగం కళ, సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్, మహంకాళి శ్రీనివాస్, పలిగిరి కనకరాజు, అమరావది నాయకులు బత్తుల వేణు, శాంతానందం, మాస్కం సంపత్, దంకా రమేష్, రొడ్డ రమేష్, రాపాక రాజు,వనం యాదగిరి,కుర్మ సురేందర్, ప్రేమ్ సాగర్, పుల్లూరి కళ్యాణ్, కట్ల రమేష్, భైర మల్లేష్, ఎల్పుల సత్యం, పొలం సత్యం, కొక్కుల సతీష్, గోపు రాజం, మేకల శ్రీను, సంఘ రవి, సంఘ తిరుపతి, బింగి శివ కిరణ్,మెట్ట సుధాకర్, గొపతి బానేష్, రాజయ్య, కూనరాపు శివ, యాకుబ్ అలీ, బోనగిరి రవి, రామ్ సాయి, భాస్కర్, నేరెళ్ల చంద్రయ్య, బండారి నగేష్,ఎర్రబెల్లి రాజేష్, మహిళా నాయకురాళ్లు పుష్ప, శారద,రాజేశ్వరి, సునీత కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## శివాజీ నగర్‌లో డ్రైనేజీ కల్వర్టు బాగుచేయండి



**బెల్లంపల్లి, ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి) :** 25 సంవత్సరాల నుండి ఇప్పటివరకు కాలువ నిర్మాణం చేపట్టలేదని శివాజీ నగర్ కాలనీ యువకులు అన్నారు గురువారం తాండూర్ మండల కేంద్రం శివాజీ నగర్ కు చెందిన యువకులు తాండూర్ ఎంపీడీవో శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి ఇప్పటివరకు శివాజీ నగర్ లో కాలువ నిర్మాణం చేపట్టలేదని ప్రస్తుతం ఉన్న మురికి నీటి కాలువ కల్వర్టు ను మధ్యలో పగలగొట్టి దాని మధ్య నుంచి మిషన్ భగీరథ పైప్ లైన్ వేయడం జరిగిందని కల్వర్టు పగలగొట్టి పైప్ లైన్ వేయడం ద్వారా మురికి కాలువలోని నీరు ఆ పైప్ లైన్ దగ్గర జామ్ అవుతున్నదని నీరు ఆగడం వలన కల్వర్టు సగం వరకు కూలిపోయిందని ఇక్కడి నుండి కనీసం స్కూల్ బస్సు వెళ్లడానికి కూడా ఎంతో ఇబ్బంది ఏర్పడుతున్నదని కావున కాల్వ మరియు కల్వర్టు నిర్మాణాన్ని తొందరగా పూర్తి చేయగలరని కోరారు వినతి పత్రం అందజేసిన వారిలో పెద్దబోయిన వెంకటేశ్ పెద్దబోయిన తిరుపతి వెంకటేష్, పి.తిరుపతి, రమేష్ ,రాజేష్, సాలిగామ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గురులోక్ మాసంధ్ ప్రభు(భావోజి) బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

– జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి ఏప్రిల్ 09:** నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలంలోని తిమ్మారెడ్డి పల్లి లో ఈ నెల 11 నుంచి 14 వరకు జరిగే శ్రీ గురులోక్ మాసంద్ ప్రభు ( బావోజి) బ్రహ్మోత్సవాలకు అధికారులు పగడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. నాలుగు రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం ఆలయ అవరణలో సంబంధిత శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులతో ఉత్సవాల ఏర్పాట్ల గురించి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, నిర్వహణ కు స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ ను నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని తెలిపారు.నోడల్ అధికారి పర్యవేక్షణలో అన్ని శాఖల అధికారులు జాతర ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యంగా వి.ఐ.పి మేనేజ్ మెంట్ జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.దేవాదాయ శాఖ పరంగా ఏం ఏర్పాట్లు చేశారని అడిగారు.ఆలయానికి, రథానికి కలర్స్ వేయిస్తున్నామని, మిగతా జాతర ఏర్పాట్లు చేస్తున్నామని ఈ.వో తెలిపారు. జాతర కోసం తమ శాఖ నుంచి మొత్తం 15 మంది ఉద్యోగులు సిబ్బందిని డిప్యూట్ చేయగా ప్రస్తుతానికి ఇద్దరు వచ్చి విధుల్లో చేరారని, మిగతా 13 మంది రెండు రోజుల్లో వస్తారని ఈ.వో తెలిపారు.గతేడాది మాదిరిగానే ఈ సారి ఆలయంలో 8 సీసీ కెమెరాలు అమర్చుతామని ఈ. వో తెలపగా, పోలీసు శాఖ కోరినట్లు మొత్తం 20 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.మిషన్ భగీరథ పరంగా బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు నీటి వసతి కల్పించామని,అలాగే 8 బ్లాకుల్లో రెండింటి లో స్లాబ్ వేయించామని, టైల్స్, ఆన్ ఆఫ్ ట్యాప్ క్లిప్పు లను ఫిట్ చేయాల్సి ఉందని మిషన్ భగీరథ ఈఈ రంగారావు తెలిపారు.రెండు పవర్ బోర్లకు మోటార్లు బిగించాల్సి ఉందన్నారు. శానిటేషన్ పరంగా దాదాపు 300 మంది కార్మికులతో పారిశుధ్య సేవలు చేస్తామని,మూడు.సిఫ్టులలో వంద మంది చొప్పున కార్మికుల సేవలు అందుబాటులో ఉంటాయని డీఎల్ పీ వో సుధాకర్ రెడ్డి తెలిపారు. జాతర నాలుగు రోజులు తిమ్మారెడ్డి పల్లి లో సెల్ ఫోన్ లు కలవవు అని, తమకు వాకీ టాకీ లు ఇవ్వాలని డీ ఎల్ పి వో సుధాకర్ జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ను కోరారు. జాతరలో ఒక డాక్టర్, సూపర్ వైజర్,ఏ ఎన్ ఎం, ఆశాలతో మూడు సిఫ్టులలో వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని ఇంచార్జీ డీ ఎం అండ్ హెచ్ ఓ శైలజ తెలిపారు. జాతరలో బారీ కేడ్లు ఏర్పాటు చేస్తామని పి అర్ అధికారి విలోక్ చెప్పారు. అగ్నిమాపక శాఖ పరంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఫైర్ అధికారి చెప్పారు. జాతరకు వచ్చే భక్తుల కోసం కోస్గి డిపో నుంచి 8 బస్సులు నడిపిస్తామని, మహబూబ్ నగర్ డిపో నుంచి అదనంగా మరికొన్ని బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ డి ఎం లావణ్య తెలిపారు. జాతరలో భక్తుల కోసం దుస్తులు మార్చుకునే షెడ్లను ఏర్పాటు చేయడంతో మొబైల్ టాయిలెట్ ను అందుబాటులో ఉంచుతామన్నారు.విద్యుత్ శాఖ పరంగా అవసరమైన విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు, విద్యుత్ సరఫరాకు ఆటంకం కలగనట్లు మొబైల్ ట్రాన్స్ ఫార్మర్ ను ఉంచుతామని విద్యుత్తు శాఖ అధికారి తెలిపారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ.. జాతరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ముఖ్యంగా జాతరలో దొంగతనాలు, ఈవ్ టీజింగ్ జరగకుండా మఫ్టీ పోలీసులతో నిఘా ఏర్పాటు చేస్తామన్నారు.జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు బందోబస్తు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్ నాయక్, డిఎస్పి నల్లపు లింగయ్య, సీ ఐ సైదులు, తహాసిల్దార్ జయరాములు, ఎంపీడీఓ కృష్ణా రావు, సంబంధిత శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రీల్స్ మోజులో పిచ్చి చేష్టలకు పాల్పడ్డ ఎస్సై బంధువులు

– రీల్స్ కోసం పోలీస్ వాహనాన్నె వాడిన వైనం



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి** రీల్స్ మోజులో పడి ఎస్సై బంధువులు పోలీసు వాహనాన్నె వాడిన ఘటన నాగర్ క ర్నూల్ జిల్లాలో చోటు చేసుకుంది.అమ్రాబాద్ మండలం ఈగలపెంట పోలీస్ స్టేషన్ ఎస్సై బంధువులురీల్స్ కోసం పోలీసు వాహనాన్ని వాడి రీల్స్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.ఈ రీల్స్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ విధులలో నిర్లక్ష్యం వహించిన ఎస్సై పై, ఎస్సై బంధువులపై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.ఈ సంఘటన పై సిఐ శంకర్ స్పందించి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్





**గద్వాల ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి ప్రతినిధి):** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా,పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ సమావేశం హాల్ నందు వరి ధాన్యం కొనుగోలు శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 2024-2025 యాసంగి సీజన్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా, సజావుగా నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని,ప్యాడీ క్లీనర్లు,తూకం యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు, అవసరమైన గన్ని సంచులు,టార్పాలిన్ కవర్లు ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.వేసవిని దృష్టిలో ఉంచుకుని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద త్రాగునీరు,ఓ.ఆర్.ఎస్ పాకెట్లతో ఏర్పాటు చేయాలన్నారు. తేమ శాతం నిబంధనల కంటే తక్కువగా వచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు చేసి,ఆలస్యం చేయకుండా కేంద్రాల్లో నిల్వగా ఉంచే పరిస్థితి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓ.పి.ఎం.ఎస్‌లో ఖచ్చితంగా నమోదు చేయాలని,ప్రతి దశలో ఫిజికల్ వివరాలు,ఆన్‌లైన్ డేటా ఒకేలా ఉండేలా చూసుకోవాలని, నివేదికలు పూర్తిగా సరైనవిగా, స్పష్టంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు తేమ శాతాన్ని చెక్ చేయడంతో పాటు,తాలు లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు సన్న రకాల ధాన్యానికి క్వింటాలుకు రూ.2320 మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ కలిపి రూ.2820 చెల్లింపును స్పష్టంగా చూపించేలా చార్ట్‌ను రూపొందించి ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్రదర్శించాల్సిందిగా అధికారులకు సూచించారు ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వడంతో పాటు, ప్రాసెస్ చేసిన సన్న బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా పేదలకు ఉచితంగా పంపిణీ చేస్తోందని తెలిపారు. అంతర్ రాష్ట్ర బోర్డర్స్ వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేసి,పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా చెక్ పోస్టుల వద్ద వ్యవసాయ అధికారులు తప్పనిసరిగా విధుల్లో హాజరవ్వాలని ఆదేశించారు.తూకం చేసిన ధాన్యం సంచులను వెంటనే రైస్ మిల్లర్లకు తరలించే విధంగా ట్రాన్స్ పోర్ట్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.గతంలో పొరపాట్లు మళ్లీ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కేంద్రాల్లో ఏవైనా సమస్యలు ఉంటే ముందుగానే అదనపు కలెక్టర్లకు తెలియజేయాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను లక్ష్యానుసారం సాఫీగా కొనసాగించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు,కేంద్రాల నిర్వాహకులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ అధికారులు, కేంద్రం నిర్వాహకులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ఎస్ఎల్‌బీసీ ప్రమాద ప్రదేశంలో లోకో ట్రైన్ ట్రాక్ పునరుద్ధరణ

– టన్నెల్ ప్రత్యేకాధికారి శివశంకర్ లోతేటి





**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 09 ప్రజా జ్యోతి** ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రమాద ప్రదేశంలో లోకో ట్రైన్ ట్రాక్ ను పునరుద్దరించినట్లు ప్రత్యేకాధికారి శివశంకర్ తోలేటి తెలిపారు.బుధవారం టన్నెల్ లోపల ఇన్లెట్ 1 ఆఫీస్ వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలు ముమ్మరం చేసి సొరంగంలో మట్టి తవ్వకాలకు అనుగుణంగా లోకో ట్రైన్ ట్రాక్ను పునరుద్ధరించి మట్టి తవ్వకాలు,స్టీల్ కత్తిరింపు ఇతర పనులను, డి వాటరింగ్ ప్రక్రియ కొనసాగుతున్నట్లు ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి వివరించారు.నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రాక్ మైన్స్ శాస్త్రవేత్త జీసీ నవీన్, నీటిపారుదల శాఖ డి ఈ శ్రీనివాసులు, కంపెనీ సీనియర్ ఇంజనీర్ సంజయ్ కుమార్ సింగ్‌లు ప్రమాద ప్రదేశంలో పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి మట్టి తవ్వకాలకు అనుగుణంగా కన్వేయర్ బెల్ట్ వెంటిలేషన్ ప్రక్రియ ముందుకు కొనసాగిస్తు సహాయక బృందాలు నిరంతరం శ్రమిస్తూ సహాయక చర్యలు చేపడుతున్నట్లు ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్మీ అధికారులు,జేపీ కంపెనీ ప్రతినిధులు,ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి,సింగరేణి మైన్స్ రెస్క్యూ అధికారులు, హైడ్రా అధికారి,దక్షిణ మధ్య రైల్వే అధికారి, తదితరులు పాల్గొన్నారు.

## స్టాచ్యూ ఆఫ్ యూనిటీని సందర్శించిన మంత్రులు జూపల్లి, తుమ్మల, ఎమ్మెల్యేలు



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 09 ప్రజా జ్యోతి** గుజరాత్‌లోని సత్పురా,వింధ్యాంచల్ పర్వత శ్రేణుల్లోని నర్మదా నది తీరంలో కెవాడియా ప్రాంతంలో ఉన్న సర్దార్ వల్లబాయ్ పటేల్ ఐక్యతా (స్టాచ్యూ ఆఫ్ యూనిటీ) విగ్రహాన్ని,టెంట్ సిటీని పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు,ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి లు సందర్శించారు.తెలంగాణలో ప్రపంచ స్థాయి పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, పెట్టుబడులను, పర్యాటకులను ఆకర్షించడం, అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం, ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశంలో నూతన పర్యాటక విధానాన్ని తీసుకువచ్చామని తెలంగాణ పర్యాటక అభివృద్ధిలో భాగంగా దేశీయ,అంతర్జాతీయ పర్యాటక ప్రదేశాలను సందర్శించి,తెలంగాణ పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను అధ్యయనం చేస్తున్నామని దీంట్లో భాగంగానే స్టాచ్యూ ఆఫ్ యూనిటీ,టెంట్ సిటీని సందర్శించామని మంత్రులు జూపల్లి కృష్ణా రావ్, తుమ్మల నాగేశ్వర్ రావ్ లు తెలిపారు.2027 %ఽ% 2028 లో తెలంగాణలో జరగనున్న గోదావరి, కృష్ణ పుష్కరాలకు సంబంధించి సందర్శకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు టెంట్ సిటీలో ఉన్న వసతులను అధ్యయనం చేశామని చెప్పారు,ఇలా తెలంగాణ పర్యాటక అభివృద్ధికి ఉన్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. మంత్రుల పటేల్ రమేష్ రెడ్డి,తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి,ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణ రెడ్డి,బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,డా.రాజేష్ రెడ్డి ఉన్నారు.

## వివాహా వేడుకలకు హాజరైన బాసు హనుమంతునాయుడు



**గద్వాల(ప్రజా జ్యోతి) ఏప్రిల్ 09:** గద్వాల నియోజకవర్గం పలు మండలల వివిధ గ్రామాలలో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి,ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన గద్వాల బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడు. ఈ కార్యక్రమలలో ఎస్ రాము నాయుడు, శ్రీ రాములు, తిరుమలేష్, తిమ్మప్ప, ఉరుకుందు, ముని, మౌర్య, ఆంజనేయులు, రాజు, నరసింహులు తదితరులు ఉన్నారు.





## ప్రాణం తీసిన ఈత సరదా



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 09ంప్రజా జ్యోతి** ఈత సరదా ఓ యువకుడి ప్రాణం తీసిన ఘటన మంగళవారం తెల్కపల్లిలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం తెల్కపల్లి మండల కేంద్రానికి చెందిన మేస్త్రి బక్కయ్య కొడుకు యశ్వంత్ హైదరాబాద్లో చదువుకుంటునే తన సొంత అవసరాల నిమిత్తం పార్ట్ టైమ్ డెలివరీ బాయ్ గా పని చేస్తున్నాడు.తన స్నేహితులతో కలిసి సరదాగా శామీర్ పేట్ చెరువులోకి ఈతకు వెళ్ళి అక్కడ తన స్నేహితుడు కృష్ణతో కలిసి చెరువులోకి దిగగా ఈత రాకపోవడంతో ఇద్దరూ నీటిలో మునిగి మృతిచెందారు.

## హనుమాన్ శోభాయత్రకు బాసు హనుమంతు నాయుడుకు ఆహ్వానం



**గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 09:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రములో ఈ నెల 12వ తేదీన జరుగబోయే విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ అధ్వర్యంలో నిర్వహించే వీర హనుమాన్ యాత్ర విజయోత్సవం సందర్భంగా గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు కి గద్వాల కమిటీ సభ్యులు ఆహ్వానం పత్రం ఇచ్చి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాములు,తిరుమలేష్ విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఈవియం గోదాము పరిరక్షణ జాగ్రత్తగా నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి టౌన్, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి):** జిల్లాలోని ఈ.వి.యం గోదాము పరిరక్షణ జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఈ.వి.యం గోదాము నెలవారీ తనిఖీలో భాగంగా బుధవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు తో కలిసి పరిశీలించారు. నిరంతర నిఘా కొరకు ఎంతమంది పోలీసుకు విధులు నిర్వహిస్తున్నారనే వివరాలు అడిగి రిజిస్టరు ను పరిశీలించారు. గోదాముకు నిరంతరం పోలీస్ భద్రత, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ కల్పించడం జరుగుతుందని పోలీస్ సిబ్బంది తెలియజేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, పాండు నాయక్, ఇతర సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గువ్వల



**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో బుధవారం షమ్స్ ఫంక్షన్ హాల్ లో బి ఆర్ ఎస్ పార్టీ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ ముఖ్యఅతిథిగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా అచ్చంపేట మండలంలోని లక్ష్మాపూర్, చెంచు పలుగు పలు తాండాల వివాహ మహోత్సవాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట పార్టీ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు

## వడగండ్ల వర్షంతో తడిసి మొక్కజొన్న, మిర్చి పంటలను, ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతిన్న పంటల రైతులను ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలి

- సిపిఎం పార్టీ చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్



**చెన్నారావుపేట, (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 09 :** చెన్నారావుపేట మండల కేంద్రంలో మొక్కజొన్న పంటలను సందర్శించడం జరిగింది అనంతరం సిపిఎం పార్టీ చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్ మాట్లాడుతూ రాత్రి కురిసిన వడగళ్ల వర్షంతో మొక్కజొన్న, మిర్చి, వరి, పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయని రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొని వారికి తగిన నష్టపరిహారం చెల్లించాలని అన్నారు తడిచిన మొక్కజొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు ఆరుగాలం కష్టించి పెట్టుబడులు పెట్టి పండించిన పంట చేతి కచేలోపే వడగండ్ల వర్షంతో మొక్కజొన్న పంట తడిసి ముద్దయిందని అన్నారు మొక్కజొన్న పంటలకి 3000 ప్రకటించాలని మిర్చి రైతులకు 30 వేల రూపాయలు మద్దతు ధర ప్రకటించాలని అన్నారు వీటిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వారికి పరదాలు, కోల్డ్ స్టోరేజీలు పంటలను ఆరబెట్టుకోవడానికి సరైన కల్లాలు లేక రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు, దెబ్బతిన్న పంటలపై మండల అధికారులు పర్యవేక్షణ కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సాంబయ్య, రాజు, స్వరూప, లక్ష్మి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## దేవరుప్పులలో ఎన్ఎస్యుఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**దేవరుప్పుల ఏప్రిల్ 9, (ప్రజాజ్యోతి) :** దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామంలోని అనాథ వృద్ధ శరణాలయంలో ఎన్ఎస్యుఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, నియోజకవర్గ అధ్యక్షులు దేశగాని హరి గోపాల్ ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ.. దేశ రాజకీయాలలో ఎన్ఎస్యుఐ కీలకం అన్నారు. ఎన్ఎస్యుఐ లో పని చేసిన యువకులు ప్రస్తుతం దేశ రాజకీయాలలో రాణిస్తున్నారు అని తెలిపారు. గ్రామ శాఖ పార్టీ అధ్యక్షుడు రతన్, మండల మైనార్టీ, బీసీ, ఎస్సి సెల్ అధ్యక్షులు మహ్మద్ రసూల్, కాడబోయిన గణేష్, ఇనుముల నాగరాజు, మండల నాయకులు ఓడపల్లి రవి, రెడ్డిరాజుల రమేష్, దౌపతి నరసింహ, బానోత్ భాస్కర్, యాకన్న, ఉప్పునూతల సురేష్, ఇటుకల మహేష్, జిలకర కిషన్, చింత ఉపేందర్, చింత మధు, చింత కృష్ణ, చింత ఉమేష్, ఉప్పుల సిద్దు, జోగు అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని మార్చే కుట్రను తిప్పికొట్టాలి

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేడాక్టర్ జాటోతు రాంచంద్రు నాయక్



**మరిపెడ, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి) :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తోందని దానిని మనమందరం కలిసి కట్టుగా తిప్పికొట్టాలని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. జై బాపు,జై బీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలోభాగంగా బుధవారం మండలంలోని వీరారం, ఉల్లెపల్లి గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మాగాంధీభారత రాజ్యాంగాన్ని అపహేళన చేస్తుందని విమర్శించారు. రాజ్యాంగంపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని కేంద్రం చేస్తున్న కుట్రలను తిప్పకొట్టాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం రాజ్యాంగాన్ని ప్రతీ ఒక్కరు పరిరక్షించాలంటు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులువంటికొమ్ము. యువనాయకులు నూకల అభినవ్ రెడ్డి, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్, మాజీ సర్పంచ్ రాంలాల్, గుగులోతు రవినాయక్, బుర్ర నవీన్, జర్పుల విజయ్, రాంచంద్రు, కొప్పుల గోపి,సోమేశ్వర్ రావు, సిరినాయక్, నరేష్, వీరభద్రం, సోమలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ



**మహాముత్తారం, ఏప్రిల్ 9. ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో బుధవారం శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ జరిగింది.మహాముత్తారం గ్రామానికి చెందిన తాటి వెంకటమ్మ బాలయ్య దంపతుల కుమారుడు తాటి రాణి వెంకటేశ్వర్లు దంపతులు గుడి ఆవరణలో రూపాయలు 1,20,000 లతో విగ్రహం సమకూర్చి బుధవారం ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈసందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ గొప్పతనాన్ని బహుజనుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ముందుకు వెళ్దామని గౌడ సంఘం సభ్యులు ఈ సందర్భంగా అన్నారు. ఈకార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు గడ్డం లింగయ్య, సభ్యులు తాటి లచ్చయ్య గౌడ్ మారగొని బాపుగౌడ్, ముక్కెర రాజయ్య గౌడ్, తాటి బాపు గౌడ్, మార్క రాముగౌడ్, ముక్కెర రాజమల్లు గౌడ్, శ్రీపతి సురేష్ గౌడ్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, బుర్ర వెంకటేష్ గౌడ్, శ్రీరామ్ రమేష్ గౌడ్,ముక్కెర చంద్రయ్య గౌడ్,వేముల మధు గౌడ్, మార్కా లింగయ్య గౌడ్, గడ్డం శేఖర్ గౌడ్, గట్టు మల్లయ్య గౌడ్,కాసగోని శంకర్ గౌడ్ ముత్యాల సదువలి గౌడ్,పాలకుర్తి తిరుపతి గౌడ్ వేముల సమ్మయ్య గౌడ్ రాజేష్ గౌడ్, వేముల వెంకటేష్ గౌడ్ సుధాకర్ గౌడ్, ముక్కెర లచ్చన్నగౌడ్ మార్క శ్రీను గౌడ్ పాల్గొన్నారు.

## జోరుగా సాగిన జై సంవిధాన్ పాదయాత్ర







**హసన్ పర్తి, ఏప్రిల్-09(ప్రజాజ్యోతి) :** రాజ్యంగ పరిరక్షణలో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్ర లో భాగంగా ఈరోజు సూదనపల్లి నుంచి పాదయాత్ర చేసి నాగారం మీదుగా సీతానగరం లో పాదయాత్ర ముగించి న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా హసన్ పర్తి మండల ఇన్చార్జి బంక సరళ మరియు హసన్ పర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గాంధీ,అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారి ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ నినాదంతో ఉద్యమిద్దామని భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చిన నేడు పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని,ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యం అన్నారు. గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ రాజ్యంగాన్నీ అవమానపరుస్తూ రాజ్యాంగ స్పూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తుంది, ప్రజల సమాన హక్కులు,సమ న్యాయం కల్పించాల్సిన పాలకులు రాజ్యాంగ%ళి% ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తున్న తీరు తీవ్ర ఆక్షేపనీయంగా ఉంది, ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు తంగేళ్లపల్లి తిరుపతి, గ్రామ అధ్యక్షుడు ఆకారపు రాజు, ఇందిరమ్మ అధ్యక్షుడు ఆళ్ల దేవేందర్, యూత్ అధ్యక్షుడు కొడపాక నరేష్, సోషల్ మీడియా గట్టు వెంకటేష్,ఆకారపు దుర్గయ్య, రావుల సందీప్, కోడెపాక రమేష్, దిలీప్ లక్ష్మారెడ్డి,జోరుక పూల, స్వాతి, భవాని, రామంచ దయాకర్, బిగుళ్ల సురేష్, వీర సుధాకర్, పల్లె దయాకర్,శ్రీనివాస్ రెడ్డి,మంద రాజు,యుగంధర్, బుచ్చిరెడ్డి,మదన్ గౌడ్, అనిల్ మహేందర్,రమేష్, గొర్రె కిరణ్, సంతోష్, నరేష్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ, డివిజన్ నాయకులు, కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టడంతో అమీనాబాద్ గ్రామంలో పండుగ వాతావరణం



**చెన్నారావుపేట, ప్రజా జ్యోతి ఏప్రిల్ 09 :** బిఆర్ఎస్ పదేళ్ల దుర్మార్గ పాలన లో గ్రామంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదని గత ప్రభుత్వంపై మండిపడ్డ గ్రామ ప్రజలు ఇచ్చిన మాట మేరకు ఇండ్లు ఇస్తున్న ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కి,స్థానిక ఎమ్మెల్యేకి జీవితాంతం రుణపడి ఉంటామని తెలియజేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు.

**ఎమ్మెల్యే మాట్లాడుతూ..** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామని, మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,భూమి ఉన్న రైతులకు రైతు భరోసా,భూమి లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా సంవత్సరానికి 12000/- రూపాయలు అందిస్తున్నామని అన్నారు గత పదేండ్ల బి.ఆర్.ఎస్.పాలనలో ఏ ఒక్క గ్రామంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తిలు కట్టుకుంటూ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లు కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా ఇస్తామని తెలియజేశారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని మాయమాటలు చెప్పి రెండుసార్లు ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు పేద ప్రజలకు ఇండ్లు మంజూరు చేయడమే కాక నేడు ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మండల నాయకులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి • రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
- మధ్య దళారులకు ధాన్యాన్ని విక్రయించి మోసపోవద్దు
- తేమ శాతం తక్కువ ఉన్న వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రలకు తీసుకురావాలి
- సన్న రకం వరి ధాన్యానికి 500 బోనస్ కల్పిస్తున్న రాష్ట్రం





**రాయపర్తి, ఏప్రిల్ 9, ప్రజాజ్యోతి :** రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం రాయపర్తి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని మాట ఇస్తే తప్పేది లేదన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నది అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్న పథకాలను అమలు చేస్తూనే ఉన్నామన్నారు. రైతన్నలు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు ఇచ్చి మోసపోవద్దన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుంది అన్నారు. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెల్లరేషన్ కార్డుదారులందరికీ ఉచిత సన్న బియ్యం పథకాన్ని అమలు చేస్తున్నమన్నారు. ధనవంతులకు దీటుగా పేద ప్రజలు కూడా సన్న బియ్యంతో వండిన అన్నాన్ని తింటున్నారు అన్నారు. యువకులకు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు రాజీవ్ యువ వికాసం ద్వారా రుణాలను మంజూరు చేయడం జరుగుతుందని అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. 200 యూనిట్ల లోపు కరెంటు ఉచితం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రెండు లక్షల వరకు రైతుల రుణాల మాఫీ, భరోసా కార్యక్రమాలను ఎన్నో అమలు చేస్తున్నామన్నారు. పాలకుర్తి నియోజకవర్గానికి 3500 మంజూరైనాయని అర్హులైన వారికి వాటిని కేటాయిస్తామన్నారు. మహిళల అభివృద్ధి కోసం వడ్డీరేందుకు ఉండాలని అందిస్తున్నామన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు. అనంతరం మండలం బురాన్ పల్లి గ్రామంలో ఐ కెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, స్థానిక తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్, ఏ పీ ఎం కిరణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, పార్టీ ముఖ్య నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హేమ్యా నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, టిపిసిసి మాజి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, మచ్చ నిలయ, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మండల, గ్రామ శాఖల అధ్యక్ష కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ • రూ.1.77 కోట్లు వడ్డీలేని రుణాల చెక్కులు పంపిణీ





**మరిపెడ, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి) :** మహిళలను కోటిశ్వరులను చేయడం మే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని, అందుకు వారి సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రు నాయక్ అన్నారు.బుధవారం మరిపెడ మండలం కేంద్రంలోని ఆడిటోరియంలో వడ్డీలేని రుణాల చెక్కులను రూ. 1.77 కోట్లు మహిళా సమాఖ్య సంఘాలకు ఎమ్మెల్యే పంపిణీ చేశాడు.అనంతరం మరిపెడ మహిళ సమాఖ్య మండల అధ్యక్షురాలు అజ్మీర వసంతశ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సామావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకే వడ్డీలేనిరుణాలుఅందజేస్తున్నామన్నారు.వంద శాతం వడ్డీ రాయితీ రుణాల పథకాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన వడ్డీని మహిళలకు చెల్లించడంతో విఫలమైందని విమర్శించారు.డోర్నకల్ నియోజక వర్గంలో రూ.8 కోట్లు వడ్డీలేని రుణాలు అందించగా,అందులో మరిపెడ మండలానికి రూ.1.33కోట్లు, చిన్నగూడూరు మండలానికి రూ.0.44 లక్షలను వడ్డీలేని రుణం కింద స్వయం సహయక సంఘాలకు అందించామన్నారు. మహిళలను ఆర్థికంగా నిలదొక్కుకునేందుకే బ్యాంకు లింకేజీ,వడ్డీలేని రుణాలు,సోలార్ ప్లాంట్లు కింద మరిపెడకు రూ.40 కోట్లు,చిన్నగూడూరుకు రూ.13 కోట్లు మహిళ పొదుపు సంఘాల సభ్యులకు అందించినట్లు తెలిపారు.అదేవిధంగా పెట్రోల్ బంకులను కూడా వారికి అందించి వారిని కోటిశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వంటికొమ్ము యుగేందర్రెడ్డి,యువనేత నూకల అభినవ్ రెడ్డి,మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరరెడ్డి,పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్, కేసముద్రమార్కెట్ వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలమల్లు,గుగులోతు రవినాయక్, మాజీ సర్పంచ్ పానుగోలు రాంలాల్, గంధసిరి అంబరీష,షేక్ అఫ్జల్,మెంచు అశోక్, గంగయ్య, డీపీఎం గడ్డం శ్రీనివాస్,ఎంపీఎం బానోతు రాములు, సీసీలురుక్మిణి, మంగమ్మ, చందులాల్, శ్రీను, నాగిరెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షులు వసంత, మంజుల, కృష్ణవేణి, వీఓఎల అధ్యక్షుడు రాంపెల్లి వెంకన్న, వెంకటయ్య, ఉపేందర్, కర్ణ, పద్మ, గీత, ఉమ, సువర్ణ, రాణి తదిరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశం



**నడికూడ, ఏప్రిల్-08 (ప్రజాజ్యోతి) :** పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి అదేశాల మేరకు ఈ నెల 27న ఎల్కతుర్తి లో నిర్వహించనున్న బి.ఆర్.ఎస్ రజతోత్సవ సభ సందర్భంగా సన్నాహక సమావేశం హుజురాబాద్ రోడ్ లోని నడికూడ,చౌటుపర్తి క్రాస్ దగ్గరలోని మారుతి గార్డెన్స్‌లో నడికూడ మండలం బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు) ఆద్వర్యంలో అన్ని గ్రామాల బి.ఆర్.ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు అనుబంధ సంఘాల నాయకుల తో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భముగా బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు) మాట్లడుతూ బి.ఆర్.ఎస్ రజతోత్సవ సభకి సంబంధించి జన సమీకరణ మరియు తదితర అంశాల పై కార్యకర్తల కి, నాయకుల కి దిశానిర్దేశం చెసి అదే విధంగా బి.ఆర్.ఎస్ రజతోత్సవ సభ నీ విజయవంతం చేయటానికి కార్యకర్తలు, నాయకుల అభిప్రాయాలు కూడా తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నందికొంద గణపతి రెడ్డి, నడికూడ మండల అబ్జర్వర్ కోరే రమేష్, సమన్వయ కమిటి సభ్యులు మేడిపల్లి శోభన్, భీముడి నాగిరెడ్డి, మచ్చ రవీందర్, చందా కుమారస్వామి,మండల యూత్ నాయకులు పోచంపల్లి రఘు,సురాబు శ్రీకాంత్, గుడికందుల శివ, దురిషెట్టి వెంకటేష్(రేవంత్),దండు సుధాకర్ మరియు వివిధ గ్రామాల అధ్యక్షకార్యదర్శులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన 66వ డివిజన్ కార్పొరేటర్



**హసన్ పర్తి, ఏప్రిల్-09(ప్రజాజ్యోతి) :** హసన్ పర్తిలో గల మహంకాళి దేవాలయ భూమిలో ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేసి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్.వీరితో మాజీ ఎంపీటీసీ పిట్టల కుమారస్వామి,అనుమండ్ల విద్యాసాగర్, పెద్దమ్మ శ్రీనివాస్, మేకల హరిశంకర్,బిజెపి హసన్పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి, జన్ను కిషన్,దికొండ బిక్షపతి, చెన్నూరి శ్రీనివాస్,సతీష్, పోతరాజు ప్రభాకర్,ఊరి పెద్దలు,వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తిపన్ను చెల్లింపుపై ఐదు శాతం రాయితీ

మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్



**తొర్రూరు, ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి :** ఆస్తి పన్ను ముందస్తుగా చెల్లించే వారికి ఐదు శాతం రాయితీ ప్రకటించినట్లు మున్సిపల్ కమిషనర్ పి శాంతి కుమార్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు ఏప్రిల్ ఒకటో తారీకు నుండి ఏప్రిల్ 31 వ తారీకు వరకు తెలంగాణ ప్రభుత్వం ఆస్తి పన్నుపై 5% పర్సెంట్ రేబిట్ ఉందని కావున తొర్రూరు పట్టణ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని అన్నారు. ఆస్తిపన్ను వసూళ్లతో ఆదాయం పెరిగితే అభివృద్ధి పనులకు నిధుల కొరత ఉండదన్నారు. కావున పట్టణ ప్రజలందరూ ఈ ఫైవ్ పర్సెంట్ రిబీట్ నూ సద్వినియోగం చేసుకోగలరని అన్నారు ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్టస్వామి, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన నన్నపునేని





**వరంగల్ తూర్పు, ఏప్రిల్ 09,ప్రజాజ్యోతి :** బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, రాబోయే రజతోత్సవ మహాసభలను పురస్కరించుకొని వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని 26వ డివిజన్‌లో ఒక విశిష్టమైన సన్నాహక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశం 26వ డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజేంద్ర చారి ఆధ్వర్యంలో నిర్వహించబడగా, వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు శ్రీ నన్నపనేని నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ గత 25 ఏళ్లుగా తెలంగాణ ప్రజల ఆశయాలకు అంకితమై పనిచేస్తోందని, పార్టీ సాధించిన విజయాలు ప్రతి కార్యకర్త గర్వపడేలా ఉన్నాయని అన్నారు. రాబోయే రజతోత్సవ మహాసభలు ప్రతిఒక్క కార్యకర్తకు పండుగలా మారాలని, ఎల్కతుర్తిలో జరిగే ఈ సభను అద్భుతంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.వేసవి ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని, సభకు హాజరయ్యే ప్రతి కార్యకర్త కోసం మజ్జిగ ప్యాకెట్లు, తాగునీరు, భోజన సదుపాయాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి సభలో పాల్గొని పార్టీ ఐక్యతను చాటాలని కోరారు.అనంతరం చలో వరంగల్ వాల్ పోస్టర్ ను కార్యకర్తలు ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగినది ఈ సమావేశంలో మాజీ ప్రజాప్రతినిధులు,మహిళా నాయకురాలు, యువజన నాయకులు, తదితర ప్రముఖులు పాల్గొన్నారు. 26వ డివిజన్ నుండి పెద్ద ఎత్తున గులాబీ కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. " భవిష్యత్ బీఆర్ఎస్‌దే %--% గులాబీ శ్రేణులు భరోసాగా ఉండాలి " అనే నినాదంతో, రాబోయే సభకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలు సంకల్పబద్ధంగా నిర్ణయించారు.

# ఆరు గ్యారంటీలు వెంటనే అమలు చేయాలి

## రావులపల్లి లో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందచేసిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు..

తుంగతుర్తి, ఏప్రిల్ 9,(ప్రజా జ్యోతి):
రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు 6గ్యారంటీలు అమలు చేయడం లో విఫల మైందని అన్నారు. బుధవారం తుంగతుర్తి మండలం



రావులపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందచేశారు..అంతకన్నా ముందు వెలుగుపల్లి, రావులపల్లి గ్రామ పార్టీ ముఖ్యుల సమావేశం లో మాట్లాడుతూ...27న వరంగల్ జరిగే రజతోత్సవ సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగానీ రాములు గౌడ్,కేతిరెడ్డి గోపాల్ రెడ్డి,మండల నాయకులు తునికి సాయిలు,గుడిపాటి వీరయ్య ,మట్టిపెల్లి కవిత గ్రామాశాఖ అధ్యక్షులు మల్లెపాక రాములు,కన్నెబోయిన ప్రసాద్,. నాయకులు సోమేశ్.వీరు, శంకర్, నాగు,యాదగిరి రెడ్డి, యాకూబ్,చింతకుంట్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి మండల కేంద్రంలో చలివేంద్రం ప్రారంభం

## ప్రారంభించిన ఎస్ఐ యాదయ్య

**చలివేంద్రం ఏర్పాటుకు సహకరించిన వెంకట్రాములు**

చింతపల్లి ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి)
చింతపల్లి మండల కేంద్రంలో బుధవారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలోని వివిఆర్ సహకారంతో ఏర్పాటు చేసిన చలివెంద్రాన్ని ఎస్ఐ యాదయ్య




ప్రారంభించారు.అయన మాట్లాడుతూ ముఖ్యంగా చలివేంద్రానికి సహకరించిన వరికుప్ప వెంట్రాములుకు ప్రశంసించాడు.మండల కేంద్రానికి నిత్యం వందల సంఖ్యలో ప్రజలు వస్తుంపోతుంటారు.ప్రజల దహనం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందయమని చింతపల్లి ఎస్ఐ యాదయ్య అన్నారు.ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోరారు.ఈ కార్యక్రమంలో కుంభం పుల్లా రెడ్డి, కుంభం శ్రీనివాస్ రెడ్డి,కార్యదర్శి మురళి, గోవింద్ రవి, వెన్నం శేఖర్, పున్నం భీమేశ్వర్, ఖలేద్, ఎర్ర జగన్, నల్ల శంకర్, ఉప్పల యాదయ్య ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# విక్రమ్ రెడ్డి కుటుంబానికి జర్నలిస్టుల ఆత్మీయ పలకరింపు

తుంగతుర్తి, ఏప్రిల్ 9,(ప్రజా జ్యోతి):
ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వెంపటి మాజీ సర్పంచ్ దాయం విక్రం రెడ్డి



కుటుంబాన్ని బుధవారం తుంగతుర్తి జర్నలిస్టులు ఆయన నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పూసపల్లి యాదగిరి, ఎండి నజీర్, శేరి సూర్య ప్రకాష్, బింగి వెంకటేశ్వర్లు, గోపగాని లింగమూర్తి, ఓరుగంటి శ్రీనివాస్, కొండగడుపుల ఎల్లయ్య, అండెం సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలను తగ్గించాలని సిపిఐ నిరసన

నాంపల్లి,ఏప్రిల్,09(ప్రజా జ్యోతి):
కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్, డిజిల్ పెట్రోల్ ధరలను తగ్గించాలని బుధవారం నాంపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా సెంటర్ వద్ద సిపిఐ



పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల సహాయ కార్యదర్శిలు ఉరిపాక వెంకటయ్య, నేతల రాజు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అనంతరం వారు మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ సిలిండర్ పై ధరను ఒకేసారి 50 రూపాయలు పెంచడం దారుణమని అన్నారు. పేద ప్రజలకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక ఇబ్బంది పడుతుంటే ఆదుకోవాల్సినటువంటి ప్రభుత్వాలు, ఇస్తానుసారంగా ధరలను పెంచుతున్నాయని అన్నారు. అధిక ధరలను అదుపు చేయలేని కేంద్ర ప్రభుత్వాలు వెంటనే గద్దె దిగాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు కోరే సత్తయ్య, దండిగా వెంకటయ్య, పల్లె సైదులు, గిరి స్వామి, కానుగుల మహేష్, బుసి పాక ప్రశాంత్, వెంకటాచారి, నేరెళ్ల సైదులు, పల్లేటి దశరథ, బుషిపాక యాదయ్య, పరిటాల రవి, కోరే అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో రైతులకు అధిక ప్రాముఖ్యత

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

## డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, పిసిసి సభ్యులు గుడిపాటి నరసయ్య

తుంగతుర్తి, ఏప్రిల్ 9,(ప్రజా జ్యోతి):
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో





కొనసాగుతున్న ప్రజా పాలనలో విద్యా, వైద్యంతో పాటు వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, పీసీసీ సభ్యులు గుడిపాటి నరసయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఆదేశానుసారం మండల పరిధిలోని బండ రామారం, మంచ తండా, అన్నారం, వెలుగుపల్లి,కొత్తగూడెం, గుడి తండా గ్రామాల్లో ఐకెపి, పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు.ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో వేల కోట్ల రైతుల రుణాలను మాఫీ చేయడం జరిగిందని తెలిపారు.

గత ప్రభుత్వం రైతుబంధు పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ రాళ్ల గుట్టలకు కూడా కోట్ల రూపాయలను రైతుబంధు పేరా ఇచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన ఘనత గత ప్రభుత్వానిదని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలనలో వ్యవసాయ శాఖ మంత్రి ప్రత్యేక నిబంధనలు రూపొందించడం జరిగిందని సాగు చేసే ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ఉంటాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని కోరారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తాలు, మట్టి పెల్లలు లేకుండా వడ్లు ఆరబెట్టుకుని తీసుకువచ్చి ప్రభుత్వం అందించే ఏ గ్రేడ్ రకం రూ.2,320 మద్దతు ధర పొందాలని సూచించారు. సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాకు అదనంగా రూ.500 బోనస్ అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ మోడేమ్ శ్రీలత, డైరెక్టర్ బిక్షం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు,తహసిల్దార్ దయానంద్, ఏపిఎం కొమ్ము రాంబాబు, ఆర్ఐ రవీందర్ రెడ్డి, సొసైటీ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు, సీసీ రామయ్య, సిఎఫ్ నర్సింగ్ రావు,,మడ్డి కృష్ణమూర్తి,జై భీమ్ జై బాపు మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్, కొండ రాజు, పెద్దబోయిన అజయ్, ప్రవీణ్ రెడ్డి,కుంచాల శ్రీనివాస్ రెడ్డి, మిట్టగడుపుల అనూక్,గుండగాని సుధాకర్, పోడేటి యాదగిరి,ఆయా గ్రామాల ఏవోలు, సంఘ బంధం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,రైతులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిట్టుబాటు ధర కోసమే కొనుగోలు కేంద్రాలు

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న

తుంగతుర్తి, ఏప్రిల్ 9,(ప్రజా జ్యోతి):
రైతుల పండించిన ధాన్యం గిట్టుబాటు ధర కల్పించేందుకు గాను ప్రభుత్వం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందని, వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న సూచించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఆదేశానుసారం బుధవారం మండల పరిధిలోని బండ రామారం, వెలుగుపల్లి, మంచ తండా,



అన్నారం, కొత్తగూడెం, గుడి తండ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల పంట రుణాలను మాఫీ చేసిందన్నారు. పెట్టుబడి కోసం రైతు భరోసా అందించడంతోపాటు సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు తాలు, మట్టి లేకుండా వడ్లు ఆరబెట్టుకొని తీసుకువచ్చి ప్రభుత్వం అందించే ఏ గ్రేట్ ధాన్యానికి రూ.2320, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2300 మద్దతు ధర పొందాలని సూచించారు. ఎండలు అధికంగా ఉన్న దృష్ట్యా రైతుల సౌకర్యార్థం ఐకెపి నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ మోడేమ్ శ్రీలత, డైరెక్టర్ బిక్షం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు,తహసిల్దార్ దయానంద్, ఏపిఎం కొమ్ము రాంబాబు, ఆర్ఐ రవీందర్ రెడ్డి, సొసైటీ సీఈవో వందనపు



వెంకటేశ్వర్లు, సీసీ రామయ్య, సి ఎఫ్ నర్సింగ్ రావు,మడ్డి కృష్ణమూర్తి,జై భీమ్ జై బాపు మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్, కొండ రాజు, పెద్దబోయిన అజయ్, ప్రవీణ్ రెడ్డి,కుంచాల శ్రీనివాస్ రెడ్డి, మిట్టగడుపుల అనూక్,గుండగాని సుధాకర్, పోడేటి యాదగిరి,ఆయా గ్రామాల ఏవోలు, సంఘ బంధం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,రైతులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఉచిత కంప్యూటర్ శిక్షణ

భువనగిరి,ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి)
భువనగిరి పట్టణంలోని జాగృతి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో,జాగృతి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బొజ్జ



సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పదవ తరగతి మరియు,ఇంటర్ అయిపోయిన విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ కోర్స్ ప్రారంభం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సమ్మర్ హాలిడేస్ ను వృధా,చేసుకోకుండా సెల్ ఫోన్ మరియు టీవీ ల,ప్రభావాన్ని తగ్గించడానికిఈ కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు. బయట ఇవే కంప్యూటర్ కోర్సులకు వేలాది రూపా యలు వసూలు చేస్తున్నారని పేద విద్యార్థులు వేల రూపాయలు ఫీజు చెల్లించలేరు కాబట్టి మేమే ఉచితంగా కంప్యూటర్ విద్య అందిస్తున్నామని అన్నారు.పదవ తరగతి మరియు,ఇంటర్, పూర్తి చేసిన నిరుపేద విద్యార్థినీ విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవడానికి,కంప్యూటర్ బేసిక్స్, డి,సీ,ఏ,పీజీ,డి,సీ,ఏ,వెబ్



డిజైనింగ్,టాలీ మొదలగు కోర్సులను ఉచితంగా అందిస్తు న్నారని తెలిపారు.అదే విధంగా,ఇంటర్ తర్వాత గల ఉన్నత విద్యావకాశాల గురించి కూడా అవగాహన కల్పిస్తామని తెలియ జేశారు. కంప్యూటర్ కోర్స్ లు పూర్తి చేసుకున్న,విద్యార్థులకు కోర్స్ కంప్లీషన్ సర్టిఫికెట్ కూడా ఉచితంగా అందిస్తామని, ఈ,ఏ,పి,సి,ఏ,టి పూర్తి అయిన వెంటనే ఎంపీసీ /బైపీసీ విద్యార్థులకు,కొత్త బ్యాచ్ మొదలు పెడతామని,ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఎన్ఎస్యుఐ జెండా.. విద్యార్థులకు అండ

- **ఎన్ఎస్యుఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఎడమ పవన్**
- **ఘనంగా ఎన్ఎస్యుఐ జాతీయ ఆవిర్భావ దినోత్సవం**
- **ఎన్ఎస్యుఐ జెండాను ఎగురవేసిన ఎడమ పవన్**

భువనగిరి, ఏప్రిల్ 9(ప్రజాజ్యోతి):
భారత జాతీయ విద్యా సంఘం,ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా,ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షులు వరుణ్ చౌదరి,ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లో,యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షుడు,నోముల తరుణ్ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని



నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి,ఎన్ ఎస్ యు ఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ఎడమ పవన్,హాజరై జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ,భారత జాతీయ విద్యా ర్థి సంఘం,ఎన్ ఎస్ యు ఐ ఎప్పుడు విద్యార్థులకు అండగా ఉంటూ విద్యార్థుల సమస్యల పైన నిరంతరం వారి సమస్యలను,పరిష్కరిం చడానికి కృషి చేస్తుందని అన్నారు.అదే విధంగా దేశంలో మతోన్మాద,శక్తులకు అవకాశం లేకుండా విద్యార్థులందరూ కూడా కులాలకు మతాలకు అతీతంగా,ఒకరికొకరితో స్నేహ పూర్వకంగా మెలగాలని అన్నారు.అలాగే ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ,ఆశయాలను నెరవేర్చే విధంగా ముందుకు సాగాలని,ప్రస్తుతం బిజెపి కేంద్ర ప్రభుత్వం దేశంలో మత రాజకీయం,చేస్తూ రాజ్యాంగ నిర్మాత అయినటువంటి బాబాసాహెబ్ అంబేద్కర్ ని కూడా,అవమానిస్తూ రాజ్యాంగాన్ని కూడా మార్చే విధంగా రాజకీయం చేస్తు న్నారని మండి పడ్డారు దీన్ని మనమందరం కూడా సంఘటితంగా,వ్యతిరే కిద్దామని తెలిపారు,ఏదైతే కాంగ్రెస్ పార్టీ జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం చేపట్టిందో అట్టి కార్యక్రమాన్ని మనమందరం కూడా ప్రజల్లోకి తీసుకుపోయే విధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ,జిల్లా కార్యదర్శి శరత్ నోముల కమల్ మల్లికార్జున్ రాకేష్,పవన్,క్రాంతి శివ మనోజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.




# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి,ఏప్రిల్ 9(ప్రజాజ్యోతి):
భువనగిరి,పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో 28 లక్షల,రూపాయల విలువ చేసే సీఎంఆర్ఎఫ్,చెక్కులను ఎమ్మెల్యే, కుంభం అనిల్ కుమార్ రెడ్డి






లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద వర్గాలను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, పేద ప్రజలు కార్పొరేట్ ఆసుపత్రులలో లక్షల రూపా యలు ఖర్చు చేయాలని దుస్థితి నెలకొందని వైద్య ఖర్చుల,నిమిత్తం లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నారని,ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే భువనగిరి నియోజకవర్గనికి చెందిన ఎటువంటి పనులైన పేద బడుగు బలహీన వర్గాల కొరకు నేను స్వయంగా ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి జరగకుండా అన్ని పనులు చేస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి తంగేళ్లపల్లి రవికుమార్,పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్,మాజీ కౌన్సిలర్లు,తంగేళ్లపల్లి శ్రీవాణి లయాక్ అహ్మద్,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండా వద్ద సుందరీకరణకు 433 గజాల స్థలం అందజేత

కోదాడ టౌన్, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి):
కోదాడ పట్టణంలోని వాయల సింగారం రోడ్డు( ఐ వి ఓ రోడ్డు)లో ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 100 అడుగుల జాతీయ జెండా నిర్మాణానికి దాత కత్తి భగత్ 101 అడుగుల స్థలాన్ని ఎనిమిది నెలల క్రితం







నిర్మాణ సమయంలో అందజేశారు. కాగా బుధవారం జాతీయ జెండా చుట్టూ సుందరీకరణకు అవసరమయ్యే మరో 433 గజాల స్థలాన్ని కూడా ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ (ఐ వి ఓ) బాధ్యులకు అందజేసి తనలో ఉన్న దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా దాత భగత్ ను ఐ వి వో బాధ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుండా మధుసూదన్ రావు, పాట్రన్ డాక్టర్ జగని ప్రసాద్, కోశాధికారి వెంకన్న, యూత్ వింగ్ ప్రెసిడెంట్ సేకు శ్రీనివాసరావు, పిఆర్వో సేకు రమేష్, సెక్రటరీ సెంట్రల్ గోవిందు నవీన్, కోఆర్డినేటర్ బెలిదే భరత్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ రహీం తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### – మల్లూత్మెద సొసైటీ అధ్యక్షుడు దుందిగల్ల నర్సింలు



**నాగిరెడ్డిపేట్ ఏప్రిల్9(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని మాల్తుమ్మెద ప్రాథమిక సహకార సంఘం పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ అధ్యక్షులు దుందిగల్ల నర్సింలు అన్నారు.బుధవారం సొసైటీపరిధిలోని లింగంపల్లి గోలిలింగాల,మల్తూమ్మెద గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను తూకం వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యంను దళారులకు అమ్మకుండా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి, అమ్మి మోసపోవద్దని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో సీఈఓ సందీప్ కుమార్ డైరెక్టర్ లు గుర్రాల సిద్దయ్య,రాం కిష్టయ్య నాయకులు నరేష్,రాజిరెడ్డి ఆయా గ్రామాల రైతులు తదితరులు. పాల్గొన్నారు.

## గాంధారిలో కల్తీకల్లు కలకలం

- అస్వస్థకు గురైన కల్తీ కల్లు బాధితులు
- ఆస్పత్రికి పాలైన కల్తీకల్లు ప్రియులు
- వింతగా ప్రవర్తిస్తున్న కల్తీ కల్లు బాధితులు
- లబోదిబో మంటున్న ప్రజలు
- కల్తీ కల్లుపై ఉక్కు పాదం మోపేందుకు సిద్ధమైన అధికారులు



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 9.** కామారెడ్డి జిల్లాలో మరోసారి కల్తీ కల్లు కలకలం చోటు చేసుకుంది. జిల్లాలోని గాంధారి మండలం గౌరారం గ్రామంలో మంగళవారం గ్రామస్తులు కొందరు కల్తీ కళ్ళు సేవించారు. వారిలో సుమారు 6 పదులకు మించి కల్తీ కల్లు సేవించి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితుల సంఖ్య బుధవారం సైతం గణనీయంగా పెరిగింది. కల్తీ కల్లు బాధితులు అస్వస్థకు గురికావడమే కాకుండా ఎప్పుడు లేని విధంగా వింత చేష్టలు చేస్తూ ప్రవర్తించడంతో వారి కుటుంబాలు ఆందోళనలో పడ్డాయి. వారిని బాన్సువాడ, నిజామాబాద్, ఆస్పత్రులలో చికిత్సలు పొందుతున్నారు. వీరిలో కొంతమంది పరిస్థితి ఆందోళనకరంగా ఉందని సమాచారం. జిల్లాలో ఇప్పటికే కల్తీకల్లు పై సివిల్ పోలీసులు సైతం దృష్టి సారించారు. కల్తీ కల్లు తాగి అనారోగ్యం పాలవుతున్న ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. జిల్లాలో ఇప్పటికే కొన్ని గ్రామాల్లో అనుమతులు లేని, లైసెన్స్ పొందని కల్లు దుకాణాలు నడిపిస్తున్నారని, కల్తీ కల్లు వ్యవహారాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## 'సాంస్కృతిక విప్లవ కేతనం' కానూరి వెంకటేశ్వరరావు

### – ఏప్రిల్ 10 కానూరి వెంకటేశ్వరరావు 10వ వర్ధంతి – జెజెసిపి బాబూరావు రీసెర్చ్ స్కాలర్





**రామారెడ్డి ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి)** తెలుగు నేలలో సాంస్కృతిక రంగంలో ఎన్నటికీ చెరగని తనదైన ముద్ర వేసిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకులు కానూరి వెంకటేశ్వరరావు 1916 లో కృష్ణా జిల్లా గుడివాడ తాలూకా కోడూరు గ్రామంలో పేద రైతు కుటుంబంలో మాణిక్యమ్మ, సిద్దయ్య దంపతులకు జన్మించారు. ఆయన చిన్ననాటి నుండి జానపద కళారూపాలపై ముఖ్యంగా భజనలు, బుర్రకథ, పాట, పౌరాణిక నాటకాలు మరియు పద్యాలు మొదలైన వాటి పట్ల ఆయన ప్రత్యేక ఆసక్తిని పెంచుకొని సాంస్కృతిక కళాకారునిగా ఎదిగారు. నిర్బంధం ఉన్న కాలంలో ఆయన అజ్ఞాత జీవితాన్ని అనుభవించారు.

**కానూరి వెంకటేశ్వరరావు 1956 లో...!**

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు తాలూకా ఘనపురం గ్రామానికి వలస వెళ్లి వ్యవసాయ జీవితాన్ని ప్రారంభించారు. 1960 – 1970 కాలంలో ఆయన 'ప్రగతి బాగోతం' అనే నాటకాన్ని రాసి పల్లెల్లో విస్తృతంగా ప్రదర్శించారు. 1968 నుంచి ఆయన క్రమంగా విప్లవపథం వైపు పయనించారు. కానూరి వెంకటేశ్వరరావు 1970 లో విప్లవ రచయితల సంఘం (విరసం) లో చేరి సాంస్కృతిక సేనానిగా పనిచేశారు. బుర్రకథలు, నాటికలు, నాటకాలు మొదలైన కళారూపాలను ఆయన విప్లవ రచయితల సంఘం సభ్యులకు నేర్పారు. 1974లో జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ సహకారంతో కానూరి వెంకటేశ్వరరావు 'అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య'ను స్థాపించి ఆ సంస్థ ద్వారా 'సాంస్కృతిక విప్లవాన్ని సృష్టించాడు' అని చెప్పవచ్చు.

**కానూరి వెంకటేశ్వరరావు 1940 వ దశకంలో..!**

కమ్యూనిస్టు ఉద్యమ ప్రభావానికి లోనయ్యారు. 1943 లో కోడూరులో పున్నయ్య దళం ప్రదర్శించిన కష్టజీవి అనే బుర్రకథ ప్రభావంతో ఆయన ప్రజానాట్యమండలి సాంస్కృతిక సంస్థ నిర్వహించే ప్రదర్శనల పట్ల ఆకర్షితులయ్యారు. 1944 లో విజయవాడలో నిర్వహించిన ప్రజా నాట్యమండలి బుర్రకథ శిక్షణ శిబిరం ద్వారా ఆయన బుర్రకథ కళాకారునిగా రంగప్రవేశం చేసి బుర్రకథల ద్వారా అనేక ఉద్యమాలకు ఊపిరి పోశారు. కానూరి వెంకటేశ్వరరావు 1945 లో ప్రజానాట్య మండలిలో చేరి 1950 వరకు క్రియాశీలకంగా పనిచేశారు. 1946 లో తెలంగాణ సాయుధ పోరాటానికి మద్దతుగా ఆయన అనేక కళా ప్రదర్శనలు నిర్వహించారు. కమ్యూనిస్టు పార్టీపై తీవ్ర

**కానూరి వెంకటేశ్వరరావు బుర్రకథకి...!**

విస్తృత ప్రాచుర్యాన్ని తీసుకువచ్చి సాంస్కృతిక రంగంలో సరికొత్త చరిత్రని సృష్టించారు. ఉద్యమ లక్ష్య సాధన కోసం ఆయన 'బుర్రకథ'ని విరివిగా ఉపయోగించారు. ఝాన్సీ లక్ష్మీబాయి, భగత్‌సింగ్ చరిత్రలను ఆయన బుర్రకథలుగా మలిచారు. అలాగే జార్జిరెడ్డి, విప్లవ సింహం రామనర్సయ్య, కాచనపల్లి అమరవీరుల రక్తగానం, నెల్లిమర్ల కార్మికుల పోరాట బుర్రకథలు ఆయన రాశారు. అలాగే యక్షగానాలు, ఒగ్గు కథలు, హరికథ, చిందు భాగవతం మరియు పిట్టలదొర మొదలైన ఎన్నో రకాల కళారూపాలను ప్రజలను చైతన్యపరచడానికి ఆయన ప్రదర్శించారు. ప్రజానాట్యమండలి బుర్రకథ దళంలో కలిసి కానూరి వెంకటేశ్వరరావు ఎన్నో ప్రదర్శనలిచ్చారు. బుర్రకథలో హాస్యం చెప్పటంలో ఆయన సమయస్ఫూర్తి అనన్యసామాన్యం.

**వ్యంగ్యాన్ని మేళవించి..!**

వర్తమాన రాజకీయాలపై కానూరి వెంకటేశ్వరరావు రాసిన పాటలు ఎంతో ఖ్యాతి గడించాయి. ఆయన వ్యంగ్య రచయితగాను కూడా కీర్తించబడి బహుళ ప్రచారం పొందారు. పాటలు, గేయరూపకాలు, నాటకాలు, నాటికలు రాయడం, పాడడం, శిక్షణ ఇవ్వడంలోనూ ఆయనకు మరెవ్వరూ సాటి రారు. ఆ రకంగా ఆయన ఎందరికో కళారంగపు మెలకువలు నేర్పి సాంస్కృతిక వారసత్వానికి వారధిగా నిలిచారు. ప్రఖ్యాత గాయకులుగా గుర్తింపు పొందిన అరుణోదయ రామారావు, విమలక్కలు ఆయన శిక్షణలో ఉత్తమ కళాకారులుగా రూపుదిద్దుకోవడం గమనార్హం.

**కానూరి వెంకటేశ్వరరావు 'కథకాని కథ' అంటూ..!**

తన జీవిత చరిత్రను తానే స్వయంగా రాసుకున్నారు. ఆయన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్యతో పాటు విభిన్న సాంస్కృతిక సంఘాలలో సమాంతరంగా కొనసాగారు. తెలంగాణ సాయుధ పోరాటంలో సాంస్కృతిక కార్యకర్తగా జీవితాన్ని ఆరంభించి ఏడు దశాబ్దాల పాటు సాంస్కృతికోద్యమానికి సేవలు చేసి 'కానూరి తాత'గా పేరు పొందిన కమ్యూనిస్ట్ కురువృద్ధుడు కానూరి వెంకటేశ్వరరావు ఎంతోమంది కళాకారులకు వురుడు పోసి తన అనుభవాలను రంగరించి మూడు తరాలకు పంచి 2015 ఏప్రిల్ 10 నాడు తన 99 వ ఏట ఖమ్మంలోని సి.పి.ఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో మరణించారు. నేడు ఆయన లేని లోటు సాంస్కృతిక రంగంలో చాలా స్పష్టంగా కనిపిస్తుంది.

**కానూరి వెంకటేశ్వరరావు తన ప్రజా...!**

జీవితకాలపు ప్రారంభం నుండి తుది శ్వాస దాకా సాంస్కృతిక రంగంలో ప్రజా కళాకారుడుగా అంకితభావంతో కొనసాగారు. చేతిలో కర్ర, చంకలో సంచి, భుజాన దోవతి తప్ప ఆయన తనకంటూ ప్రత్యేకంగా ఏమి మిగుల్చుకోకుండా కేవలం సంచిలో 'కళా సాహిత్యం' మాత్రమే కలిగి ఉండడం అతి సామాన్య మరియు నిరాడంబర జీవితానికి అద్దం పడుతుంది. ఆయన విప్లవ సాంస్కృతిక జీవితం మొత్తం న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయం లోనే సాదాసీదాగా గడిచిపోవడం చాలా అరుదైన విషయం. ఆయన స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ ని నిరాకరించారు. అతి నిరాడంబర జీవితాన్ని గడిపిన కానూరి వెంకటేశ్వరరావు విప్లవ సాంస్కృతిక రంగంలో నిఖార్సైన కార్యకర్తగా జీవించి ఎందరికో మార్గదర్శిగా నిలిచారు. అంతిమంగా ఆయన జీవితం నుండి భావితరాలు ముఖ్యంగా కమ్యూనిస్ట్ సమాజ స్వాప్నికులు నేర్చుకొని ఆచరించాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయి.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవం





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 9.** కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండల కేంద్రంలోని వాణి విద్యాలయ హైస్కూల్ లో పాఠశాల ఆవరణంలో ఘనంగా పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఉప్పునూతల శ్యామ్ రాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాఠశాల చైర్మన్, ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఉప్పునూతల నాగరాజ్ గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వివిధ క్రీడల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భారత పౌరులని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా పాల్గొని శారీర, మానసిక ఆనందాన్ని పొందాలని అన్నారు. విద్యార్థులు చదువులో, క్రీడల్లో బాగా రాణించి తల్లిదండ్రులకు, తమ పాఠశాలకు, గ్రామానికి, మన రాష్ట్రానికి, తద్వారా మన దేశానికి పేరు తీసుకురావాలని అన్నారు. ప్రతి విద్యార్థి తమకు సాధ్యమైనంత మేరకు సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్యామ్ రాజ్, వైస్ ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమం అనంతరం ప్రముఖ మెజీషియన్ సంతోష్ తన మ్యాజిక్ కార్యక్రమంతో పిల్లలని, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను అలరించారు. నర్సరీ విద్యార్థుల నుండి మొదలు అన్ని తరగతుల విద్యార్థిని, విద్యార్థులు వివిధ సినిమా, ఫోక్ పాటలపై డాన్స్ లు చేసి అందర్నీ అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్, ట్రస్మా రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ నాగరాజ్ గౌడ్ ఉప్పునూతల, పాఠశాల గౌరవ అధ్యక్షురాలు లక్ష్మమ్మ, పాఠశాల ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ శ్యామ్ రాజ్, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఉప్పునూతల శ్రీదేవి, పాఠశాల డైరెక్టర్ నిశాంత్, ఇంచార్జ్ రవికిరణ్, పాఠశాల ఉపాధ్యాయులు ప్రవంతి, సంధ్యా, స్వప్న, మహేశ్వరి, నిహారిక, మమత, రజిత, మౌనిక, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ డంపింగ్ యార్డులో ప్రారంభమైన బయో మైనింగ్ మిషన్

- ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసేందుకే ఈ బయో మైనింగ్ మిషన్
- చెత్త బండి వచ్చినప్పుడు తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా ఇవ్వాలని విజ్ఞప్తి
- దీని వల్ల పర్యావరణ కాలుష్యాన్ని అడ్డుకోవడమే కాకుండా పరిసరాలు కూడా శుభ్రంగా ఉంటాయి
- కామారెడ్డి పట్టణ ప్రజలకు శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి









**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 9.** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని క్యాసంపల్లి డంపింగ్ యార్డులో నూతనంగా బయో మైనింగ్ మిషన్ ప్రారంభించినట్టు కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ డంపింగ్ యార్డులో నూతనంగా ప్రారంభమైన బయో మైనింగ్ మిషన్ ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసి వాటిని భూమిలో, వ్యర్థాలలో కలిసి పోకుండా మళ్లీ పునర్వినియోగంలోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నామని, కాబట్టి కామారెడ్డి పట్టణ ప్రజలు చెత్త బండి వచ్చినప్పుడు తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీని వల్ల పర్యావరణ కాలుష్యాన్ని అడ్డుకోవడమే కాకుండా పరిసరాలు కూడా శుభ్రంగా ఉంటాయని అన్నారు. బాధ్యతా యుతమైన కామారెడ్డి పట్టణ ప్రజలుగా ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర



**కామారెడ్డి రూరల్ (ప్రజా జ్యోతి ఏప్రిల్ 09.** కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కామారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు."జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్" కార్యక్రమాన్ని ప్రతిజ్ఞ బూని గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి ప్రజలను చైతన్యవంతం చేస్తూ గాంధేయ మార్గంలో ఈకార్యక్రమము చేపట్టమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిమ్మ మోహన్ రెడ్డి.కొలిమి భీమ్ రెడ్డి. రాజా గౌడ్. భీమనిబాల రాజ్. శంకర్ గౌడ్. తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కార్మికుల శ్రమతో ప్రతినెలా రికార్డు



**రాజంపేట ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రానికి చెందిన కేకేదారు మచ్చ భాస్కర్, దేశాయ్ బీడీ కంపెనీ తరఫున ప్రతి నెల బీడీ కంటే ఎక్కువగా తెచ్చినందుకు గాను గౌరవించబడ్డారు. ఈ సందర్భంగా ఆర్ఎం మేనేజర్ గారి చేతుల మీదుగా గిఫ్ట్ ను అందుకున్నారు. మచ్చ భాస్కర్ మాట్లాడుతూ, ఇది పూర్తిగా బీడీ కార్మికుల కష్టమే. వారు నిబద్ధతతో పని చేసినందువల్లే ఈ స్థాయికి చేరగలిగాం అని తెలిపారు. ఈ కార్యక్రమానికి బీడీ కంపెనీ ప్రతినిధులు, ఇతర కేకేదారులు, గ్రామస్తులు హాజరయ్యారు. కార్మికుల పట్టుదలతో కంపెనీ అమ్మకాల్లో ముందంజ వేస్తుందని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.

## షాడో సీఎం అనడం సిగ్గుచేటు

### – కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి



**రామారెడ్డి ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి)** ఇటీవల తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా నియమితులైన నటరాజన్ మీనన్ బాధ్యత స్వీకరించిన తర్వాత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలకు ధైర్యం రావడం అదేవిధంగా ప్రతిపక్ష పార్టీలకు ఆమె పనితీరు చూసి వారికి కాంగ్రెస్ పార్టీకి ఒక ఉత్తేజమైన నాయకురాలు రావడం వలన ప్రతిపక్ష పార్టీలు నివ్వెరపోతున్నాయి. ఎందుకనగా కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు తిరిగి అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వస్తుంది అప్పుడు మేము ఏం చేయలేక పోతాం అని ఒక భయన్లో ఉన్నారు.తెలంగాణలో కంచర్ల భూముల విషయం సమీక్ష సమావేశం నిర్వహిస్తుంటే వీరు గగ్గోలు పెట్టి బిజెపి అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ షాడో సీఎం అని విమర్శించడం సిగ్గుచేటు ఇకపైన నటరాజన్ మీనా పై విమర్శిస్తే ఊరుకునేది లేదు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గిరెడ్డి మహేందర్ రెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

## తాసీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డు ఎక్కడ..?




**రామారెడ్డి ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2005, బోర్డు లేకపోవడంతో ఏంటని పలువురు సందేహం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆర్టీఐ యాక్ట్ ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం సూచిక బోర్డు ను కచ్చితంగా పెట్టాల్సిందే..? అలాంటిది ఈ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డు లేకపోవడం కారణం ఏంటిది. అధికారుల నిర్లక్ష్యమా.? లేక అధికారులు ఎప్పటికప్పుడు బదిలీ అవుతున్న కారణమా? ఏది ఏమైనప్పటికీ ఎవరి బాధ్యతలో వారికి ఉంటాయి కనుక ఈ కార్యాలయంలో కచ్చితంగా బోర్డు ఏర్పాటు చేయాల్సిందిగా ఆర్టీఐ యాక్ట్ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత. రాజ్యాంగ బద్ధంగా పరిపాలన కొనసాగుతున్న క్రమంలో ఆ ఫలితాలు క్షేత్ర స్థాయిలో భారత ప్రజానీకానికి చేరుతున్నాయా లేదా...!అనే విషయాన్ని తెలుసుకుని ప్రభుత్వాల పట్ల ప్రజలల్లో విశ్వసనీయతను కోల్పోకుండదనే నేపథ్యంలో పాలనా పరమైన పూర్తి సమాచారం ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సమాచార హక్కు చట్టాన్ని రూపొందించడం జరిగింది. అందులో భాగంగానే దేశ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తప్పనిసరిగా సమాచార హక్కు చట్టం నకు సంబంధించిన సూచన పట్టిక ఉండాలని ప్రభుత్వం ఉత్తర్వులు కూడా ఇచ్చింది. కాని ప్రస్తుతం ఆ యొక్క సమాచార హక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతూ పలు ప్రభుత్వ కార్యాలయాలు అందులో ఉండే ప్రభుత్వ అధికారులు ఆ యొక్క చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారు.అందులో భాగంగానే రామారెడ్డి మండల కేంద్రంలోని తహశీల్దార్ %c% ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ కమ్ జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ సమాచార హక్కు చట్టానికి చెందిన సూచన పట్టిక లేకపోవడం పట్ల పలు సందేహాలు కలుగుతున్నాయి అనే అభిప్రాయాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికార యంత్రం స్పందించి సమాచారకు హక్కు చట్టం సూచిక బోర్డును ఏర్పాటు చేయవలసిందిగా కోరడమైనది.

## శివాయిపల్లిలో సీసీ బెడ్డు ప్రారంభం

### – ఎమ్మెల్యే కాటిపల్లి రమణ రెడ్డి శుభారంభం





**రాజంపేట ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని శివాయిపల్లి గ్రామంలో బుధవారం రెడ్డి సంఘం సభ్యుల ఆహ్వానం పై సీసీ బెడ్డు ప్రారంభోత్సవ పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామంలోని రెడ్డి కళ్యాణ మండపంలోని భోజన శాలలో నిర్మించిన ఈ కార్యక్రమంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి పాల్గొన్నారు. గ్రామస్తులతో కలిసి పూజలు నిర్వహించిన ఆయన, సీసీ బెడ్డును ప్రారంభించి అభివృద్ధికి శుభారంభం పలికారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం సభ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి, మండల బీజేపీ కార్యకర్తలు, రెడ్డి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్గొండ పరిధిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**రాజంపేట ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)** ఆర్గొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని బుధవారం కొండాపూర్, ఎల్లారెడ్డిపల్లి, గుండారం, సిద్దాపూర్, సంతాయిపేట గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంఘం అధ్యక్షులు కంది శివ రాములు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శృతి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మయ్య, మానిటరింగ్ అధికారి మసియోద్దీన్, డైరెక్టర్లు మధుకర్ మాలి, చిన్న సాయిలు, దర్శనం సాయిలు రెడ్డి, సదాశివనగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాల్ రాజు, సాయిగౌడ్, పంచాయత్ కార్యదర్శి చంద్రశేఖర్, మాజీ సర్పంచులు లక్ష్మణ్, సత్తయ్య, సొసైటీ కార్యదర్శి సాయిలు తదితరులు పాల్గొన్నారు. సిబ్బంది, రైతు సోదరులు కూడా ఈ కార్యక్రమంలో సందడి చేశారు.

# బసవేశ్వర స్వామి జయంతిని అధికారికంగా నిర్వహించాలి

వీర శైవ సమాజం నేత శివప్ప

సిద్దిపేట ప్రజాజ్యోతి: ఈ నెల 30న వీర శైవ సమాజం ఆరాధ్య దైవం బసవేశ్వర స్వామి జయంతి నిర్వహిస్తున్నట్లు నిర్వహుకులు శివప్ప తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన




మీడియా సమావేశంలో వీరశైవ సమాజం నాయకులు మాట్లాడారు. బసవేశ్వర స్వామి జయంతి సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేసి ఆయన జయంతి నీ అధికారికంగా జరపాలని కోరారు. బసవేశ్వర స్వామి జయంతి నీ కుల మత సంబంధం లేకుండా అందరూ పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. గత ప్రభుత్వంలో ఆయన జయంతి నీ గత ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల బద్రప్ప, ప్రశాంత్, కర్నె నాగరాజు, బావుపల్లి యాదగిరి, గందే శివకుమార్, బావుపల్లి వీరేశం, గరుగుపల్లి పల్లి రాజమౌళి, శంకరశెట్టి శివలింగం, బద్రి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన గంగాపూర్ మాజీ సొసైటీ చైర్మన్ ములకల కనకరాజ్

చిన్నకోడూర్, ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి): మండల పరిధి రామునిపట్ల గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు .ఈ సందర్భంగా గంగాపూర్ మాజీ సొసైటీ చైర్మన్



ములకల కనకరాజ్ మాట్లాడుతూ రైతులు వడ్లు ఎండబోసి ఆరబోసిన వడ్లను కొనుగోలు కేంద్రంలోనే అమ్మాలి దళారులను నమ్మి మోసపోవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కుమార్ ,మాజీ వార్డు సభ్యులు శంకర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**సిద్దిపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, అజ్జు యాదవ్**

చిన్నకోడూర్, ఏప్రిల్ 9(ప్రజా జ్యోతి): మండల పరిధి చెర్లఅంకిరెడ్డిపల్లి గ్రామంలో గంగాపూర్ సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు సెంటర్ సొసైటీ చైర్మన్ ముల్కల కనకరాజ్, సిద్దిపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్ తో కలిసి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని,రైతులు దళారుల చేతుల్లో మోసపోవద్దని అన్నారు.పచ్చి వడ్ల పేరుతో మండల వద్దనే అమ్ముకునే ప్రయత్నం చేయొద్దని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్, మాజీ ఎంపీటీసీ గంగా సరిత పర్శరాములు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజు యాదవ్, అగ్రికల్చర్ ఏఈఓ శిరీష,పంచాయతీ కార్యదర్శి గీతాంజలి, మండల కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్,హమాలి సంఘం అధ్యక్షులు బాలయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## పండించిన ప్రతి గింజలు కొనుగోలు చేస్తాం

పాలమాకుల పిఏసిఎస్ చైర్మన్ ఎల్లంకి మైపాల్ రెడ్డి

నంగునూరు( ప్రజా జ్యోతి)
మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఆదేశానుసారం బుధవారం రోజు పిఏసిఎస్ పాలమాకుల సంఘం ఆధ్వర్యంలో బద్దిపడగ,దర్గపల్లి,జేపీతండా,నాగరాజుపల్లి, ఖానాపూర్,మైసంపల్లి గ్రామాల్లో పిఏసిఎస్ చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎల్లంకి మైపాల్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రేడ్ మొదటి రకంకుధర2320 /.రూపాయలు గాను ,సాధారణ రకం కు 2300 గాను నిర్ణయించారు. అదనంగా సన్న రకం ధాన్యం కు 500 రూపాయలు చెల్లించటం జరుగుతుంది అని అన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారుల కుఅమ్మకుండా కొనుగులు సెంటర్ కు తీసుకు వచ్చి మద్దతు ధర పొందాలి అని సూచించారు.ప్రస్తుత పరిస్థితుల్లో పంట పొలాలు నీరు అందక ఎండిపోతున్న తరుణంలో గౌరవ మాజీ మంత్రివర్యులు హరీశ్ రావు గారి చొరవతో రంగనాయక సాగర్ నుండి కాళేశ్వరం జలాలు విడుదల చేయడంతో రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకున్న హరీషన్నకు ఈ సందర్భంగా రైతులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు సాదుల చంద్రమౌళి, గూగులోత్ జు%శీ%లాల్ మరియు పెంబర్ల నర్సింలు ఆయా గ్రామాల ఏ.ఈ. ఓ లు, కార్యదర్శులు సంఘం సిబ్బంది ,రైతులు, పాల్గొన్నారు.



# రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

– డిసిసి అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి
– తిగుల్‌లో జై బాపు..జైభీమ్..జై సంవిధాన్
– కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం
– అంబేద్కర్ సాక్షిగా ప్రతిజ్ఞ చేసిన నాయకులు, గ్రామస్తులు

జగదేవపూర్:ఏప్రిల్ 09(ప్రజాజ్యోతి)
రాజ్యాంగ పరిరక్షణ కోసం ఐక్యమత్యంగా అందరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని , పేదలకు సంక్షేమానికి



కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో జై బాపు.. జై భీమ్. జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీగా బయలు దేరారు. గ్రామంలో కాలనీల వెంట ర్యాలీగా వెళ్లూతూ మహనీయుల జీవిత చరిత్రపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రిజర్వేషన్ లు ఎత్తివేయాలని కుట్ర చేస్తుందని, అలాగే రాజ్యాంగం మార్చాలని చూస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగ పరిరక్షణ కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం జై బాపు..జై బీమ్..జై సంవిధాన్ కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. అందరూ ఐక్యమత్యంగా రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు పోరాటం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసమే పని చేస్తుందని, ప్రజా పాలన కాంగ్రెస్ లక్ష్యమన్నారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రాయితీపై గ్యాస్, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. పేదలు ఎవరూ కూడా నిరాశ చెందవద్దని అర్హులైన వారందరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. పదేళ్లు సీఎంగా పనిచేసిన కేసీఆర్ నేడు గజ్వేల్ కు ఎమ్మెల్యేగా ఉండి ఫాంహౌస్ కు పరిమితం అయ్యారని, జనంలోకి వచ్చి గజ్వేల్ ప్రజల సమస్యలు



పట్టించుకోవాలని డిమాండ్ చేశారు.

### మల్లమ్మ రందీ పడకు...

మల్లమ్మ రందీ పడకు..హస్తం పేదల నేస్తం..నీకు ఇందిరమ్మ ఇళ్లు ఇందిరమ్మ రాజ్యం ఇస్తుందని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్షారెడ్డి తిగుల్ గ్రామంలో ఎస్సీ కాలనీలో గుడిసెలో ఉంటున్న మల్లమ్మకు భరోసా ఇచ్చింది. ఎస్సీ కాలనీలో ర్యాలీగా వెళ్లుతున్న క్రమంలో మల్లమ్మ ఆంక్షారెడ్డికి ఇదే నా గుడిసె..నాకు ఇందిరమ్మ ఇల్లు ఇయ్యాలి అంటూ వేడుకోగా మల్లమ్మను ఆంక్షారెడ్డి అక్కున చేర్చుకుని ముచ్చటిస్తూ ముందుకు సాగింది. తమ గోడును విని కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చింది. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు మంజుల మహేందర్ రెడ్డి, మహేష్ యాదవ్, మల్లేశం, మహేందర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రవి, శ్రీనివాస్ రెడ్డి, మునీర్, భాస్కర్ రెడ్డి, నాయకులు ఐలయ్య, మనోజ్, లోకేష్, కరుణాకర్, నర్సింహ్మారెడ్డి, ఎల్లారెడ్డి, జనార్ధన్ రెడ్డి, మల్లేశం, శ్రీరాంరెడ్డి, నితీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి
దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

తొగుట ఏప్రిల్09 (ప్రజా జ్యోతి )
రైతులు ఐకెపి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు.



బుధవారం మీరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో సన్న ధాన్యం మరియు దొడ్డి ధాన్యాన్ని విక్రయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా గ్రామంలో ఉన్న కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించుకోవాలని వారు సూచించారు. ఏ గ్రేడు 2320 సాధారణం 2300 రూ ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సన్న వరి ధాన్యానికి అదనంగా క్వింటాలకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఐకెపి కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాలను కల్పించాలని ఆయన తెలిపారు నీరు నీడ తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఉదయశ్రీ



,ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఏపిఎం డాకయ్య, ఏఈఓ రేఖ, పంచాయతీ కార్యదర్శి తులసి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పోలీసు రాజులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ, సుకురి లింగం, దుర్గారెడ్డి , మైసయ్య యాదగిరి %జశీు% సత్తిరెడ్డి, దేవిక , రెకా, తదితరులు పాల్గొన్నారు.
రైతులకు త్వరలోనే సాగునీరు అందించడం జరుగుతుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి రైతులకు తెలిపారు .మాకు జర మరో పంట కైనా నీరు కావాలని రైతులు ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. నెల రోజుల్లోపు పైప్ లైన్ ద్వారా నీరును రైతుల పంట పొలాలకు అందిస్తామని హామీ ఇచ్చారు. వెంటనే అధికారతో మాట్లాడి పనులు పూర్తి చేస్తానన్నారు.

## పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలి..

**సిపిఎం శాఖ కార్యదర్శి కొండం సంజీవ్ కుమార్**

సిద్దిపేట ప్రజాజ్యోతి: కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని పేదల మీద భారం మోపే పద్ధతిని మానుకోవాలని. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులతో కుటుంబాలు పోషించుకోలేక ఇబ్బంది పడుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ పైన 50 రూపాయలు పెంచడం దుర్మార్గమైన చర్య అని పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకొని పేదలపై బారాలను తగ్గించాలని డిమాండ్ చేశారు. మరో ప్రక్క రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి వంట గ్యాస్ పై సబ్సిడీ నీ అన్ని కుటుంబాలకు వర్తింపచేయడం లేదని సబ్సిడీని పేదలందరికీ వర్తించే విధంగా చర్యలు తీసుకొని కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను తగ్గించే విధంగా కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వం పేదలపై భారాలు మోపే ప్రజా వ్యతిరేక విధానాల పై సిపిఎం పార్టీ నిర్వహించే పోరాటాల్లో ప్రజలంతా కలిసి రావాలని సంఘటితమై పోరాడాలనిఅన్నారు.

## కాలేశ్వరం దారి.. బోరు మోటర్ చోరీ

నర్సాపూర్ (ప్రజాజ్యోతి)
వ్యవసాయ పంట పొలాల్లో పంటలకు నీరు తడులందించేందుకు అమర్చుకున్న 5హెచ్పి సామర్థ్యం గల మోటర్'ను గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు.మోటర్ చోరీకి గురవడంతో దిక్కుతోచని స్థితిలో రైతన్న ఆందోళన వ్యక్తం చేశాడు.వివరాలు ఇలా ఉన్నాయి.. మండల





పరిధిలోని ఖాజీపేట,రామ్ సింగ్ తాండకు చెందిన మాగ్య నాయక్ సుమారు 15 వేల రూపాయలు ఖర్చుచేసి 5హెచ్ పి సామర్థ్యం గల మోటర్'ను నాలుగు నెలల క్రితం కొనుగోలు చేశాడు.తన పంట పొలానికి నీరు అందించేందుకు కాలేశ్వరంలోని వర్షపు నీటి సహాయంతో పంటకు నీరు అందించ సాగాడు.ఈ క్రమంలో మంగళవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు మోటార్'ను దొంగలించడంతో పంటకు నిరందించే మార్గం కానరాక బోరున విలపించాడు.దీంతో తన మూడు ఎకరాల పంట ఎండిపోతుందేమోనని ఆవేదన వ్యక్తం చేశాడు.

## నూతన "ఎస్ఆర్ కన్వెన్షన్" ఫంక్షన్ హాల్ ప్రారంభం

ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

నర్సాపూర్ (ప్రజాజ్యోతి):
నర్సాపూర్ పట్టణ పరిధిలోని బి.వి.ఆర్.ఐ.టి కళాశాల సమీపాన నూతనంగా



నిర్మించిన "ఎస్ఆర్ కన్వెన్షన్" ఫంక్షన్ హాల్'ను బుధవారం ఘనంగా ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఫంక్షన్ హాల్ యజమాని కట్ట సంతోష్,రమిత దంపతులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంత ఎదిగిన ఒదిగి ఉండాలన్నదే సంస్కారం, అదేవిధంగా కన్నవారి ఆశీస్సులతో ఏదైనా సాధించేందుకు నిదర్శనం అని అందుకు తల్లి గారైన కట్ట ప్రమీలను సింహాసనంపై కూర్చోబెట్టాలని ఆయన్ని అభినందించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, మన్సూర్,పంబాల బిక్షపతి తదితర నాయకులతోపాటు,ఎస్ఆర్ కన్వెన్షన్ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యానికి కేరాఫ్.. కేఏకే

**వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి**

**హాస్పిటల్ ఎదుట ఆందోళనకు దిగిన బంధువులు**

**ప్రాణం ఖరీదు 4.5లక్షలు - "కేఏకే" యాజమాన్యం**

నర్సాపూర్ (ప్రజాజ్యోతి)ం
పట్టణంలోని కేఏకే హాస్పిటల్ నిర్లక్ష్యానికి కేరాఫ్'గా మారింది.వైద్యుల నిర్లక్ష్యానికి ఓ నిండు ప్రాణం బలిగుంది.వివరాలు ఇలా ఉన్నాయి.. మండల పరిధిలోని అహ్మద్నగర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మరాఠి వెంక గౌడ్ (45) శనివారం రాత్రి ఎనిమిది గంటలకు నర్సాపూర్ నుండి ఇంటికి తన ద్విచక్ర వాహనం పై వెళ్తుండగా పట్టణ పరిధిలోని గురుకుల పాఠశాల వద్ద వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది.దీంతో వాహనం యొక్క హైండిల్ కడుపులో చొచ్చుకోనీ బలంగా తగిలడంతో తీవ్ర అవస్థకు గురయ్యాడు.గమనించిన



స్థానికులు సమీపంలోని "కేఏకే" ఆసుపత్రికి తరలించారు.అక్కడి వైద్య సిబ్బంది పర్యవేక్షణలో 24గంటల వరకు ఉంచి,సంగారెడ్డికి తీసుకెళ్లాల్సిందిగా సూచించారు.అనంతరం




కుటుంబ సభ్యులు ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.అక్కడి వైద్యుల ప్రకారం 24 గంటల సమయం ముందుగానే వృధా అయినట్లు తెలిపారు.దీంతో నర్సాపూర్ లోని "కేఏకే"హాస్పిటల్ వద్ద కుటుంబ సభ్యులు,బంధువులు,గ్రామస్తులు ఆందోళనకు దిగారు.సమాచారం అందుకున్న నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి ఘటన స్థలానికి తన సిబ్బందితో చేరుకొని ఆందోళన జరగకుండా అదుపు చేశారు.

### "కేఏకే" హాస్పిటల్లో అధిక వసూళ్లు..

నర్సాపూర్ మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు ఇక్కడి వైద్య సేవల మెరుగుగా ఉంటాయని నమ్మి హాస్పిటల్ కి వస్తే ఇదే అదునుగా ఏవేవో బిల్లుల పేరిట దొరికిన కాడికి దోచుకుంటూ అధిక వసూళ్లకు పాల్పడుతున్నారని వైద్య సేవలు పొందక,పొందిన బాధితులు పేర్కొన్నారు.

**లక్షలు వెచ్చించిన సరైన వైద్యం అందలే..**

నర్సాపూర్ పట్టణానికి చెందిన ఓ మహిళ తన భర్తకి రోడ్డు ప్రమాదం జరిగి 18 రోజులపాటు కేఏకే హాస్పిటల్ 'లో వైద్యం పొందారు.18 రోజులకు గాను సుమారుగా 7 నుండి 8 లక్షల వరకు దోచుకున్నారు.లక్షలు వెచ్చించిన సరైన వైద్యం అందలేదని ఆ మహిళ ఆవేదన వ్యక్తం చేశారు.

**"కేఏకే" హాస్పిటల్ పద్మజ'ను తలపిస్తుంది..**

నర్సాపూర్ పట్టణంలోని ఏరియా హాస్పిటల్ ఎదుట ఏడాదిన్నర క్రితం పద్మజ హాస్పిటల్'కు గర్భిణీ స్త్రీ,కానుపు కోసం రాగా వైద్యుల నిర్లక్ష్యం కారణంగా (జీర్ణ వ్యవస్థ),పెద్ద పేగును కట్ చేయడంతో ఆ మహిళ మృతి చెందింది.మరో మారు వైద్యుల నిర్లక్ష్యంతో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన ఘటన "కెఏకె" హాస్పిటల్లో చోటు చేసుకున్నట్లు అర్థమవుతుంది.

**నిర్లక్ష్యానికి నిదర్శనం.. వసుళ్లలో అధికం- "కేఏకే"..**

కేఏకే హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యానికి నిదర్శనం.. వసుళ్లలో అధికం అన్నట్లుగా ఉంది హాస్పిటల్ పనితీరు.ఈ హాస్పిటల్లో ఇదివరకు ఎంతోమంది వైద్య సేవలు మెరుగుగా ఉంటాయని నమ్మి అధిక




వసుళ్ల బారినపడి చితికామని పుర బాధితులు వాపోయారు.

**నిండు ప్రాణం బలి.. ఖరీదు 4.5లక్షలు..**

ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడిన అహ్మద్ నగర్ గ్రామానికి చెందిన మరాఠి వెంక గౌడ్, వైద్యుల నిర్లక్ష్యంతో సోమవారం మృతి చెందాడు.దీంతో "కేఏకే" హాస్పిటల్ యాజమాన్యం 4.5 లక్షల ఖరీదు వెల కట్టినట్లుగా సమాచారం..

**మరిన్ని వివరాలు మీ ప్రజాజ్యోతి'లో..**

## ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి టైల్స్ యూనియన్ లక్ష్యం

**– యూనియన్‌లో ఉన్న ప్రతి సభ్యునికి ఏ ఆపద ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం... యూనియన్ సభ్యులు**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి) :** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి టైల్స్ యూనియన్ లక్ష్యమని యూనియన్ సభ్యులు పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి టైల్స్ యూనియన్‌లో కీలక పాత్ర పోషించిన లింగాల బాలరాజు పక్షవాతం రావడంతో చెంగిచెర్ల లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి టైల్స్ యూనియన్ ఆధ్వర్యంలో లింగాల బాలరాజు పరామర్శించా రు. అనంతరం శత్ర చికిత్స నిమిత్తం ఆయన సతీమణి శ్రీలతకు రూ. 11000 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆస్పత్రి పాలైతే చుట్టాలు రాణి ఈరోజులలో యూనియన్ సభ్యులు వచ్చి ఆర్థికంగా చేయూతనియడం ఆనందంగా ఉందని శ్రీలత అన్నారు. మన యూనియన్ సభ్యులు ఎవరికి ఏ ఆపద ఉన్న ఇలాగే ఆర్థికంగా ఆదుకుంటామని యూనియన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి టైల్స్ యూనియన్ సభ్యులు పి రవి, రాము, సైదులు, లింగం, వీరస్వామి, బిక్షపతి, అరుణ్, నరసింహ, సతీష్, సిద్దు, ఎస్ నరసింహ, కే సిద్ధులు, పుల్లయ్య, వెంకన్న, శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన సిలిండర్ ధరలు తగ్గించాలి..!

**ఎమ్మార్పీఎస్ రవి కుమార్**



**నందిగామ, ఏప్రిల్ 09(ప్రజాజ్యోతి):** పెంచిన సిలిండర్ ధరలను తగ్గించాలి అని షాద్ నగర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పెంటనోళ్ల రవి కుమార్ మాదిగ డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచి సామాన్య ప్రజలపై భారాలు మోపుతూ ఇప్పుడు ఏకంగా సిలెండర్ పై రూ.50 పెంచడం విడ్డూరంగా ఉందన్నారు. పేద ప్రజలు పనులు లేకుండా దొరకక నిత్యావసర సరుకుల ధరలు ఆకాశానంటి కొనలేని తినలేని పరిస్థితిలో ఉన్న ప్రజలకు ఇప్పుడు సిలిండర్ పై రూ.50 పెంచి పేద ప్రజల నడ్డి విరిచేలా వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ప్రజల ను సమకూర్చి నిరసన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## సూర్య నగర్ కాలనీ ఆదర్శంగా తీసుకొని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

**– ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి**



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి) :** ఎవరో వస్తారని ఏదో చేస్తారని కళ్ళలో ఒత్తులు వేసుకుని ఎదురు చూడకుండా సూర్య నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సొంత నిధులను వెచ్చించి నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని,ఇతర కాలనీ వాసులు సూర్య నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ను ఆదర్శంగా తీసుకొని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని హయత్ నగర్ డివిజన్ సూర్య నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సొంత నిధులు వెచ్చించి సుమారు 3.90 లక్షల రూపాయల వ్యయంతో 24 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం.నవజీవన్ రెడ్డి,సూర్య నగర్ కాలనీ అధ్యక్షులు అనంతల వెంకటేష్ గౌడ్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని నేర రహిత నియోజకవర్గం గా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అన్నారు. దశలవారీగా సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తామని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో ఎక్కడ దొరికిపోతామోనని దొంగతనాలు చేయడానికి నేరస్తులు జంకుతున్నారన్నారు. అన్ని కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాలకు చోటు ఉండదన్నారు. ఒక్కో సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, కొన్ని సందర్భాల్లో నేరం చేయని వారు సైతం కేసులో ఇరుక్కునే అవకాశం ఉంటుందని, అలాంటి సమయంలో సీసీ కెమెరాల ద్వారా దోషులను శిక్షించి నిర్దోషులను రక్షించవచ్చునన్నారు. నేరం జరిగిన గంటల వ్యవధిలోనే నేరస్తులను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ముఖ్య భూమిక పోషిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, సూర్య నగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బొర్ర.జైపాల్ రెడ్డి, తంగేళ్ల సంజీవరెడ్డి, గంట శ్రీనివాస్ రెడ్డి, మద్ది రాజేందర్ రెడ్డి, చెరుకు శంకరయ్య, అంతటి స్వామి గౌడ్, ఏనుగు నరసింహారెడ్డి, మా రెడ్డి చంద్రారెడ్డి, తాళ్లపల్లి విజయ్ కుమార్, బారాస డివిజన్ అధ్యక్షులు చిన్న గౌని శ్రీధర్ గౌడ్, గుడాల మల్లేష్, భాస్కర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పి.జె.కుటీరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

• ముఖ్య అతిథిగా జగద్గిరిగుట్ట ఇన్స్పెక్టర్ కె.నరసింహ.





**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 9(ప్రజా జ్యోతి) :** వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు చల్లటి త్రాగునీరు అందించడమే లక్ష్యంగా పి. జె. కుటీరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం కైలాష్ హిల్స్ కమాన్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా జగద్గిరిగుట్ట సిఐ విచ్చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల దాహార్తి తీర్చడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు, ఎస్. ఐ.అప్పారావు మాట్లాడుతూ యువత సమాజిక సేవా కార్యక్రమాలలో ముందు ఉండాలి అని ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని పిజి కుటీరం ఫౌండేషన్ సభ్యుల సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వాసాల సాయితేజ, ముత్యపాగ శ్రీశైలం,నామా మోహన్, శ్రీకాంత్, ప్రవీణ్ రెడ్డి, దుర్గా తో పాటు ధాత రంజిత్ రెడ్డి, స్థానిక విలేకరులు వాసాల బాలరాజ్, ఎల్లంపల్లి నర్సింహులు, రాగాల ఆనంద్, జెల్ల శివ, గోపిశెట్టి అనిల్, సోమిరెడ్డి,బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే దేవాలయ అభివృద్ధి

• అన్నపూర్ణ మాత దాసోహ భవనం ప్రారంభం • దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా • తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





**తాండూర్, ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి :** అందరి సమిష్టి కృషితోనే దేవాలయ అభివృద్ధి చేయడం జరుగుతుందని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రోజు తాండూరులో పట్టణంలోని శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి దేవస్థానం ద్వారా నూతనంగా నిర్మించిన అన్నపూర్ణ మాత దాసోహ (నిత్య అన్నదానం) భవనమును ఆలయ కమిటీ చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శివ పార్వతుల కళ్యాణమహోత్సవ కార్యక్రమంలో భాగంగా స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరి సమిష్టి కృషితో ఎన్నడూ లేని విధంగా ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. దేవాలయం అభివృద్ధికి కావాల్సిన నిధులు ప్రభుత్వ పరంగా కూడ పూర్తి సహాకారం ఉంటుందని చెప్పారు. అన్నపూర్ణ మాత దాసోహం భవనం నిర్మాణంలో భాగస్వామ్యం అయిన ఆలయం కమిటీ సభ్యులు, వీరశైవ సమాజం సభ్యులతో పాటు అందరిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. నేటి నుంచి ఎన్నో ప్రాంతాల నుండి వచ్చి భక్తులకునిత్య అన్నదాన కార్యక్రమం ద్వారా ఎంతో మందికి మేలు జరుగుతుందని చెప్పారు. ఈనెల 19 నుంచి ప్రారంభం కానున్న జాతర ఉత్సవాలకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని భక్తులు ప్రజాప్రతినిధులు ఆలయ కమిటీ సభ్యులు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్, పట్లోళ్ళ నర్సింలు, మాజీ కౌన్సిలర్లు సోమశేఖర్, లింగతల్లి రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బంటు వేణు,,కమిటీ సభ్యులు,దేవాదాయ శాఖ అధికారి శేఖర్ గౌడ్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జైల్ భరో ఆందోళన్‌లో అడ్డుకున్న పోలీసులు

**గిరిజన నాయకులు పాత్లావత్ గట్ట్యా నాయక్, గోవింద్ నాయక్ ముందస్తు అరెస్టు**






**పరిగి, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి) :** జైల్ భరో ఆందోళన్ కార్యక్రమంను పోలీసులు అడ్డుకొని అక్రమంగా అరెస్టు చేసారని బహుజన్ ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్ అన్నారు. భారత్ ముక్తి మోర్చా జాతీయ అధ్యక్షులు ఆధ్వర్యంలో మన్యావర్ వామన్ మేశ్రం పిలుపు మేరకు ఏప్రిల్ 9 బుధవారంన జైల్ భరో కార్యక్రమం చేసే ప్రయత్నంను అడ్డుకునే క్రమంలో అర్ధరాత్రి నుండి ముందస్తుగా అక్రమంగా అరెస్టులు చేయడాన్ని భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్ ఖడించారు. భారత రాజ్యంగం కల్పించిన మౌలిక హక్కులను జిల్లా పోలీసు యంత్రాంగం కాలరాస్తుందని అన్నారు. జైల్ భరో ఆందోళన్ యొక్క ముఖ్య ఉద్దేశం దేశంలో సగానిక పైగా ఉన్న బీసీ సోదరులకు కుల ఆధారిత జనాభా లెక్కలు చేసి మండల్ కమిషన్ రిపోర్ట్‌ను అమలు చెయ్యాలని, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ఈవీఎంలను తొలగించి బ్యాలేట్ పేపర్ ద్వారా కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. బీహార్‌లోని బోధ్ గయాలో బుద్ద విహార్‌ను బ్రాహ్మణుల నుండి విముక్తి కోసం ఆందోళన్ చేస్తున్నామని, పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాక్యాలు చేసినందుకు నిరసన తెలుపుతున్నామని, ముస్లిం సోదరుల వక్ఫ్ బోర్డ్ అమెండ్మెంట్ బిల్ ను వెనక్కి తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. దేశంలో అన్ని సమస్యలకు ముఖ్య కారణం ఈవీఎం మిషన్లే కావున బ్యాలేట్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని ఈ జైల్ భరో ఆందోళన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎంపీ పార్టీ దోమ మండల అధ్యక్షులు రవీందర్ నాయక్, పెద్దిరాజు, గట్టుపల్లి రవి, బిచ్చిలింగం, కొర్ర బాలకృష్ణ, వినోద్, గణేష్, అరుణ్ నాయక్ బీవీఎం జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి సీఎం సహాయనిధిని అందిస్తాం

• ఎంతో మంది పేదలు సీఎం సహాయ నిధి ద్వారా లబ్ది పొందారు • 169 మంది లబ్ధిదారులకు చెక్కులు అందించాం
• రూ.70లక్షల 20 వేల నిధులు విడుదల • తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





**తాండూర్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి పేదవాడి ఆరోగ్యం కోసం పది లక్షల ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేయడంతో పాటు అత్యవసర సమయానికి సీఎంఆర్ఎఫ్ నిధులను సైతం విడుదల చేస్తున్న విషయం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. బుధవారం రోజు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా విడుదలైన లబ్ధిదారులకు చెక్కులను అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో మంది పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన వారికీ ఆర్థిక భారం తగ్గించడం కోసం ఎన్నడు లేని విధంగా సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు. తాండూరు నియోజకవర్గ పరిధిలోని బషీరాబాద్, యాలాల్, పెద్దేముల్ మండలం, తాండూరు మండలంతో పాటు తాండూరు పట్టణానికి చెందిన 169 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా దాదాపు రూ. 70లక్షల ,20 వేల (డెబ్బై లక్షల ఇరవై వేలు) విలువ గల సీఎం ఎస్ఆర్ చెక్కులను అందించమన్నారు. గతంలో కూడా వందలాది మంది పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సహాయం అందించమన్నారు. ఆ కుటుంబాలు ఎంతో సంతోషంగా ఉన్నాయని గుర్తు చేశారు. ఇది ప్రజా ప్రభుత్వం పేదల కోసం ఎన్ని నిధులైన విడుదల చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమములో పిఏ సి ఎస్ చైర్మన్ రవి గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ తాండూరు పట్టణ అధ్యక్షుడు అబిబ్ లాల, గౌడి రాములు,పలువురు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో

# వైట్‌థాన్ 2025 పోస్టర్ ఆవిష్కరణ

• మే 18న గచ్చిబౌలిలో వైట్‌థాన్ రన్
• ఈ రన్ ద్వారా సేకరించే నిధులతో పేద పిల్లలకు ఉచితంగా చికిత్స
• ఈ ఏడాది అధికారిక మస్కట్ 'పియర్లీ'



Doctors and marathoners at the unveiling of the poster for WHITATHON 2025 (with the official mascot for the run, Pearlee), an annual run organized by L V Prasad Eye Institute, to raise awareness and funds for early diagnosis and treatment of Retinoblastoma at their Banjara Hills campus, today. This year, WHITATHON is scheduled for Sunday, May 18, 2025, and will take place at the University of Hyderabad.

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి):** కంటి క్యాన్సర్‌పై అవగాహన, నిధుల సేకరణ నిమిత్తం ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో మే 18వ తేదీన యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఉదయం ఆరు గంటలకు వైట్‌థాన్ 2025 జరగనుంది.అందులో భాగంగా ఆ పోస్టర్ ను ఈరోజు ఆవిష్కరించారు.ఈ ఏడాది వైట్‌థాన్ అధికారిక మస్కట్ పియర్లీ. రెటినోబ్లాస్టోమా అనేది కంటి క్యాన్సర్. ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్,ఐ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ఓఈయూ హెడ్ డాక్టర్ స్వాతి కలికి మాట్లాడుతూ ఈ రన్ ప్రధాన ఉద్దేశం కంటి క్యాన్సర్‌పై అవగాహన, నిధుల సేకరణ అన్నారు. అవగాహన కల్పించడం ద్వారా ప్రాథమిక దశలోనే దీనిని గుర్తించవచ్చన్నారు. కంటి క్యాన్సర్‌తో పోరాడుతున్న పేద పిల్లలకు ఉచితంగా చికిత్స అందించనున్నామని తెలిపారు.ఈ ఏడాది అధికారిక మస్కట్ పియర్లీ అన్నారు.ఇది కంటిలో వైట్ రిఫ్లెక్స్ ల్యూకోకోరియాను ప్రదర్శిస్తుందన్నారు. ఇది రెటినోబ్లాస్టోమా క్యాన్సర్ లక్షణాలలో ఒకటన్నారు.ఓ చిహ్నం రాయబారిగా,వక్తగా, స్నేహితుడిగా, విద్యాదాతగా, ప్రేరేపకుడిగా అనేక పాత్రలు పోషిస్తుందని తెలిపారు.ఇది వ్యాధి లక్షణాలపై ప్రజల దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. తల్లిదండ్రులు,సంరక్షకులు వైద్య సహాయం పొందాలన్న సందేశాన్ని ప్రచారం చేయడంలో సహాయపడుతుందని తెలిపారు. వివిధ ఫిట్‌నెస్ స్థాయిలకు అనుగుణంగా రన్నింగ్ కేటగిరీలు కలవన్నారు. 21కేఎం, 10 కేఎం, 5కేఎం రన్స్‌తో పాటు 5 కేఎం, 3 కేఎం ఫన్ రన్స్ కూడా ఉన్నాయన్నారు. ఈ ఏడాది కొత్తగా పరిచయం చేసిన 21 కేఎం హాఫ్ మ్యారథాన్ ఉందన్నారు. ఇది ఎన్ఎండీసీ హైదరాబాద్ మ్యారథాన్లో పాల్గొనాలనుకునే వారికీ అరత కల్పించే రన్‌గా పరిగణించబడుతుందని తెలిపారు.గత కొన్నేళ్లుగా ఈ రన్ ద్వారా సమీకరించిన నిధులతో ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఉచితంగా మూడు వేలకు పైగా చికిత్సలు చేసిందన్నారు.ఇలాంటి కేసుల్లో 90 శాతం పిల్లల ప్రాణాలు కాపాడగలిగామన్నారు. అయితే, చికిత్సకు ఆలస్యంగా రావడం వల్ల కేవలం 45 శాతం కేసుల్లో మాత్రమే చూపు తేగలిగామన్నారు.ప్రాథమిక దశలలో రెటినోబ్లాస్టోమాను గుర్తించగలిగితే సులభంగా చికిత్స చేయవచ్చని తెలిపారు.

## బి.సి స్మశాన వాటిక అభివృద్ధికి రూ.10 లక్షల నిధులు

• బీసీ సంఘం ప్రతినిధులకు ప్రొసిడింగ్ అందజేసిన
• ఎమ్మెల్యే బీఎంఆర్



**తాండూర్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి :** తాండూరు పట్టణంలోని బిసి స్మశాన వాటిక అభివృద్ధి కోసం రూ.10 లక్షల నిధులు విడుదల చేయడం జరిగిందని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రోజు బిసి సంఘం నియోజకవర్గ కన్వీనర్ కందుకూరు రాజ్ కుమార్, పలువరకు సంఘ ప్రతినిధులకు రూ.10 లక్షల విలువగల ప్రోసిడింగ్ కాఫీని ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ తాండూర్ పట్టణంలోని బీసీ స్మశాన వాటిక వద్ద పలు అభివృద్ధి పనులు చేయడం కోసం నిధులు విడుదల చేయాలని కోరమని చెప్పారు.దీంతో స్పందించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం స్మశాన వాటిక అభివృద్ధి కోసం రూ 10 లక్షల రూపాయల ప్రోసీడింగ్ కాఫీని అందజేయడం జరిగిందని చెప్పారు. ఇట్టి నిధులతో స్మశాన వాటిక ప్రహరి నిర్మాణం నీటి సౌకర్యం వంటి అభివృద్ధి పనులు చేస్తామని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, బంటు మల్లప్ప, లక్ష్మణ్ చారి, మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్,పలువురు బీసీ సంఘ ప్రతినిధులు ఉన్నారు.

## పెంచిన సిలిండర్ పెట్రోల్ ధరలను తగ్గించాలని డిమాండ్ ..!

**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ చౌరస్తాలో మోది దిష్టిబొమ్మ దహనం..!**



**షాద్ నగర్, ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి :** కేంద్ర ప్రభుత్వం పెంచిన సిలిండర్ పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మోది దిష్టిబొమ్మను దాహానం చేశారు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలపై చిన్న చూపు చూస్తూ సిలిండర్ ధరలను పెంచుతున్నారని ఇప్పటికి 9 సార్లు పెట్రోల్ ధరలు పెంచిందని దీనివల్ల ప్రజలపై మరింత భారం పడుతుందని పెంచిన సిలిండర్ పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ మోది దిష్టిబొమ్మను దగ్ధం చేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు...

## కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి - కే చందు యాదవ్

- పెంచిన గ్యాస్ ధరలతో పేదవాడి బ్రతుకు బారంగా మారింది
- అధిక ధరలతో పేదవాడి నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం
- సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి సిపిఐ రామకృష్ణ



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 09 )ప్రజాజ్యోతి):** భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చినా గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ కొత్తగూడ చౌరస్తాలో కే.చందు యాదవ్ అధ్యక్షతన ర్యాలీ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సభ్యులు సిపిఐ రామకృష్ణ హాజరై మాట్లాడుతూ... కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత దేశంలో పేదవాడి బతుకు ఆగమ్య గోచరంగా మారిందని అంతర్జాతీయ మార్కెట్లో కురుడాయలు ధరలు తగ్గుతూ ఉంటే భారతదేశంలో మాత్రం డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని పేదవాడు రచకు భారంగా మారిపోయేదని ఆవేదన వ్యక్తం చేశారు రోజురోజుకు ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతుంది అని కేంద్ర ప్రభుత్వం మాత్రమే పెట్టుబడి దాని వర్గానికి కొమ్ముకొస్తూ పేద ప్రజల కష్టాలు గాలికి వదిలేస్తే చోద్యం చూస్తుందని పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం స్విచ్ బ్యాంకుల్లో ఉన్న నల్ల ధనాన్ని తీసుకువచ్చి ప్రతి పౌరుడి ఖాతాలో 15 లక్షల రూపాయలు వేస్తాను అని చెప్పిన హామీని మూడవ సారి అధికారంలోకి వచ్చిన అమలు చేయకపోవడం విదురంగా ఉంది అని ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో కే సుధాకర్,తుపాకుల రాములు,ఎస్ కొండల్ కే లక్ష్మమ్మ టి వరలక్ష్మి,బి నారాయణ,శ్రీనివాస్ కే శివకుమార్, రవితేజ,తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన సన్న బియ్యం పేదలు సద్వినియోగం చేసుకోవాలి..!

• మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్




**నందిగామ, ఏప్రిల్ 09(ప్రజాజ్యోతి) :** పేదలకు నాణ్యమైన సన్న బియ్యం అందచేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిందని మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ అన్నారు. బుధవారం నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో నందిగామ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ ఆధ్వర్యంలో సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సన్న బియ్యంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇక నుండి ప్రతి నెల తెల్ల రేషన్ కార్డు దారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దేపల్లె కుమార్ గౌడ్, మంకల శ్రీశైలం, ఆవుల శివ శంకర్, వీరేంధర్ గౌడ్, పసుల బుచ్చయ్య, సాములయ్య, శ్రీనివాస్, వెంకట్ చారి, రాజశేఖర్, భాస్కర్, యాదయ్య, నరేష్, గిరి, రవి, నరసింహ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ ఉపాధ్యాయుల స్పాట్ వాల్యుయేషన్ బకాయిలు చెల్లించాలి

### – పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ

జగిత్యాల, ఏప్రిల్09, (ప్రజాజ్యోతి):
గత సంవత్సరం 2024 జగిత్యాల జిల్లాలో ఎస్ఎస్సి జవాబు పత్రాలు మూల్యాంకనం చేసిన



కేజీబీవీ ఉపాధ్యాయుల బకాయిలను వెంటనే చెల్లించాలని జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము కి ప్రాతినిధ్యం చేసిన పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాల్ల అమర్ నాథ్ రెడ్డి. కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ క్యాంప్ ఆఫీసర్ దామోదర్ రెడ్డి, రాష్ట్రఅసోసియేట్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పి సి. పి యన్ డి టీ అడ్వైజరీ కమిటీ మెంబర్ గా తౌటు రామచంద్రం

జగిత్యాల,ఏప్రిల్ 9, (ప్రజాజ్యోతి)



లింగ నిర్ధారణ పరీక్షలపై నిషేధం విధించిన నాటి నుండి అనగా గత 30 సంవత్సరాలుగా లింగ నిర్ధారణ పరీక్షలు జరప వద్దని,ఎక్కడ ఇలాంటి పరీక్షలు జరిగినా, అడ్డుకోవాలని, ఇలాంటి పరీక్షలను కఠినంగా నిషేధించాలని, పోరాటం సలుపుతున్న సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం ను పి సి పి యన్ డి టి అడ్వైజరీ కమిటీ మెంబర్ గా నియమించారు.భ్రూన హత్యల నిషేధాన్ని కఠినంగా అమలు పరచాలని,ఎవరైనా ఇలాంటి పరీక్షలకు పాల్పడితే ఉక్కు పాదం మోపి కఠినంగా శిక్షించాలని, 30 సంవత్సరాలుగా ఈ విషయమై పోరాడుతున్న తవుటు రామచంద్రం,స్త్రీ పురుష నిష్పత్తిలో తేడాలు రాకుండా కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ప్రస్తుతం 1000 మగ 930 స్త్రీ నిష్పత్తి ఉందని,ఈ నిష్పత్తిలో తేడాలు సమసిపోవాలని,సమతుల్యత సాధించాలని అన్నారు. గత 30 సంవత్సరాలుగా పోరాడుతున్న తవుటు రామచంద్రం సేవలను,గుర్తించిన అధికారులు అడ్వైజరీ కమిటీ మెంబర్ గా నియమించారని, తవుటు రామచంద్రం తెలిపారు. మంగళవారం రోజున కలెక్టరేట్లో జరిగిన సమావేశంలో తౌటు రామచంద్రం మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలకు ఎవరు పాల్పడినా కఠినంగా శిక్షించాలని అన్నారు.ఈ సందర్భంగా తవుటు రామచంద్రం మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా కలెక్టర్ కి,రెవెన్యూ అధికారులకు,ఆరోగ్యశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాలకి బెంచీలు అందజేత

మల్లాపూర్ ఏప్రిల్ 09,ప్రజాజ్యోతి:
మండలంలోని వివిరావుపేట్ గ్రామ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల లైబ్రరీ లో బెంచీలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల సౌకర్యార్థం బుధవారం బిజెవైఎం



జిల్లా ఉపాధ్యక్షుడు బైన ప్రశాంత్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుమారుడు రుద్రాక్ష్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు బెంచీలు అందించినట్లు తెలిపారు. పుట్టినరోజు,పెళ్లిరోజు వేడుకలను అట్టహాసంగా జరుపుకుంటూ డబ్బును వృధా చేయకుండా పాఠశాలలకు గాని,నిరుపేదలకు గాని ఆ డబ్బుతో ఏదైనా సహాయం చేయగలరని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దత్తాత్రేయ,ఉపాధ్యాయులు రాజశేఖర్, జలపతి రెడ్డి,అయేషా,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## బాలుర వసతి గృహం అవసరమైన వసతుల కల్పన

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 09:
బీసీ బాలుర వసతి గృహంలో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఓదెల






మండలంలో ఆకస్మికంగా తహసిల్దార్ కార్యాలయం, బీసీ బాలుర వసతి గృహం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, తహసిల్దార్ కార్యాలయంలో పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, ధరణి దరఖాస్తుల పెండింగ్ ఉంచకుండా చూడాలని అన్నారు. బిసి బాలుర వసతి గృహంలో 9 లక్షల రూపాయలతో చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. వసతి గృహంలో డోర్స్, కిటికిలు, టాయిలెట్స్, విద్యుత్ మరమ్మత్తు పనులు, పేయింటింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. వసతి గృహంలో షెడ్ నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ సునీత, ఏఈ జగదీష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్న మాట అంటే ఉలుకు ఎందుకు?

### దొంగరాత్రి పోయి కండువా కప్పుకున్నది వాస్తవం కదా..? బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి.

జగిత్యాల్ టౌన్,ఏప్రిల్ 9(ప్రజాజ్యోతి)
జగిత్యాల నియోజకవర్గం కార్యాలయం కమల నిలయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.జీవన్ రెడ్డి టీడీపీ నుంచి మంత్రి పదవికి ఎమ్మెల్యే పదవికి, పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు.నేను నా చైర్మన్ పదవికి అధికార టీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ప్రతిపక్ష బిజెపి పార్టీలో గౌరవప్రదంగా చేరాను. మరి మీరు ఏం చేశారు...? దొంగ రాత్రి పోయి కాంగ్రెస్ పార్టీలో చేరారు...?2018లో లక్ష ఓట్లు వచ్చాయి అన్ని గర్వంగా చెప్పుకున్నారు కదా,2023 లో 40వేల ఓట్లు ఎందుకు తగ్గాయి...? కోట్లు ఖర్చు పెడితే 8% ఓట్ల తేడాతో గెలిచారు. మరి అప్పటికీ ఇప్పటికీ ఓట్ల శాతం ఎందుకు తగ్గింది.నడుమంత్రాపు సిరి వస్తే ఎగిరి పడుతారంటారు.నువ్వు అనుభవిస్తున్న రాజకీయ జీవితం పదవి ప్రజల బిక్ష, నిన్ను నమ్మిన కార్యకర్తల కష్టం.మిమ్మల్ని గెలిపించిన నాయకులు జైలులో ఉన్న వాళ్ళను మర్చిపోయి దొంగరాత్రి దొంగలెక్క పోయి బిల్లుల కోసం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నీతులు మాట్లాడడం హాస్యాస్పదం.నిన్ను నమ్మిన వారి ఆత్మ గౌరవాన్ని పార్టీ కార్యకర్తల నమ్మకాన్ని కాంగ్రెస్ పార్టీకి తాకట్టు పెట్టావు.2017లో భూమి పూజ చేసిన డబుల్ ఇల్లు ఎందుకు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో పూర్తికాలేదు దానికి మీ బంధువులే కదా కాంట్రాక్టర్లు...? 4 వేల నుండి 43 వేల ఓట్లు మా కార్యకర్తల కష్టం మరియు పార్టీ సపోర్ట్ ప్రజలు దీవించి ఇచ్చిన గౌరవప్రదమైన తీర్పు అది.స్థానం గురించి మాట్లాడుతున్నారు కదా...? ప్రజలు నీపై ఉన్న అభిప్రాయం ఇటీవల జరిగిన సర్వేలో మిమ్మల్ని 108వ స్థానంలో ఉంచారు అది గుర్తుపెట్టుకుని



మాట్లాడండి. బిఆర్ఎస్ లేదా కాంగ్రెస్ నుండి ఏ పార్టీ నుండి టికెట్ తెచ్చుకుంటావో తెచ్చుకో నేను బిజెపి తరపున నిలుచుంటా పోటీ చేస్తా ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం.ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సిరికొండ రాజన్న,మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి సాంబరి కళావతి,మహిళ మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, పట్టణ ఉపాధ్యక్షులు పవన్ సింగ్, సింగం పద్మ,ఇట్యాల రాము నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ సిబ్బందికి శిక్షణా తరగతులు

### లైన్ క్లియరెన్స్ – యాప్ పై అవగాహనా సదస్సు

మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 9, ప్రజా జ్యోతి:
క్షేత్ర స్థాయిలో విధులు నిర్వర్తిస్తున్న విద్యుత్ సిబ్బంది విద్యుత్ ప్రమాదాల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని లైన్ లలో






పనిచేస్తున్నపుడు అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకొని తమ ప్రాణాలను రక్షించుకోవాలని శిక్షణా తరగతుల సందర్భంగా మెట్ పల్లి డీఈ గంగారాం పేర్కొన్నారు.ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి నూతనంగా ఆవిష్కరించిన ఎల్.సీ- యాప్ ( లైన్ క్లియరెన్స్- అప్లికేషన్) పై డివిజన్ స్థాయి అవగాహనా సదస్సు మెట్ పల్లి లో నిర్వహించి సిబ్బందికి ఎల్సీడీ ప్రొజెక్టర్ ద్వారా శిక్షణ నిచ్చారు.గతంలో ఒక ఫీడర్ పై పని చేయాలంటే సంబంధిత సబ్ స్టేషన్ ఆపరేటర్ ను ఫోన్ లో సంప్రదించి క్షేత్ర స్థాయి సిబ్బంది లైన్ క్లియరెన్స్ తీసుకునేవారు.
కొన్ని సందర్భాల్లో ఒక ఫీడర్ కు బదులు మరో ఫీడర్ బందు చేయడం వల్ల ఎన్నో ప్రమాదాలు జరిగి సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. వీటన్నిటినీ అధిగమించడానికి ఎల్సీ యాప్ ద్వారా సంబంధిత సిబ్బంది రిక్వెస్ట్ పెడితే ఆ ఫీడర్ పై చేయబోయే పని ఏమిటి, ఎంత సమయం బందు చేయాలి, ఆ ప్రదేశం ఫోటో అప్ లోడ్ చేస్తే, ఆ ఫీడర్ మొదలయ్యే సబ్ స్టేషన్ ఆపరేటర్ బ్రేకర్ ట్రిప్ చేసి, ఐసోలేటర్ తెరిచిన ఫోటో అప్ లోడ్ చేస్తే పనికి ఉపక్రమించాలి.
మరియు ఆ ఫీడర్ కింద మరేదైనా ఫీడర్ అడ్డంగా వెళ్తే ఆ రెండవ ఫీడర్ ను కూడా బందు చేస్తారు. మరియు ఆ ఫీడర్ పోయే మార్గంలో లైన్ ల మధ్య సరియైన నిడివి లేని దుర్బలమైన స్థానాలు కూడా పరిగణలోకి తీసుకుంటారు. ముఖ్యంగా ఈ పని ఆ సెక్షన్ లో పని చేసే సిబ్బంది అందరూ భాగస్వాములై, జట్టు స్ఫూర్తితో బాధ్యతగా పని చేస్తారు. లైన్ క్లియరెన్స్ గంట కంటే ఎక్కువ సమయం కోరితే ఏఈ అనుమతి తీసుకోవాలి. ఈ యాప్ సమర్థ నిర్వహణకు అన్ని సబ్ స్టేషన్ లకు ఆండ్రాయిడ్ ఫోన్ లు సరఫరా చేస్తామని డీఈ గంగారాం తెలిపారు. ఇలా ప్రతీ విపత్తును క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే లైన్ బందు చేయబడుతుంది. చీటికి మాటికి, ఎవరు పడితే వారు ఫీడర్ లు బందు చేయరాదు. తద్వారా విద్యుత్ అంతరాయాలు తగ్గుతాయి. ఇక నుండి ఏ ఒక్కరి ప్రాణం పోకూడదని, అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకున్న తర్వాతనే లైన్ ల నిర్వహణ పనులు చేయాలని, ప్రమాదాలను సున్నా స్థాయికి తీసుకు రావడమే విద్యుత్ సంస్థ లక్ష్యమని డీఈ గంగారాం అన్నారు.ఈ కార్యక్రమంలో ఏడీఈ లు మనోహర్, హరీష్, అంజన్ రావ్, రఘుపతి, ఏఈ లు, సబ్ ఇంజనీర్లు, క్షేత్ర స్థాయి సిబ్బంది సుమారు 200 మంది పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో బిజెపి విజయమే లక్ష్యంగా పనిచేయాలి

### పెద్దపల్లి జిల్లా కార్యదర్శి చౌదరి మహేందర్ యాదవ్

సుల్తానాబాద్ ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)



రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో వార్డు మెంబర్ నుండి మొదలుకొని ఎంపిటిసి, సర్పంచ్, జెడ్పిటిసి, మున్సిపల్ కౌన్సిలర్, సింగిల్ విండో డైరెక్టర్లతో పాటు చైర్మన్ పదవులను సైతం బిజెపి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పెద్దపల్లి జిల్లా బిజెపి కార్యదర్శి సౌదరి మహేందర్ యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్ లో బిజెపి పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజ్ ఆధ్వర్యంలో జరిగిన పట్టణ, మండల క్రియాశీల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, గామ్ చలో, బస్తీ చలో కార్యక్రమం పై వివరించారు.ప్రతి గ్రామంలో క్రియాశీల కార్యకర్తలు అందరూ వారి వారి గ్రామంలో ఒకచోట చేరి పార్టీ సంస్థ గత విషయాల గురించి చర్చించాలని కేంద్రం అందిస్తున్న సంక్షేమ పథకాలు నిధుల గురించి వివరించాలన్నారు. ఈ నెల 14న అంబేద్కర్ జయంతి ఉత్సవాలను బిజెపి సభ్యులు హాజరై ఘనంగా నిర్వహించాలన్నారు. గురు, శుక్రవారాలలో,రెండు రోజులు ప్రతి కార్యకర్త ఇంటి పై పార్టీ జెండా ఆవిష్కరించాలని సూచించారు,ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు కొమ్ము తిరుపతి యాదవ్, ఓబిసి మోర్చా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చాతరాజు రమేష్, జిల్లా కార్యవర్గ



సభ్యులు వేగోళం శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు లంక శంకర్, కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్ గౌడ్, ఎర్రం సంతోష్ రెడ్డి, దొంగల శ్రీనివాసరెడ్డి రాజిరెడ్డి, ఎల్లంకి రాజన్న, మెండే శంకరయ్య, మల్కా భాగ్యలక్ష్మి, ఎస్ ఎస్ వనజ, మాటూరి లత, బుర్ర సతీష్ గౌడ్, భూసారపు సంపత్, ఇగురం రామస్వామి, ఎనగందుల సతీష్, సట్టు శ్రీనివాస్, మనోహర్, నరేష్, పెరిక రమేష్, నల్లవెల్లి శంకర్, ఎల్లవేణి తిరుపతి యాదవ్, తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు

## బిజెపి క్రియాశీల సభ్యుల సమావేశం

చొప్పదండి, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి):
చొప్పదండి పట్టణ కేంద్రములోని భారతీయ జనతా పార్టీ పట్టణ కార్యాలయంలో బిజెపి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో క్రియాశీల సభ్యులతో పట్టణ ముఖ్య నాయకులతో స్థాపన దివాస్ కార్యక్రమ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వాసాల రమేష్ పాల్గొని



సమావేశములో మాట్లడుతూ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ నాయకత్వం స్థాపన దివాస్ కార్యక్రమం ఈనెల 12 వరకు కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ప్రతి బూత్, వార్డు కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. పట్టణ కమిటీ లు బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.
కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారయణ, బి జె వై ఎం కార్యదర్శి గుర్రం సమరసింహ రెడ్డి, పట్టణ నాయకులు జిట్ట కుమార్, వడ్లూరి సుధాకర్, చల్ల అనుష్, స్వర్గం కళ్యాణ్,గంగారాం, అర్ధవెల్లి శ్రీను, సంతోష్, ఆదిత్య, చందు,ప్రశాంత్, మధు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రజోత్సవ సభను విజయవంతం చేయాలి

### మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

కొడిమ్యాల,ఏప్రిల్ 09,(ప్రజాజ్యోతి):
బీఆర్ఎస్ రజోత్సవ సభను విజయవంతం చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే




సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు.బుధవారం మండలంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి హలో చొప్పదండి-చలో వరంగల్ అని వాల్ రైటింగ్ ను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న బీఆర్ఎస్ రజోత్సవ సభకు ముఖ్యనాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.కేసీఆర్ వస్తేనే తెలంగాణ బాగుపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పులి వెంకటేష్,నాయకులు పుణుగోటి కృష్ణారావు,గడ్డం లక్ష్మారెడ్డి,కొత్తూరి స్వామి,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లన్న విగ్రహ ప్రతిష్టాపకము ఆహ్వానం

మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 9,ప్రజా జ్యోతి:
మండలంలోని మేడిపల్లి యాదవ కులస్తులు నూతనంగా నిర్మాణం చేపడుతున్న మల్లన్న దేవాలయంలో వచ్చేనెల మొదటి వారంలో పలు విగ్రహాల ప్రతిష్ట



కార్యక్రమంలో భాగంగా టీ పిసిసి నాయకులు ,వెంకటరావు పేట మాజీ సర్పంచ్ ,హై కోర్టు న్యాయవాది కొమిరెడ్డి లింగా రెడ్డిని ని ఆహ్వానించినారు. ఇట్టి కార్యక్రమంలో మేడిపల్లి మల్లన్న దేవాలయ కమిటీ అధ్యక్షులు పంచాయతీ జలంధర్, మాజీ ఎంపిటిసి గుండెల నాగేష్, గుండెల జెలె%శ్%ధర్, పంచాయతీ స్వామి బైరి ప్రణయ్ ,హేమంత్ శ్రీకాంత్,విజయ్ యాదవ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఖనిలో ఎన్ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గోదావరిఖని , ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి):
రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఎన్ఎస్ యు ఐ 54 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.రీగల్ చౌరస్తా లో జరిగిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్,పార్టీ సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి,ఎన్ ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటం ఉదయ్ రాజ్ హాజరై మిస్ యు ఐ జెండా ఆవిష్కరించారు.అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆవిష్కరించారు అనంతరం కేక్ కటింగ్ చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచం తో పోటీ అనే ఉద్దేశంతో నాటి ప్రధాని జవహర్ లాల్



నెహ్రూ విద్య వ్యవస్థను మెరుగు పరచాలని ఒక దృఢ సంకల్పం తో 1956 లో యు జి సి నియమాలను ప్రొపోజ్ చేసి దేశంలో 47 సెంట్రల్ యూనివర్సిటీలను నెలకొల్పారన్నారు. టెక్నికల్ యూనివర్సిటీ ని స్థాపించి దేశ చరిత్రలో ఒక గొప్ప సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందించారని గుర్తు చేశారు.ప్రపంచ స్థాయి సాంకేతిక విద్యా ప్రమాణాలతో ఐఐటి, ఎన్ ఐ ఎఫ్ టి, ఐ ఐ ఎం లను కూడా ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కి దక్కుతుందన్నారు.1949 లో ఫస్ట్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా నియమించి 2009 విద్యా హక్కు చట్టం ద్వారా విద్య వ్యవస్థను ఒక క్రమ పద్ధతిలో అమలు చేశారని,దేశ ఆరోగ్య వ్యవస్థ కూడా పటిష్టంగా ఉండాలనే సంకల్పంతో 1956 లో ఢిల్లీ ఎయిమ్స్ ఏర్పాటు చేశారని,తెలంగాణలో కూడా ఎన్ఐటి జేఎన్టీయూ హెచ్ సియూ,బాసర ఐఐటి వంటి లాంటి గొప్ప విద్యా సంస్థలను స్థాపించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు.సమాజం లో ఒక విప్లవాత్మకమయిన మార్పు కోసం యువత ముందుకు రావాలని దానికి ఎన్ ఎస్ యు ఐ ఒక మంచి మార్గమన్నారు.

## ఐడిఓసి వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ -09:
వేసవి కాలంలో ప్రయాణికులకు , కలెక్టరేట్ కు వచ్చే సందర్శకులకు ఇబ్బందులు కలగకుండా బస్ స్టాప్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రారంభించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ మీదుగా ప్రయాణించే ప్రయాణికులకు వేసవి కాలంలో చలివేంద్రం ఉపయోగ పడుతుందని, చలి వేంద్రంలో ప్లాస్టిక్ గ్లాసులు వినియోగించవద్దని, చల్లని నీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఈదురు గాలులు, భారీ వర్షాల ప్రభావంతో విద్యుత్ పట్ల జాగ్రత్త వహించాలి

## విద్యుత్ శాఖ అధికారి ఇనుగుర్తి శ్రీనివాసాచారి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఈదురుగాలులు , భారీవర్షాల ప్రభావంతో విద్యుత్ పట్ల జాగ్రత్త వహించాలని ఇనుగుర్తి. శ్రీనివాసా చారీ సూపెరింటెండింగ్ ఇంజనీర్ తెలిపారు. ఈ క్రింది సూచనలు తప్పకుండ పాటించాలని విజ్ఞప్తి చేశారు.వర్షాలు కురుస్తున్నప్పుడు తడిసిన విద్యుత్ స్తంభాల స్టేవైరు/సపోర్టు వైరును, స్తంభాలను , తడిచిన విద్యుత్ ఉపకరణాలను తాకరాదు.తెగిపడిన, వేలాడుతున్న, వదులుగా మరియు తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకరాదు. గమనించిన వెంటనే సంభందిత విద్యుత్ సిబ్బందికి తెలియచేయగలరు. బట్టలు ఆరవేసే జి.ఐ దండెము వైర్ల పై నుండి విద్యుత్ వైర్లు వెల్లడం వలన విద్యుత్ వైర్ల లో ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడం వలన దండెములకు విద్యుత్ సరఫరా అయ్యి షాక్ గురయ్యే ప్రమాదం ఉందని, కనుక ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలి . అలాగే ఇంటి ముందు రేకులకు కూడా విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని వివరించారు. కనుక విద్యుత్ సరఫరా వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెంలకు, రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు.ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం, వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్



వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున, కరెంటు మోటార్లను కాని, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదు. వ్యవసాయ పంపుసెట్లను మరియు స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయవలెను. విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయి. ఎర్త్ చేయబడని మోటార్లు, స్టార్టర్లు, జి.ఐ. పైపులు, ఫుట్ వాల్వ్ లు అత్యంత ప్రమాదకరం. ఎర్తింగ్ అనేది చాలా సులభంగా చేసుకోవచ్చు. రైతులు, వినియోగదారులు స్వయంగా తమ సొంత కరెంట్ పనులను చేసుకోకూడదని అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్ తో పనులు చేసుకోగలని విజ్ఞప్తి చేస్తున్నారు.పశువుల యాజమానులు పశువులను మేతకు తీసుకువెళ్ళినప్పుడు కరెంట్ ట్రాన్స్ఫార్మర్లు , స్థంబాలు దగ్గరికి వెళ్లకుండా కాపరి వాళ్ళు జాగ్రత్త వహించాలని కోరారు.ఇంటి వైరింగ్ కు సరైన ఎర్తింగ్ చేయండి . మరియు నాణ్యమైన ప్లగ్గులు, సెల్ ఫోన్ చార్జర్లను ఉపయోగించండి. ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అనధికారంగా ఫ్యూజులు మార్చడం, రిపేరుచేయడం, ఎబి స్విచ్లు ఆపరేట్ చేయడం , కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరం.మోటారు రిపేరు అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్ తో రిపేర్లు చేయించండి.వ్యవసాయ మోటార్లకు మరియు గృహాలలో అతుకులు (%యిశీఅ్ం% ) లేని సర్వీసు వైరును మాత్రమే ఉపయోగించండి.సెల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకి మాట్లాడం వలన షాక్ కు గురై చనిపోతున్నారు. దయచేసి చార్జింగ్ బంద్ చేసి మాట్లాడవలసిందిగా వినియోగదారులను కోరడమైనది. ఎవరికైనా పొరపాటున కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గరలోని వ్యక్తులు షాక్ కు గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతృతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకోరాదు. షాక్ కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని (కర్ర, ప్లాస్టిక్ లాంటి) వస్తువుల వాడడమే సరియైన పరిష్కారం. వినియోగదారుల గృహాలలోని నాణ్యమైన వైరింగ్ లేకపోవడం వల్ల , నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం వలన, రైతులు స్విచ్ బోర్డు/మోటార్ స్టార్టర్ ల దగ్గర భద్రత ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించక పోవడం వలన విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని అన్నారు . నాణ్యమైన విద్యుత్ పరికరాలు (ఐఎస్ఐ ) మార్క్ గలవి వాడగలరని కోరుచున్నాము . గ్రామీణ వినియోగదారులు తమ పరిధిలోని క్షేత్ర స్థాయి విద్యుత్ సిబ్బంది లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ , సబ్ ఇంజనీర్ , సెక్షన్ ఆఫీసర్ ను సంప్రదించి సేవలను పొందండి. విద్యుత్ అంతరాయానికి సంబంధించిన సమస్యలు ఉంటే ప్రజలు వాటి పరిష్కారం కోసం విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు అన్నారు.

# వైరాలో జరిగే జిల్లా మహాసభను జయప్రదం చేయండి

కల్లూరు ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి):

టియుసిఐ ఆధ్వర్యంలో ఈనెల 13న వైరాలో జరిగే జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని మండలాల్లో ప్రదర్శనలు చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు వెంకన్న తెలియజేశారు.ఈ సందర్భంగా టియుసిఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఏ.వెంకన్న,హమాలీ సంఘం జిల్లా అధ్యక్షులు పుల్లారావు మాట్లాడుతూ కేంద్రంలో




నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,ప్రభుత్వ రంగసంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 25 వేల రూపాయలు ఇవ్వాలని,నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొస్తున్న వ్యవసాయ మార్కెట్ చట్టాలను వెనక్కి తీసుకోవాలని,ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరణ ఆపాలని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని అన్నారు.హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.వైరా పట్టణంలో జరుగు టియుసిఐ ప్రథమ మహాసభకు కార్మికులు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ కల్లూరు ఏరియా అధ్యక్షులు బి సత్యం,మాధవరావు, కోటేశ్వరావు,జె.మాల్యాద్రి,ఎం నాగేశ్వరావు,వెంకటేశ్వరావు, లచ్చిరాం,కె.లాజరు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోనే కీలక పాత్ర పోషించేది ఎన్ఎస్‌యుఐ :ఎమ్మెల్యే మట్టా

సత్తుపల్లి ఏప్రియల్9(ప్రజా జ్యోతి).

ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు అర్వపల్లి సందీప్ గౌడ్ఆధ్వర్యంలో బుధవారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్



మట్టా రాగమయి దయానంద్ హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి ద్విచక్ర వాహనంపై భారీ ర్యాలీ తీసి అనంతరం పార్టీ జెండాని ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి, అందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని,విద్యా విభాగంలో ఎంతో మంది కష్టపడి అనేక ఉన్నత పదవులు ఉన్నారని,నేటి సమాజంలో అసాంఘిక కార్యక్రమాలపై ఎన్ ఎస్ యు ఐ పోరాడాలని తెలియజేశారు. వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు,కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, దోమ దీపక్,కన్నెగంటి లోకేష్, జోలగడ్డ రాజు, వంశీ,తేజ రాజా,ప్రశాంత్,ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఉన్నారు.

# అన్ని రంగాల్లో ఆడపిల్లలదే అగ్రస్థానం

## ఎంపీడీవో చంద్రశేఖర్

కల్లూరు ఏప్రియల్ 09(ప్రజా జ్యోతి):

విద్యా,వైద్య,క్రీడారంగం తదితర అన్ని రంగాలలో మహిళలు సాధించే విజయాలు అగ్రస్థానంలో ఉన్నాయని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. ఐసిడిఎస్ కల్లూరు ప్రాజెక్టు ఆధ్వర్యంలో కల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలో శ్రీరాంపురం లోని మేరుగు



మౌనిక,దుర్గాప్రసాద్ బాలింత గృహములో నిర్వహించిన మా ఇంటి మణి దీపం కార్యక్రమంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆడపిల్లలను ప్రోత్సహించాలని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బేటి జన్మోత్సవవ్ కార్యక్రమంలో భాగంగా న్యూ బార్న్ బేబీ సెలబ్రేషన్ ప్రోగ్రాం ను బాలింతల గృహాలకు వెళ్లి కుటుంబ సభ్యులందరినీ సన్మానించే విధానాన్ని అభినందించారు. సిడిపిఓ నిర్మల జ్యోతి పర్యవేక్షణలో మేరుగు మౌనిక, దుర్గాప్రసాద్ దంపతులను, కుటుంబ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్ బాక్స్,ప్రశంసా పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏసీడీపి రత్తమ్మ,ఐసిడిఎస్ సూపర్వైజర్లు భవాని,సంధ్యారాణి,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పాఠశాలలో ఉచిత పాలిసెట్ శిక్షణ

## ఏరియా జిఎం వీసం కృష్ణయ్య

ఇల్లందు, ఏప్రిల్ 9, ప్రజాజ్యోతి :




ఇల్లందు ఏరియాలో 2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థులకు ఉచితంగా పాలీసెట్ శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు ఏరియా జిఎం వీసం కృష్ణయ్య తెలిపారు. బుధవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఇల్లందు సింగరేణి కాలరీస్ ఏయిడెడ్ ఉన్నత పాఠశాలలో ఈనెల 10 నుంచి పాలిసెట్ శిక్షణ ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణను స్థానిక విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాల కోసం ఇల్లందు ఏరియా సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయులును సంప్రదించాలన్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ లో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా

సత్తుపల్లి ఏప్రియల్9(ప్రజా జ్యోతి):

ఏఐసీసీ పిలుపుమేరకు జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ పట్టణంలోని




18 వ వార్డులో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బుధవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని 18వార్డులో నినాదాలు చేసుకుంటూ ర్యాలీ తీశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మన జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనకు అందించిన రాజ్యాంగ హక్కులను భంగం కలిగిస్తున్నారు అంటూ, రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తే నిరుపేదలకు చాలా అన్యాయం జరుగుతుందని, రాజ్యాంగాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ మార్పు చేయొద్దని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమల ఆనందబాబు పట్టణ అధ్యక్షుడు గాదే చెన్నారావు చల్లగుండ్ల నరసింహారావు కమల్ పాషా బట్ట చెన్నారావు మానుకోట ప్రసాద్ గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి గంగ్ర విజయ సారధి రెడ్డి రఫీ యునిస్, కొప్పుల నరేంద్ర రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు సందీప్ గౌడ్ దోమ దీపక్ తదితరులు ఉన్నారు.

# తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక ఆడపిల్ల

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## ప్రేమానురాగాలకు ప్రతీకైన అమ్మాయి పుట్టడం అదృష్టం

## అమ్మాయిలను బాగా చదివించాలి

## సన్నబియ్యం లబ్ధిదారులైన అమ్మాయి తల్లిదండ్రులతో కలిసి భోజనం

ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:

ప్రేమానురాగాలకు ప్రతీకైన ఆడపిల్ల పుట్టడం తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్





ఖాన్ అన్నారు. మా పాప మా ఇంటి మణి దీపం కార్యక్రమంలో భాగంగా ఖమ్మం పట్టణం సారధి నగర్ లోని మౌనిక - సురేష్ దంపతులకు 2025, మార్చి 1న ఆడపిల్ల జన్మించిందని, ఈ సందర్భంగా బుధవారం ఈ కుటుంబానికి జిల్లా కలెక్టర్ స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, బట్టలు, సర్టిఫికెట్ అందించి తల్లిదండ్రులను, అత్తమామలు ఆరూరి మంగమ్మ, ఆరూరి నరసింహాలను శాలువాలతో సత్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక ఆడపిల్ల అని, ఆడపిల్ల పుడితే భారంగా భావించకుండా అదృష్టంగా భావించి అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి సొంత ఆదాయ వనరులు సంపాదించుకున్న తర్వాత మాత్రమే పెళ్లి గురించి ఆలోచించాలని, ఆడపిల్లల భావాలకు గౌరవం ఇవ్వాలని తెలిపారు. ఇంటిలో అమ్మాయిలు ఉంటే ఇల్లు కళ కళ లాడుతుందని, ప్రతి ఆడపిల్లను ఉన్నత చదువులు చదివించాలని, కుటుంబానికి గొప్ప పేరు తీసుకుని వస్తుందని అన్నారు. మౌనిక - సురేష్ దంపతుల కోరిక మేరకు పెద్ద పాప రితికకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అక్షరాభ్యాసం గావించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి సన్న బియ్యం అందిన వివరాలు తెలుసుకుని, కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. రామ్ గోపాల్ రెడ్డి, ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్ రవి కుమార్, సిడీపీఓ వీరభద్రమ్మ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుతున్న లైట్లు.. తిరుగుతున్న ఫ్యాన్లు..!

**-సింగరేణిలో విద్యుత్ దుర్వినియోగం..!**

**-జియం కార్యాలయం, వైద్యశాలలో ఖాళీ కుర్చీలకు కూలర్లు, ఫ్యాన్లు**

**-విద్యుత్ ఆదాపై కార్మిక వాడల్లో ఆకస్మిక తనిఖీలు**

**-మరి అధికారుల కార్యాలయాల్లో దుర్వినియోగంపై పట్టింపేది..!**

**-విద్యుత్ ఆదాపై సీ అండ్ ఎండి ఆదేశాలు భేఖాతర్**

ఇల్లెందు, ఏప్రిల్ 9, ప్రజాజ్యోతి :

మనం సలహాలు ఇస్తాం.. కానీ మనం పాటించాల్సిన అవసరం లేదనేది సింగరేణిలో విద్యుత్ దుర్వినియోగాన్ని చూస్తే అర్థమవుతుంది. విద్యుత్ ఆదాపై కార్మిక వాడల్లో కార్మిక



కుటుంబాలకు అవగాహన కల్పించే అధికారులే విద్యుత్ దుర్వినియోగానికి పాల్పడడం చెప్పుకోదగ్గ విషయమనే చెప్పొచ్చు. అసలే వేసవికాలం కావడంతో విద్యుత్ వినియోగం ఎక్కువగానే ఉంటుంది. అలాంటిది విలువైన విద్యుత్తును ఇష్టానుసారంగా జిఎం కార్యాలయం, సింగరేణి వైద్యశాలలో దుర్వినియోగం జరుగుతుందనడంలో అతిశయోక్తి లేదు. ఒకవైపు సంస్థ సీ అండ్ ఎండి విద్యుత్ వినియోగాన్ని అవసరమైన మేరకు వినియోగించుకోవాలని విద్యుత్ దుర్వినియోగానికి పాల్పడకూడదని చెబుతున్నప్పటికీ అధికారులే పెడచెవిన పెడుతుండడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇల్లందు ఏరియాకు దిశా నిర్దేశం చేసే జియం కార్యాలయంలోనే విద్యుత్ దుర్వినియోగం జరుగుతుందంటే పరిస్థితిని ఇట్టే అర్థం చేసుకోవచ్చనేది వాస్తవం. అధికారులకు ఏమాత్రం విద్యుత్ ఆదాపై శ్రద్ధ లేదని ఖాళీగా ఉన్న కుర్చీలకు కూలర్లు, ఫ్యాన్లు తిరుగుతుండడమే నిదర్శనంగా చెప్పుకోవచ్చు. అధికారులు తమ కుర్చీలను వదిలి బయటకు వచ్చే సమయంలో విద్యుత్ ఆదాపై దృష్టి పెట్టుకొని ఫ్యాన్లు, లైట్లు, కూలర్లు ఆఫ్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ అధికారులమని సిబ్బంది చూసుకుంటారనే ధీమాలో అలానే వదిలి వెళ్లడంతో అవి కాస్త విద్యుత్ దుర్వినియోగానికి దారితీస్తుందని స్పష్టమవుతుంది. వాస్తవానికి ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ వినియోగానికి బిల్లులు చెల్లిస్తుంటారు. కానీ సింగరేణిలో కార్యాలయాలు, క్వార్టర్లకు ఎటువంటి బిల్లులు లేకపోవడంతో ఇష్టానుసారంగా విద్యుత్తును వినియోగిస్తున్నారని, పట్టపగలే వెలుగుతున్న లైట్లు అవసరం లేకున్నా తిరుగుతున్న ఫ్యాన్లు, కూలర్లను బట్టి అర్థమవుతుంది.




**సింగరేణి సి అండ్ యండి ఆదేశాలు బేఖాతర్**

సింగరేణిలో వేసవికాలంలో విద్యుత్తు ఆదా చేయాలని ఒకవైపు సీ అండ్ ఎండితో సహా ఉన్నతాధికారులు తగు సూచనలు ఇస్తున్నప్పటికీ వాటిని ఆచరించడంలో అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహారించడం గమనార్హం.విద్యుత్ ఆదాపై కార్మికవాడలో ఆకస్మిక తనిఖీలు చేపట్టే ఏరియా వర్క్ షాప్ అధికారులు సింగరేణి కార్యాలయాలలో మాత్రం విద్యుత్ దుర్వినియోగంపై దృష్టి సారించకపోవడం ఏమిటని పలువురు కార్మికులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. దిశా నిర్దేశం చేసే అధికారులే నిబంధనలను పట్టించుకోకపోవడం ఏమిటని అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సింగరేణి కార్యాలయం, వైద్యశాలలో విద్యుత్తు దుర్వినియోగం కాకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్మికులు కోరుతున్నారు.

# పోషక విలువలు కలిగిన ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

## ఐసిడిఎస్ సిడిపిఓ నిర్మల జ్యోతి

కల్లూరు ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి):

గర్భిణీలు,బాలింతలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్య వంతులుగా తయారవుతారని సిడిపిఓ నిర్మల జ్యోతి అన్నారు.ఏసిడిపిఓ రత్తమ్మ ఆధ్వర్యంలో గృహ సందర్శనలో భాగంగా బాలింత




మేరుగు మౌనిక గృహములో నిర్వహించిన పోషణ పక్వాడ్ కార్యక్రమంలో నిర్మల జ్యోతి మాట్లాడుతూ గర్భిణీగా గుర్తించిన రోజు నుంచి బిడ్డ పుట్టే వరకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.గర్భిణీ గా గుర్తించిన వెంటనే అంగన్వాడీ కేంద్రంలో పేరు నమోదు చేసుకుని టీచర్ ఇచ్చే సలహాలు,సూచనలు పాటించాలన్నారు.రత్తమ్మ మాట్లాడుతూ ఏప్రిల్ 8 నుంచి 22 వరకు 15 రోజులు పోషణ పక్వాడ్ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్,ఐసిడిఎస్ సూపర్వైజర్లు సంధ్యారాణి,భవాని, వెంకటమ్మ,అంగన్వాడీ టీచర్లు లి ల్లీ జానీ,ప్రశాంతి,రాణి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రుణాలు ఇవ్వాలి

## టియంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్యామ్

ఇల్లందు, ఏప్రిల్ 9, ప్రజాజ్యోతి :

పాన్ కార్డు, సిబిల్ స్కోర్, ఇతర ప్రైవేట్ సంస్థల్లో తీసుకున్న రుణాలతో సంబంధం లేకుండా ప్రభుత్వ రుణాలు ఇవ్వాలని దళితరత్న, టియంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్యామ్ మాదిగ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిలకు రిజిస్టర్ పోస్టు ద్వారా వినతిపత్రం పంపారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం రాజీవ్ యువ వికాసం అనే పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి ప్రజల కోసం ప్రవేశపెట్టిన ఈ పథకం, ఆన్లైన్ చేసే క్రమంలో పాన్ కార్డును కూడా జత చేయమనే పరిస్థితి నెలకొందన్నారు. ఇలా సిబిల్ స్కోర్, ప్రైవేట్ సంస్థలో తీసుకునే రుణాల వల్ల లబ్ధిదారులను ఇబ్బందులు పెట్టకుండా, పేదలకు ఎస్సి, ఎస్టి, బీసీ, క్రిస్టియన్ మైనారిటీ, ముస్లిమ్ మైనారిటీ, ఇతర మైనార్టీ ప్రజలకు రుణాలు మంజూరు చేసేలా సంబంధిత బ్యాంకుల ఉన్నత స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

# ఘనంగా రేగా జన్మదిన వేడుకలు

ఇల్లందు, ఏప్రిల్ 9, ప్రజాజ్యోతి :

బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు జన్మదిన వేడుకలను బుధవారం బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బుధవారం మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ కార్యాలయం వద్ద



దిండిగల రాజేందర్ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిలివేరు సత్యనారాయణ, ఎస్. రంగనాథ్, పరుచూరి వెంకటేశ్వర్లు, అజ్మీర భావ్ సింగ్ నాయక్, నెమలి ధనలక్ష్మి, మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, గిన్నారపు రాజేష్, సాత్తాల హరి కృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, కడగంచి వీరస్వామి, చాంద్ పాషా, లలిత్ కుమార్ పాసి, తోటకూర శ్రీకాంత్, ఘాజి, గడ్డి శ్రీను, కొండ్రు రవికాంత్, వార రమేష్, మూలుగుండు ఉపేందర్, రామ్ లాల్ పాసి, కిషన్ పాసి, బజారు సత్యనారాయణ, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ జన్మదిన వేడుకలు

ఇల్లందు, ఏప్రిల్ 9, ప్రజాజ్యోతి :

ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు జన్మదిన వేడుకలను బుధవారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ తో జన్మదిన కేకును కట్ చేపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ 3 కార్యదర్శి నరేష్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, సిబ్బంది పాల్గొన్నారు.



## జన వికాస ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

తొర్రూరు, ఏప్రిల్ 9 ( ప్రజా జ్యోతి )

బాలవికాస అనుబంధ సంస్థ అయిన జనవికాస ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని హరిపిరాల గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా




చలివెంద్రం ధాత,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తోట అశోక్ మాట్లాడుతూ వేసవికాలంలో బాటసారులకు దాహార్తిని తీర్చడానికి చాలివేంద్రాలు పెట్టించడం జరిగిందని అన్నారు. బాలవికాస సేవలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతి సెక్రటరీ దేవేందర్,బాలవికాస మెయిన్ కోఆర్డినేటర్ ఎం. రమ,కారొబార్ బుచ్చిలింగం, వల్లపు రాఘవులు, సుధాకర్, రమేష్,రాము, బాలవికాశ మహిళలు, రేష్మ, సరిత, రమ్య, యమున, అర్చన, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రా రాజేశ్వరరావు 31వ వర్ధంతి

ఇల్లందు, ఏప్రిల్ 9, ప్రజాజ్యోతి :

భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి, కమ్యూనిస్టు పార్టీ నిర్మాతలో ఒకరైన చంద్రా రాజేశ్వరరావు 31వ వర్ధంతి వేడుకలను బుధవారం సిపిఐ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. చంద్రా రాజేశ్వరరావు చిత్రపటానికి సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కె. సారయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రా రాజేశ్వరరావు తన యావదాస్తిని పేద ప్రజలకు పంచిన మహా వ్యక్తి అని కొనియాడారు. జనసేన దళ్ స్థాపించి బెజవాడ రౌడీల గుండాల్లో సింహ స్వప్నం అయ్యాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్, నాయకులు బొల్లి కొమరయ్య, మోజేష్, కాశ బోయిన నాగేష్, బొప్పిశెట్టి సత్యనారాయణ, బజారు ఆంజనేయులు గౌడ్, గూళ్ల ధర్మేందర్, వలి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ నాయకులపై అక్రమ కేసులు కొట్టివేత

### – ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి లిక్కి బాలరాజు

భద్రాచలం టౌన్, ఏప్రిల్ 9, ప్రజాజ్యోతి :

విద్యారంగ సమస్యలపై పోరాడుతున్న క్రమంలో ప్రభుత్వం బనాయించిన కేసు తొమ్మిది సంవత్సరాల తర్వాత బుధవారం కొట్టివేసి ఎస్ఎఫ్ఐ నాయకత్వాన్ని నిర్దోషులుగా గుర్తించిందని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి లిక్కి బాలరాజు ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఏజెన్సీ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని 2016 సంవత్సరంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంఘర్షణ సైకిల్ యాత్ర చేపట్టి పదిహేను రోజులపాటు పద్దెనిమిది మండలాలు పద్నాలుగు



వందల కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేసి హాస్టల్ విద్యార్థుల సమస్యలను అధ్యయనం చేశామని, యాత్ర ముగింపు సందర్భంగా ఏజెన్సీ పరిధిలో ఉన్న హాస్టల్ విద్యార్థుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఉద్దేశంతో ఐటిడిఏ అధికారులు ఏజెన్సీ విద్యాశాఖ అధికారులను ఎస్ఎఫ్ఐ నాయకత్వం కలిసి సమస్యలు వివరించే ప్రయత్నం చేయగా ఆనాటి ప్రభుత్వం అక్రమంగా కేసులు బనాయించిందని ఆయన తెలియజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లిక్కి బాలరాజు, భద్రాచలం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా పని చేసిన కొండ చరణ్ మడకం సతీష్ లను వారం రోజులపాటు జైల్లో ఉంచారని తెలియజేశారు. 2016లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు తాము జైల్లోనే చేసుకున్నామని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. తొమ్మిది సంవత్సరాల పాటు విచారణ జరిపిన అనంతరం భద్రాచలం కోర్టు కేసు కొట్టి వేసిందని తెలియజేశారు. కేసు కొట్టివేయడానికి సహకరించిన అడ్వకేట్ ప్రసాద్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఆనాడు ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర ఫలితంగా ఏజెన్సీ హాస్టల్ విద్యార్థులకు ఆర్వో వాటర్ ప్లాంట్, విద్యార్థులకు వైద్య సదుపాయం అందించడానికి స్థానికంగా ఏఎన్ఎం లను ఏర్పాటు చేశారని, విద్యార్థులకు మెడికల్ చెకప్ కోసం 105 వాహనాన్ని ఏర్పాటు చేశారని నోట్ బుక్స్ యూనిఫామ్ అందించారని ఆయన గుర్తు చేశారు.

## పవర్ లిఫ్టింగ్ ఎంపిక పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

భద్రాచలం టౌన్, ఏప్రిల్ 9, ప్రజాజ్యోతి :

హైదరాబాద్ నగరంలో ఏప్రిల్ నెలలో 18, 19 తేదిలో రామంతపూర్ లో జరుగు క్లాసిక్ పవర్ లిఫ్టింగ్, మే నెలలో మేడ్చల్ లో ఎక్విప్పడ్ పోటీలకు పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుల ఎంపిక భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ లో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ పోటీలలో పాల్గొని విజయం సాధించాలని తెలిపారు. భద్రాచలంలో అత్యాధునిక పరికరాలతో ఏర్పాటుచేసిన సిటీ స్టైల్ జిమ్ సెంటర్ ను అందరూ ఉపయోగించుకోవాలని పట్టణ ప్రజలకు ఈ సందర్భంగా సూచించారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా అనారోగ్యం బారిన పడకుండా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ జీవి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి మల్లేష్, లకావత్ వెంకటేశ్వర్లు, భీమవరపు వెంకటరెడ్డి , గాదె మాధవరెడ్డి, కురునాల వెంకటేశ్వర్లు, రంగారావు క్రీడాకారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలి: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాల కల్పనకు చర్యలు

### వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్‌లి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

మెరుగైన సేవలతో ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లా ప్రధాన ఆసుపత్రిలో వసతులు, వైద్య కళాశాల లో సౌకర్యాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో సౌకర్యాల మెరుగుపర్చుటకు చర్యలు చేపట్టాలన్నారు. టాయిలెట్ల మరమ్మత్తులు, అవసరమైన క్రొత్త తాయిలెట్ల నిర్మాణంనకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. విభాగాల వారిగా కావాల్సిన సౌకర్యాల నివేదిక ఇవ్వాలన్నారు. ఓపి గదులు చిన్నవిగా ఉండడం వల్ల ఇబ్బందిగా ఉన్నట్లు, సరిపోవు విధంగా ప్రత్యామ్నాయ గదులు చూడాలన్నారు. మరో అంతస్తు, లిఫ్ట్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. రేడియాలజిస్ట్ తదితర కావాల్సిన సిబ్బందిని అవుట్ సోర్సింగ్ పై నియామకానికి చర్యలు తీసుకోవాలని, లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాల వసతులు,



కావాల్సిన పరికరాలు, టెస్టింగ్ కిట్స్, మందుల జాబితా సమర్పించాలన్నారు. ఎలక్ట్రిషియన్, ప్లంబర్ మరమ్మతులపై దృష్టి పెట్టాలన్నారు. ఆరోగ్యశ్రీ వార్డ్ ను అభివృద్ధి చేయాలన్నారు. ఆరోగ్యం ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కని, ప్రజలకు నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించే బాధ్యత మనపై ఉందని కలెక్టర్ అన్నారు. ప్రతి విభాగాధిపతిని వారి వారి విభాగంలో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సౌకర్యాల విషయమై వెంటనే చర్యలు చేపట్టనున్నట్లు అన్నారు.

వైద్యాధికారులు సేవాదృక్పథంతో ప్రజలకు వైద్య సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, ఉప జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. సైదులు, వైద్యాధికారులు, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ షఫీయుల్లా, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వివోఏ చేసిన తప్పిదంతో శ్రీనిధి సహాయం నిలిపివేశారు

- -శ్రీ నిధి చెల్లింపులో అవినీతి జరిగిందనే వివోఏ ను తొలగించాం
- -ఇకముందు డ్వాక్రా సంఘాల మహిళలకే వివోఏ బాధ్యతలు
- -అల్లాపూర్ గ్రామ సంఘంలో తీర్మాణం
- -వచ్చేనెల 13న కొత్త వివోఏ నియామకం
- -వివరాలు వెల్లడించిన ఐకేపీ ఏపిఎం

తాండూర్ ఏప్రిల్ 9ప్రజా జ్యోతి :

గత రెండేళ్ల క్రితం వివోఏ చేసిన అవినీతి తప్పిదంతోనే ఈ గ్రామానికి శ్రీనిధి సహాయం అందడం లేదంటూ తాండూరు మండలం అల్లాపూర్ గ్రామ సంఘంలో ఐకెపి ఎపిఎం ఆనంద్ కుమార్ వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు డ్వాక్రా సంఘాల మహిళలతో ఏర్పాటు చేసిన గ్రామ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండేళ్ల క్రితం జరిగిన సోషల్ ఆడిట్ సమయంలో డ్వాక్రా సంఘాల మహిళల నుండి వసూలు చేసిన శ్రీనిధి డబ్బులను జమ చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి అవినీతికి పాల్పడ్డారని ఉద్దేశంతో అప్పటి డిఆర్ డి ఓ ముగ్గురు వివోఏ లను తొలగించడం జరిగిందని చెప్పారు. అందులో తాండూర్ మండలంలోని జిన్గుర్తి గ్రామంలో వివోఏ గా విధులు నిర్వహిస్తున్న శివరాం,అల్లాపూర్ గ్రామంలోని వివోఏ యూసుఫ్,కరన్ కోట్ వివో ఏ మణెమ్మ,లను తొలగించడం జరిగిందని చెప్పారు. ఎట్టి పరిస్థితిలోను డ్వాక్రా సంఘాల మహిళలు ఎవరికి కూడా అదనంగా ఎటువంటి డబ్బులు చెల్లించవద్దని సూచించారు. మండల సమైక్యకు చెల్లించాల్సిన వాటా దనం రుసుము తప్ప మరే విదంగాను డబ్బులు చెల్లించవద్దన్నారు. అల్లాపూర్ గ్రామ సంఘంలోని ఓ సంఘానికి వచ్చిన బ్యాంకు లోన్ డబ్బుల నుంచి రూ 10వేల రూపాయల డబ్బులు తొలగించిన వివో ఏ యూసుఫ్ కు ఎందుకు ఇచ్చారని బుధవారం జరిగిన గ్రామ సంఘం సమావేశంలో ఐకెపీ ఏపీఎం ప్రశ్నించారు. ఆ సంఘం బాధ్యతలు సంఘం లీడర్ వద్ద ఉంటాయని ఖాతాలో జమ ఉన్న డబ్బులు ఎందుకు తీసారో కూడా అవగాహన లేకపోతే ఎలా అని గుర్తు చేశారు.



ఇకమీదట తొలగించిన వివో ఏ యూసుఫ్ అల్లాపూర్ గ్రామ సంఘానికి సంబంధించిన లావాదేవీల పుస్తకాలు రాయడానికి వీలులేదని తీర్మానించారు. తదుపరి సమావేశం వచ్చేనెల 13న ఉంటుందని ఏకగ్రీవంగా తీర్మానించారు. అట్టి సమావేశంలోనే ఓ సంఘానికి చెందిన చదువుకున్న మహిళకు వివోఏ బాధ్యతలను అప్పగిస్తామని చెప్పారు. ఇట్టి సమావేశంలో గ్రామ సంఘం ప్రతినిధులు , ఐకిపీ సిబ్బంది అనుసుజా, ప్రభు,సంధ్యా తదితరులు ఉన్నారు.

## మేడిపల్లి ఓసిపిని పరిశీలించిన సింగరేణి ఆర్జీవన్ అధికారులు

గోదావరిఖని , ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి):

నీటి ఎద్దడిని అధిగమించేందుకు సింగరేణి యాజమాన్యం నీటి బిందువు – జల సింధువు అనే విశిష్ట కార్యక్రమానికి శ్రీకారం



చుట్టింది. దీనిలో భాగంగా సింగరేణి అర్జీ1 జిఎం డి.లలిత్ కుమార్ ఆదేశాల మేరకు అధికారుల బృందం మూతపడిన మేడిపల్లి ఓసిపి తో పాటు పరిసర ప్రాంతాలను పరిశీలించింది. అక్కడ సుమారు 6.26 హెక్టార్ల విస్తీర్ణంలో 7 ట్యాంకుల నిర్మానం కోసం అనువైన స్థలాలను అధికారుల బృం గుర్తించింది. గుర్తించిన ప్రదేశాలలో వాటర్ ట్యాంక్ లను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్ఓటు జిఎం గోపాల్ సింగ్,ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్,ఎస్.సి సివిల్,వర వరప్రసాద్,ఏరియా సెక్యూరిటి అధికారి వీరా రెడ్డి,మేనేజర్ మల్లిఖార్జున్ యాదవ్ పాల్గొన్నారు.

## సవాళ్లకు అనుగుణంగా పోలీస్ శాఖ సన్నద్ధం

అరికట్టేందుకు ఐజీ ర్యాంక్ అధికారిని ప్రత్యేకంగా నియమించామన్నారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం నార్కోటిక్స్ బ్యూరో ఏర్పాటుచేసినట్లు వెల్లడించారు. పరిశ్రమల్లో మహిళా ఉద్యోగుల రక్షణ కోసం షీ టీ–మ్‌ను ఏర్పాటు చేయడం, వారి ప్రయాణ సౌకర్యార్థం షీ షటిల్ బస్సులు అందుబాటులోకి తేవడం వంటి చర్యలను వివరించారు. తెలంగాణ వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో మెరుగైన పోలీస్ నిఘా , ప్రజా భద్రతపై రాష్ట్ర డీజీపీ జితేందర్‌తో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సాంకేతిక పోలీసింగ్, సైబర్ భద్రత, మహిళా ఉద్యోగుల రక్షణ, ప్రభుత్వ–ప్రైవేట్ రంగాల భద్రతా సహకారంపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీజీపీ జితేందర్ మాట్లాడుతూ, ప్రభుత్వ–ప్రైవేట్ రంగాల మధ్య భద్రత విషయంలో అంతరాన్ని తగ్గించడమే ఈ




సమావేశ ఉద్దేశం అన్నారు. పరిశ్రమల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. వేధింపులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటు–న్నామన్నారు. గత ఐదేళ్లలో తెలంగాణ ప్రభుత్వం పోలీస్ శాఖకు రూ.800 కోట్లు మంజూరు చేసినట్లు– జితేందర్ తెలిపారు. 100 డయల్ సేవలు మెరుగు పడటంతోపాటు పోలీస్ పనితీరు దేశంలోనే కాక, అంతర్జాతీయంగా ప్రశంసలందుకుంటోందని పేర్కొన్నారు. తెలంగాణలో అన్ని రంగాల అభివృద్ధి పోలీస్ భద్రతపై ఆధారపడి ఉంది. శాంతి భద్రతలను కాపాడడంలో మా బాధ్యతను నిజాయితీగా నిర్వర్తిస్తున్నాం, అని డీజీపీ జితేందర్ తెలిపారు. ఈ సమావేశం వాణిజ్య, పరిశ్రమల రంగం నుంచి విశేష స్పందన పొందింది. భద్రత , నిఘాపై ప్రభుత్వ నిర్ణయాలు పరిశ్రమల విశ్వాసాన్ని పెంచుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమైంది.

## వికలాంగులను తక్కువగా చూడరాదు

### -వికలాంగులకు ఓటు హక్కు కల్పించాలి: ఎసిపి శ్రీరామ్ ఆర్య

నగర్ కర్నూల్, ఏప్రిల్ 09ప్రజా జ్యోతి:

రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ చైర్మన్ మరియు సెక్రెటరీ ఆదేశాల మేరకు బుధవారం తెలకపల్లి



మండలం కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో లీగల్ సర్వీసెస్ టు పర్సన్స్ విత్ మెంటల్ నెస్ అండ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజేబులిటీస్ స్కీం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు తమ హక్కులు పొందే విధంగా కేంద్ర రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని,వైకల్యం కారణంగా దివ్యాంగులను తక్కువ చూపు చూడరాదని,వ్యక్తిగత స్వేచ్ఛను హరించరాదని, వారికి అనువైన వసతి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. వైకల్యం గల వ్యక్తులను ఏ పద్ధతిలోనైనా హింసించడం,క్రూరంగా ప్రవర్తించడం, అనుమతి లేకుండా పరిశోధనలు చేయడం,దాడి చేయడం,బెదిరించడం, ఆహారం ఇవ్వకపోవడం,లైంగికంగా వేధించడం వంటి చర్యలు ఎవరైనా చేసినట్లయితే వారికి ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుందని 50 వేల నుంచి 5 లక్షల వరకు జరిమానా విధించబడుతుందని,తల్లిదండ్రుల నుండి,కుటుంబ సభ్యుల నుండి దివ్యాంగులను అకారణంగా విడదీయరాదని ప్రతి వికలాంగుడికి ఓటు హక్కు కల్పించి విద్యా సంస్థల్లో వివక్ష లేకుండా ప్రవేశాలు కల్పించడం అందరితో సమానంగా విద్య వినోదాత్మక అవకాశాలు కల్పించాలని భవనాలు ప్రాంగణం ఇతర వస్తువులన్నింటిని వైకల్యం గల పిల్లలకు అనవుగా అందుబాటులో ఉండునట్లు చూడాలని సంజ్ఞా భాష బ్రెయిలీ లిపిలో అర్హత గల, వైకల్యం గల ఉపాధ్యాయులను నియమించాలని వయోజన విద్యానందించి వృత్తి శిక్షణ స్వయం ఉపాధి ఏర్పాటు చేసి వారికి తగిన పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు రుణ సదుపాయం ఏర్పాటు చేసి వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని దివ్యాంగులకు కూడా క్రీడా ఉత్సవాలు నిర్వహించి వారి భాగస్వామ్యం కల్పించాలని అన్నారు ఇతర సమస్య లేవైనా ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 14416 కు ఫోన్ చేసి రక్షణ పొందాలని అన్నారు ఉచిత న్యాయ సలహాలు కొరకు 15100 కు సంప్రదించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు సంతోష్ వార్డెన్ రవి ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## పంట పండించే ఏ రైతు కూడా నకిలి విత్తనాలతో మోసపోకుండా చూడాలి:జిల్లా ఎస్పీ టీ శ్రీనివాసరావు

### ప్రజలలో పోలీస్ వ్యవస్థ పై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా విధులు నిర్వహించాలి

గద్వాల ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి ప్రతినిధి):

పంట పండించే ఏ రైతు నకిలీ విత్తనాలతో మోసపోకుండా చూడాల్సిన బాధ్యత పోలీస్ పై ఉందని,ఎట్టి పరిస్థితుల్లోనూ జిల్లాలోకి నకిలీ విత్తనాలు రావడం గానీ,వినియోగం కానీ జరగకుండా చూడాలని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు.రెండు రోజుల పాటు గౌరవ రాష్ట్ర డీజీపి రాష్ట్రం లోని అన్ని పోలీస్ కమిషనరేట్ ల పోలీస్ అధికారులతో,జిల్లా ఎస్పీ లతో నేరాల పై రివ్యూ సమావేశ నిర్వహించి పలు సూచనలు ఇచ్చిన సందర్భంగా బుధవారం జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించి,ప్రజాలలో పోలీస్ పై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా చేపట్టాల్సిన విధులు,నేరాల నియంత్రణ,శిక్షల శాతం పెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,రాబోయే వర్ష కాలం ను దృష్టిలో ఉంచుకొని ఇతర రాష్ట్రాల నుండి నకిలీ సీడ్స్ జిల్లా లోకి రావడం గాని, జిల్లా నుండి రవాణా కానీ జరగకుండా పూర్తిగా నియంత్రించాలని,అందుకు సహకరించిన వారిని కఠినంగా శిక్షించాలని,అవసరం ఐతే పిడి యాక్ట్ క్రింద కేసులు నమోదు చెయ్యాలని ఆదేశించారు. ఆరుగాలం శ్రమించి పంటలను పండించే రైతన్న నకిలీ సీడ్స్ తో మోసపోకుండా



చూడాలని,ప్రత్యేక టాస్క్ ఫోర్స్ లను ఏర్పాటు చేసి నిఘాతో పాటు తనిఖీలు నిర్వహించాలని,నకిలీ సీడ్స్ పై ప్రజలను చైతన్యం చెయ్యాలని అన్నారు.ప్రజలకు పోలీస్ పై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా పోలీస్ విధులు ఉండాలనీ,వచ్చిన పిర్యాదు పై చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని,ఆయా కేసులలో నిందితులకు పడే శిక్షల శాతం మరింత పెరిగేలా ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లాలని, ట్రయాల్స్ సమయంలో ఉన్నతాధికారులు మానిటర్ చెయ్యాలని,అలాగే టెక్నాలజీ వినియోగం ను,పోలీస్ మాన్ పవర్ ను మాక్సిమం ఉపయోగించుకోవాలని అన్నారు.రైటర్స్,సి సి టి ఎన్ ఎస్,రిసెప్షన్, సి డి ఓ కు వర్టికల్ వారిగా నైపుణ్య శిక్షణ ఇవ్వాలని అన్నారు.ఆర్గనైజ్డ్ క్రైమ్,ప్రాపర్టీ నేరాలు జరుగకుండ ముందస్తు సమాచారం తోనే నియంత్రించాలని,రాత్రి గస్తీ ను మరింత పెంచాలని అవసరమైతే పట్టణాలలో సైక్లింగ్ చేస్తూ గస్తీ నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.రోడ్డు ప్రమాదాలు జరిగే హాట్ స్పాట్స్ ను గుర్తించి ఆ ప్రాంతాల్లో తగిన మార్పులు చేర్పులు చేపట్టాలని,ప్రతీ ఫ్యాటల్ రోడ్డు ప్రమాదం ను ఎస్ హెచ్ ఓ స్వయంగా సమీక్షించాలని అన్నారు.రోజూ ఎక్కువ మొత్తం లో తనిఖీలు,డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు నమోదు చెయ్యాలని అన్నారు. జాతీయ రహదారి జంక్షన్స్ దగ్గర,జిల్లా లోని ప్రతి గ్రామం,మున్సిపాలిటీ వార్డు లలో సీసీ కెమెరాలు ఉండేలా చూడాలని,ఏర్పాటు చేసిన చోట పని చెయ్యని కెమెరాలను పునరుద్ధరించడం లేదు మార్పు చెయ్యడం చెయ్యాలని అన్నారు. అన్ని కెమెరాలు కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానించి పర్యవేక్షించాలని అన్నారు. అధికారులు తమ పరిధిలో శాంతి భద్రతలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలి అని,నిత్యం ఫీల్డ్ లో ఉండాలనీ,హత్య కేసులో నిందితులుగా ఉన్న వారి పై రౌడీ షీట్స్ ఓపెన్ చెయ్యాలని అన్నారు.సోషల్ మీడియా లో ఎల్లపుడూ నిఘా ఉంచాలని,గ్రామ లలో వాట్సాప్ గ్రూపులల్ సైతం నిఘా ఉంచాలని అన్నారు.మహిళ ల పై జరిగే నేరాలు,వేధింపుల పై అలసత్వం వద్దని,అట్టి ఫిర్యాదుల పై వెంటనే స్పందించాలని సూచించారు.బెట్టింగ్ వ్యసనం వైపు యువత వెళ్లవద్దని,బెట్టింగ్ లు అడిన,ఆడించిన అట్టి వారి పై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.మాదక ద్రవ్యాల వినియోగం జిల్లాలో కనిపించనప్పటికీ వాటి సరఫరా,వినియోగం పై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డి.ఎస్పి వై మొగులయ్య, గద్వాల్,ఆలంపూర్,శాంతి నగర్ సీఐ లు టంగుటూరి శ్రీను,రవి బాబు,టాటా బాబు,సీసీ ఎస్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై,ట్రైనీ ఎస్సై లు,పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967